


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఒంగోలు

: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-9-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 215 పేజీలు: 12 వెల: 6.50


ఇరాన్‌పై దాడులు భద్రతకు పెనుముప్పు 9లో

అయోధ్య రామమందిర్ సిఇఒగా జితేంద్ర మిశ్రా

## 'ఉత్తమ ఆంధ్ర'!

యావత్ దేశం చూపు విశాఖ- అనకాపల్లి వైపే

మాట ఇచ్చానంటే కట్టుబడి పనిచేస్తా: సిఎం చంద్రబాబు

గొడ్డలి పార్టీకి ఉత్తరాంధ్ర ప్రజలు గట్టి సమాధానం చెప్పాలని పిలుపు 2లో





బుధవారం పాయకరావుపేట క్రాస్ రెగ్యులేటర్ వద్ద అడిక్ట్ గేట్‌ను స్విచ్ఆన్ ద్వారా ఎత్తి గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు విడుదల చేస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, బిజెపి చీఫ్ మాధవ్ తదితరులు

# ఉత్తరాంధ్రకు గోదావరి జలహారం

- అనకాపల్లికి చేరిన గోదారమ్మకు సిఎం జలహారతి
- జలం జీవం, జీవితం.. నీరుంటేనే సాగు బాగు
- సిఎంగా ఉన్న ప్రతిసారీ ప్రాజెక్టులకు, జలసంరక్షణకే ప్రాధాన్యం
- పాయకరావుపేట క్రాస్ రెగ్యులేటర్ వద్ద ఉత్తరాంధ్రకు నీటి విడుదల
- 4 జిల్లాల్లో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు
- పోలవరం ఎడమ కాలువలో జలాలకు సిఎం ప్రత్యేక పూజలు.. సాష్టాంగ నమస్కారం
- గోదావరి నీళ్లు తీసుకొచ్చిన ముఖ్యమంత్రికి ఉత్తరాంధ్ర రైతుల ధన్యవాదాలు

**నక్కపల్లి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్రలోకి అడుగుపెట్టాయి. పాయకరావుపేట వద్ద క్రాస్ రెగ్యులేటర్ నుంచి ప్రవహించిన గోదారమ్మకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించి జల హారతి ఇచ్చారు. పవిత్ర జలాలను శిరస్సుపై చల్లుకుని అనంతరం అక్కడే శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనకాపల్లికి గోదారమ్మ తరలి వచ్చిన భావోద్వేగ వాతావరణం మధ్య పోలవరం ఎడమ కాలువలో నిల్చుని గోదావరి జలాలకు పుష్పాలు, పసుపు కుంకుమ సమర్పించిన సిఎం చంద్రబాబు జలహారతి ఇచ్చారు. కాలువకు ఇరువైపులా పెద్ద సంఖ్యలో చేరిన స్థానికులు, రైతులు, మహిళలు పుష్పాలతో జలాలకు స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చారు. అరుణవర్ణంలో పరవళ్లు తొక్కుతూ వస్తున్న గోదావరి జలాలకు సిఎం సాష్టాంగ నమస్కారం చేశారు. గోదావరి జలాలు ఉత్తరాంధ్రకు చేరడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. గోదావరి జలాలకు జలహారతి అనంతరం క్రాస్ రెగ్యులేటర్ వద్దకు చేరుకుని స్థానిక రైతులతో కలిసి రెగ్యులేటర్ గేట్లను ఎత్తారు. ప్రస్తుతం ఎడమ కాలువ ద్వారా విడుదల చేసిన నీటితో తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, అనకాపల్లి జిల్లాల్లోని 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9.23 లక్షల మందికి తాగునీరు ఇచ్చేలా ప్రభుత్వం ప్రణాళిక చేసింది. తాండవ, వరహా, శారదా నదులతో పాటు ఏలేరు కాలువలపై సైఫన్లు, ఆక్విడెక్టులను నిర్మించింది. ఎడమ కాలువ కోసం ఇప్పటి వరకూ రూ.4192 కోట్లను ప్రభుత్వం వ్యయం చేసింది. ఎడమ కాలువ ద్వారా వచ్చిన నీటితో అనకాపల్లి వద్ద ఏలేరు కాలువతో పాటు జిల్లాలోని 110 చెరువులను నింపేలా జల వనరుల శాఖ ప్రణాళిక చేసింది. గోదావరి జలాలతో పుష్కర ఆయకట్టు పరిధిలో 1.48 లక్షల ఎకరాలు, ఏలేరు కింద 80 వేల ఎకరాలు, పంపా కింద 12 వేల ఎకరాలు, తాండవ, వరహా, మామిడి గెడ్డ ఆయకట్టు పరిధిలో ఉన్న 46,620 ఎకరాల స్థిరీకరణ జరుగనుంది. దీంతో పాటు విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని పారిశ్రామిక అవసరాలకు, తాగు, సాగునీటి అవసరాల కోసం 23.44 టిఎంసిల నీటిని తరలించేలా ప్రణాళిక చేసినట్టు సిఎంకు జల వనరుల శాఖ అధికారులు వివరించారు.

**ఉత్తరాంధ్రలో బీళ్లన్నీ ఇక పంటలే**

అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఉత్తరాంధ్రకు గోదావరి నీళ్లు వచ్చాయి. ఇక ఈ ప్రాంతంలోని బీళ్లన్నీ పంటలు పండుతాయని అన్నారు. అనకాపల్లి జిల్లాలో అడుగుపెట్టి ఉత్తరాంధ్రకు తరలి వచ్చిన గోదారమ్మకు ప్రణమిల్లుతున్నానని తెలిపారు. గోదావరి మూడు పాయలు గౌతమి, వశిష్ఠ, వైనతేయ సముద్రంలో కలుస్తుంటే.. ఇప్పుడు పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి గోదావరి తరలి వచ్చిందన్నారు. తూర్పు కనుమలు, అడవులు, నదులు, వాగులు, వంకలు, హైవేలను దాటుకుని అన్నవరం సత్య దేవుడి ఆశీస్సుల కోసం గోదారమ్మ ఇక్కడకు వచ్చిందని పేర్కొన్నారు. వచ్చే ఏడాదికి సింహాచలం అప్పన్న చెంతకు గోదావరి జలాలను తీసుకువెళతామని ఆపై అరసవల్లి సూర్యనారాయణ స్వామి వద్దకు తరలించి వంశధార వరకూ గోదావరిని జలాలను తరలిస్తామని చెప్పారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ, అనకాపల్లి జిల్లాల్లో సాగు, తాగునీటి అవసరాలు తీర్చేలా ప్రణాళిక రూపొందించామని సిఎం తెలిపారు. తొలి దశలో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల >>2

## నేతన్నలకు పెట్టుబడిగా నూలు సరఫరా

- చేనేతలపై ఆర్థిక భారం పడకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యం
- అర్హులందరికీ 'నేతన్నల సేవలో' సాయమందించండి
- 10 రోజుల్లోగా కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయండి
- 6న పెనుకొండలో ఆప్కో షో రూమ్ ఏర్పాటు
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత



**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** చేనేతలకు ఆర్థిక మేలు కలిగించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, ఇందులో భాగంగా పెట్టుబడిగా నూలు అందజేయనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. దీనివల్ల నేతన్నలపై పెట్టుబడి భారం పడకుండా ఉంటుందన్నారు. నేతన్నల సేవలో పథకం కింద కొత్తగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, పది రోజుల్లోగా లబ్ధిదారులను ఎంపిక చేసి, ఆర్థికసాయం అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆప్కో, లేపాక్షి షోరూమ్‌ల్లో చేనేత ఉత్పత్తులు,హస్త కళారూపాల అమ్మకాలు >>2



ప్రజలు, అధికారుల సహకారంతోనే సంక్షేమం, అభివృద్ధి పరుగులు

ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్

ఉండవల్లి నివాసంలో అధికారులు, కుటుంబ సభ్యులతో ఆత్మీయ విందు

నర్సరావుపేట జెఎన్‌టియుకె కాలేజీలో నూతన హాస్టల్ భవనాలు ప్రారంభం

రూ.70 కోట్ల వ్యయంతో విద్యార్థినీ, విద్యార్థులకు వసతి గృహాలు నిర్మాణం

విద్యార్థినీ విద్యార్థులతో మంత్రి లోకేష్ మాటామంతీ, ఆపై సెల్ఫీ

## మోడల్ నియోజకవర్గంగా మంగళగిరి

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోనే అత్యుత్తమ నియోజకవర్గంగా మంగళగిరిని తీర్చిదిద్దుతామని నియోజకవర్గ ఎమ్మెల్యే, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అన్ని రంగాల్లో మంగళగిరి నెం.1గా ఉండాలనేది లక్ష్యమన్నారు. ఇందుకు అధికారుల సహకారం కావాలని పిలుపునిచ్చారు. మంగళగిరి నియోజకవర్గంలో పేదలకు శాశ్వత ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం విజయవంతానికి కృషిచేసిన అధికారులు, ఎంటిఎంసి, రెవెన్యూ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులతో మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసం వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వేదికలో ఆత్మీయ విందు సమావేశం నిర్వహించారు. ఇళ్ల పట్టాలపంపిణీ కార్యక్రమం విజయవంతానికి కృషిచేసిన అధికారులకు మంగళగిరి ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'నేను మంగళగిరిలో పుట్టలేదు, మంగళగిరిలో పెరగలేదు. 2019లో మంగళగిరిని నాసొంతం చేసుకున్నా. ఎన్నికలకు 21 రోజుల ముందు వచ్చాను. నేనెంటో ప్రజలకు అర్థంకాలేదు. ప్రజల సమస్యలు నేను తెలుసుకోలేకపోయాను. ఇంటి పట్టా హామీ ఇస్తే గెలుస్తానని చాలామంది నాయకులు చెప్పారు. సమస్యను అర్థం చేసుకోకుండా హామీ ఇవ్వలేనని చెప్పా. హామీ ఇస్తే నిలబెట్టుకోవడం నాకున్న అలవాటు. ఫలితంగా 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. ఐదేళ్ల ప్రజలతో కలిసి ప్రయాణించా. వారి సమస్యలు నేరుగా అర్థం >>2



## మంత్రి సత్యకుమార్‌కు బిజెపి కీలక బాధ్యతలు

'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాలకు దక్షిణాది రాష్ట్రాల ఇన్‌చార్జిగా నియామకం

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు బిజెపి అధిష్ఠానం కీలక బాధ్యతలు అప్పగించింది. ప్రధాని నరేంద్ర మోడీ 25 యేళ్ల ప్రజాసేవను పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించనున్న 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాలకు దక్షిణాది రాష్ట్రాల ఇన్‌ఛార్జిగా మంత్రి సత్యకుమార్‌ను నియమించింది. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు బిజెపి, ఎన్డీయే ప్రభుత్వాల ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంక్షేమ, సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ప్రజాసేవ, దేశాభివృద్ధి, 'వికసిత్ భారత్-2047' సంకల్పాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా ఈ అభియాన్‌లో పలు కార్యక్రమాలను రూపొందించారు. >>2

## జిఎస్‌ఎల్‌వి ఎఫ్17 విజయవంతం కావాలి



బుధవారం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో చైర్మన్

**తిరుమల,సెప్టెంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి ఆశీస్సులతో నేడు ప్రయోగించనున్న జిఎస్‌ఎల్‌విఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని కోరుకుంటూ ఇస్రో చైర్మన్ డివి నారాయణన్ తిరుమల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుదవారం ఉదయం శ్రీవారి పాదాల చెంత నమూనా రాకెట్‌ను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ఇస్రో చైర్మన్ డివి నారాయణన్,వెల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వీర ముత్తు ,డైరెక్టర్ ,మోహన్, యశోదలతో కలిసి ఆయన విఐపి దర్శన సమయంలో ఇస్రో చైర్మన్ నారాయణన్ తన బృందంతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు.

టిటిడిలో కలకలం

## డిప్యూటీ ఇఒ ఇంట్లో ఎసిబి సోదాలు

- ఏకకాలంలో 4 చోట్ల తనిఖీలు
- భారీగా బంగారు డాలర్లు, ఆభరణాలు, వెండి వస్తువులున్నట్లు గుర్తింపు
- కీలక డాక్యుమెంట్లు, ఆస్తులు సీజ్
- నెల్లూరు కోర్టుకు లోక్‌నాథం తరలింపు
- ఆదాయానికి మించి ఆస్తులున్నాయని ఆరోపణలు

**తిరుమల, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలపై తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ మెండు లోకనాథం ఇంట్లో అవినీతి నిరోధకశాఖ (ఎసిబి) అధికారులు సోదాలు చేశారు. ఏడు బృందాలు బుధవారం ఉదయంనుండి రాత్రి వరకు ఈ సోదాలు ఏక కాలంలో నాలుగుచోట్ల చేపట్టడం కలకలంగా మారింది. ఈ సోదాల్లో భారీగా బంగారు డాలర్లు, ఆభరణాలు, వెండి ఆభరణాలున్నట్లు గుర్తించారు. తిరుపతిలోని ఎఫ్టీవినగర్ శాఖ ఎస్‌బిఐలో లాకర్‌ఉన్నట్లు కనుగొన్నారు. బుధవారం ఉదయం తిరుమల నుండి తిరుపతి పెద్దకాపు లేఔట్‌లోని ఆయన ఇంటికి చేరుకున్న డిప్యూటీ ఇఒ లోకనాథం ఇంట్లో ఉన్న సమయం లోనే ఎసిబి అధికారులు ఈ >>2

యువత కోసం

## 'జైకొట్టు'



జనసేన పార్టీ యువజన విభాగం ఆవిష్కరణ

'జైకొట్టు' పేరుతో లోగో, గేయం విడుదల

ఇన్నాళ్లు నాయకులు, పార్టీల కోసం జిందాబాద్ కొట్టాం

ఇకపై యువత కోసం జై కొడదాం అంటూ జనసేనాని పిలుపు

జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆడియో సందేశం వినిపించిన మంత్రి నాదెండ్ల

పిఠాపురం గడ్డపై దద్దలిన 'జై జనసేన'... వేలాది బైకులతో భారీ ర్యాలీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** పవన్ కల్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి, జై జనసేన, జిందాబాద్ తదితర జైజై ధ్వానాలు, మరోవైపు భారీ మోటార్ సైకిల్ ర్యాలీల వంటి హర్షాతిరేకాలు మధ్య జనసేన పార్టీ యువజన విభాగం 'జై కొట్టు' ఆవిష్కరణ కాకినాడ జిల్లా పిఠాపురంలో ఎంతో అట్టహాసంగా జరిగింది. ప్రతిష్టాత్మకంగా పండుగ వాతావరణంగా ఏర్పాటు చేసిన ఈ ఆవిష్కరణోత్సవానికి పిఠాపురం పట్టణం జనసేన నినాదాలతో హోరెత్తింది. పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ >>2

తెలుగురాష్ట్రాల్లో పెరగనున్న

## సిమెంట్ ధరలు

సెప్టెంబరు 5 నుంచి బస్తాకు రూ.30-40 పెంపు

**హైదరాబాద్, సెప్టెంబరు 2:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో సిమెంట్ ధరలు మరోసారి పెరిగే అవకాశం కనిపిస్తోంది. సెప్టెంబర్ 5 నుంచి 50 కిలోల సిమెంట్ బస్తాపై హోల్‌సేల్ ధరలను రూ.3040 వరకు పెంచేందుకు సిమెంట్ తయారీ సంస్థలు సిద్ధమవుతున్నట్లు డీలర్ల సమాచారం. పెరిగిన ముడిసరుకు వ్యయాలు, ప్యాకేజింగ్, రవాణా ఖర్చులతో పాటు రానున్న పండుగల సీజన్‌లో డిమాండ్ పుంజుకుంటుందన్న అంచనాలు ఈ ధరల పెంపునకు కారణంగా తెలుస్తోంది. ప్రతిపాదించిన ధరల పెంపు అమల్లోకి వస్తే ఏపీ, తెలంగాణలో హోల్‌సేల్ సిమెంట్ ధరలు సుమారు 10 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది.ప్రస్తుతం 50 కిలోల బస్తా సుమారు రూ.285గా ఉన్న ఏ కేటగిరీ సిమెంట్ ధర రూ.315కు చేరే అవకాశం ఉంది. అంటే బస్తాకు రూ.30 లేదా దాదాపు 10.5 శాతం పెంపు ఉండొచ్చు.అలగే ప్రస్తుతం రూ.250 వద్ద ఉన్న బీకేటగిరీ సిమెంట్ ధర రూ.275కు పెరిగే అవకాశం ఉంది. ఇది సుమారు 10 శాతం పెరుగుదల.అయితే కంపెనీలు బస్తాకు రూ.3040 వరకు పెంచాలని భావిస్తున్నప్పటికీ, వాస్తవ పెంపు బ్రాండ్, కేటగిరీని బట్టి మారే అవకాశం ఉందని డీలర్లు చెబుతున్నారు.దక్షిణ భారతంలో ఇప్పటివరకు ఇదే భారీ పెంపుఏపీ, తెలంగాణలో ప్రతిపాదించిన ధరల పెంపు దక్షిణ భారతంలోని ఇతర రాష్ట్రాల్లో ఇటీ >>2






# ఉత్తరాంధ్రకు గోదావరి జలహారం

>> మందికి తాగునీరు అందేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. పోలవరం ఎడమ కాలువ నిర్మాణానికి ఇప్పటివరకు రూ.4,192 కోట్లు ఖర్చు చేశామని చంద్రబాబు తెలిపారు. మరో రూ.800 కోట్లు ఖర్చు చేసి మొత్తం పనులు పూర్తి చేస్తామన్నారు. ఏలేరు కాలువపై సైఫన్, పంపా, తాండవ, వరాహ నదులపై ఆక్విడెక్టులు నిర్మించి కాలువ పనులు పూర్తి చేశామని చెప్పారు. తాళ్లపాలెంలో భూ వివాదాన్ని పరిష్కరించి నిర్వాసితులకు పునరావాసం కల్పించామన్నారు. లెఫ్ట్ కెనాల్‌లో ప్రవహిస్తున్న ప్రతి నీటి చుక్క వెనుక ఇంజినీర్ల ప్రతిభ, కార్మికుల కష్టం, రైతుల నిరీక్షణ, నిర్వాసితుల త్యాగం, ప్రభుత్వ సమర్థత ఉన్నాయని సిఎం పేర్కొన్నారు.

**కూటమి వచ్చాక పోలవరానికి శాప విముక్తి**

2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం ప్రాజెక్టు సాకారం కావడానికి ఏడు ముంపు మండలాలను రాష్ట్రంలో విలీనం చేసేలా కృషి చేశానని సిఎం చంద్రబాబు తెలిపారు. ప్రతి సోమవారాన్ని పోల వారంగా మార్చుకుని 2019 వరకు 72 శాతం పనులు పూర్తి చేశామని చెప్పారు. 2019లో అధికారంలోకి వచ్చిన గొడ్డలి పార్టీ పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసింద న్నారు. డయాఫ్రాం వాల్ కొట్టుకు పోయిందని అన్నారు. 2024లో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించడం ద్వారా ప్రజలే పోలవరానికి శాప విముక్తి కల్పించారని అన్నారు. రాష్ట్రంలో ఏ మంచి జరిగినా తామే చేశామంటూ గొడ్డలి పార్టీ పేక్ ప్రచారానికి పాల్పడుతోందని అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు, వెలిగొండ ప్రాజెక్టులు తామే కట్టామని చెప్పుకుంటోందని అన్నారు. ప్రజలు ఛీ కొట్టినా ఆ పార్టీకి సిగ్గు రావటం లేదన్నారు. అనకాపల్లికి నీరు కూడా తామే చేశామని చెప్పుకుంటారని పోలవరం పూర్తి అయితే మా గొప్పే అంటారన్నవారు. నేర చరిత్ర ఉన్న గొడ్డలి పార్టీది విధ్వంసమే అసలు నైజమని ముఖ్యమంత్రి అన్నారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తీసుకురావడం అంత సులభంగా జరగలేదని, గంటలు, రోజుల వారీగా లక్ష్యాలు పెట్టుకుని పనులు పరుగులు పెట్టించామని తెలిపారు. ఎడమ ప్రధాన కాలువను మరింత విస్తరించి ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి అనుసంధానం చేస్తామని చంద్రబాబు చెప్పారు. రూ.3,200 కోట్లతో ఉత్తరాంధ్రలోని 12 ప్రధాన ప్రాజెక్టులను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. వచ్చే మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని తెలిపారు. గత రెండేళ్లలో సాగునీటి రంగంలో రూ.25 వేల కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. గోదావరి కృష్ణా సహా రాష్ట్రంలోని అన్ని నదులను అనుసంధానం చేసి తెలుగు తల్లికి జల హారతి ఇస్తానని సిఎం చంద్రబాబు ప్రకటించారు. చంద్రబాబు అనే నేను 2015 సెప్టెంబరు 16న పట్టిసీమ ప్రాజెక్టును పూర్తి చేసి గోదావరి జలాలను కృష్ణాడెల్టాకు తీసుకెళ్ళా నని, 2017 ఆగస్టు 15న పురుషోత్తపట్నం ఎత్తిపోతలను ప్రారంభించామని గుర్తుచేశారు. ఇప్పుడు చంద్రబాబు అనే నేను 2026 సెప్టెంబరు 2న గోదావరి జలాలను అనకాపల్లికి తీసుకువచ్చానని ముఖ్యమంత్రి అన్నారు. తాను సిఎంగా ఉన్న ప్రతిసారీ సాగునీటి ప్రాజెక్టులు, నీటి సంరక్షణ కోసమే పనిచేశానని వివరించారు.

**ఇక ఉత్తరాంధ్రకే వలసలు**

నీరు పుష్కలంగా ఉంటే పరిశ్రమలు, ఉద్యోగాలు, ఉపాధికి భద్రత ఉంటుందని సిఎం చంద్రబాబు చెప్పారు. విశాఖ, అనకాపల్లి ప్రాంతాల్లో భారీ పెట్టుబడులు రానున్నాయని తెలిపారు. ఆరు నెలల క్రితం అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశామని గుర్తుచేశారు. పెద్ద డేటా సెంటర్లు, ఐటీ కంపెనీలు వస్తున్నాయని, ఆసియా మొత్తాన్ని అనుసంధానించే సబ్‌సీ కేబుల్ కనెక్టివిటీ కూడా రానుందని తెలిపారు. హార్బర్లు, మూలపేట పోర్టుల ద్వారా తూర్పు తీరాన్ని మధ్య భారత్‌తో అనుసంధానిస్తామన్నారు. హైదరాబాద్ సమీపంలోని రంగారెడ్డి తరహాలో అనకాపల్లి అభివృద్ధికి చిరునామాగా మారుతుందని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర నుంచి వలసలు వెళ్లడం కాదు.. ఉత్తరాంధ్రకే వలసలు వచ్చే పరిస్థితి వస్తుందని. ఉత్తరాంధ్ర ఉన్నతాంధ్రగా మారుతుందని ముఖ్యమంత్రి వివరించారు. విశాఖ ఇక ఏఐ పట్నంగా మారుతుందని సిఎం తెలిపారు. గూగుల్ హబ్‌గా, నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా, పరిశ్రమలు, వ్యవసాయ రంగాలతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి చిరునామాగా నిలుస్తుందని చెప్పారు. డేటా సెంటర్లకు నీరు, విద్యుత్ కొరత వస్తుందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

డేటా సెంటర్లకు అవసరమైన నీటితో పోలిస్తే పోలవరం ఎడమ కాలువ ద్వారా వచ్చే నీటి సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. అన్ని డేటా సెంటర్లకూ కేవలం 5 టిఎంసిల నీరు సరిపోతుందని, ఎడమ కాలువ ద్వారా రోజుకు 2 టిఎంసిల నీరు తీసుకెళ్లే సామర్థ్యం ఉందని అన్నారు.

అనంతరం డి.సిఎం పవన్ కల్యాణ్‌కు సభా వేదిక నుంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి, ఎడమ కాలువను వేగంగా పూర్తి చేసేందుకు కృషి చేసిన జలవనరులశాఖ ఇంజనీర్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు సహా మంత్రులు నిమ్మల రామా నాయుడు, వంగలపూడి అనిత, పి.నారాయణ, కె.అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, కె.పార్థసారధి, ఎంపిలు విజయ్, సిఎం రమేశ్ సహా ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

# 'ఉత్తమ ఆంధ్ర'!

**నక్కపల్లి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** భారతదేశ మొత్తం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ-అనకాపల్లి వైపు చూసే విధంగా అభివృద్ధి కనిపిస్తుందని మాట ఇచ్చారంటే ఆ మాటను అనుకున్న సమయానికి నెరవేర్చడమే ప్రధాన ఆశయమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పోలవరం ఎడమ కాలువ జల హారతి కార్యక్రమంలో భాగంగా పిఎల్ పురం మార్కెట్ వద్ద జరిగిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా తర్వాత తలసరి ఆదాయం విశాఖపట్నం దేనిని అసూయపడి విధంగా ఉంటుందని అన్నారు. అనకాపల్లి అభివృద్ధి ఒక విజన్ అని ఉపయోగించుకోవాలని ఉపయోగించుకోకపోతే నష్టపోతారని, ఉత్తరాంధ్రకు వలసలు అధికంగా ఉండడని ఆ వలసలు రానున్నకాలంలో ఉండవని ఇది రాసిపెట్టుకోవాలని ప్రజలు పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర 'ఉత్తమ ఆంధ్ర' అవుతుందని జోష్యం చెప్పారు. గొడ్డలి పార్టీ నాయకుడు రూ.500 కోట్లు ఖర్చుపెట్టి రుచుకుంటలో ప్యాలెస్ పట్టుకున్నారని, ఆ రూ.500 కోట్లు అభివృద్ధికి ఉపయోగిస్తే ఎంతో ఉపయోగపడేదని అన్నారు. పేటిఎం బ్యాచ్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వాళ్లకు అభివృద్ధి కనిపించదని అన్నారు.

**జల విజయం.. ప్రజల విజయం**

'హామీ ఇచ్చాను చేసి చూపానని, నీటి విలువ తెలుసు సాగు నీరు ఉంటే ఎన్ని అభివృద్ధి మన కళ్ల ముందు చూడవచ్చు. ఒక్కసారి ఆలోచించాలని ఆ ఆలోచనతోనే గోదావరి నుంచి పోలవరానికి నీరు తీసుకురావడం జరుగుతుందని ఇదొక చరిత్రలో నిలిచిపోయిన రోజు అని సిఎం చంద్రబాబు అన్నారు. నిర్వాసితులకు ఒక్క పైసా కూడా ఇవ్వలేని గొడ్డలి పార్టీ పేటిఎం బ్యాచ్ ద్వారా అంతా మేమే చేశామనే ప్రగల్భాలు పలకడానికి సిద్ధంగా ఉంటారని వారికి సిగ్గులేదని అన్నారు. రైతులు అందరి త్యాగంతో పాటు అధికారులు కృషి నిర్వాసితులు త్యాగం ఉన్నదని అన్నారు. ఈ గోదావరి జలాలు పోలవరం ద్వారా ఉత్తరాంధ్ర నదులు అన్నిటికీ అనుసంధానం చేస్తామని 12 ప్రాజెక్టులను పూర్తి చేస్తామని అన్నారు. 3200 కోట్లు ఖర్చు చేయనున్నామని 2028 నాటికి ఈ 12 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టులను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తానని చంద్రబాబు నాయుడు సభలో చెప్పారు. ఒకసారి రాష్ట్ర ప్రజలకు మాటిచ్చాను అంటే ఆరు నూరైనా ఆ మాట నెరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తానని పునరుద్ఘాటించారు.

**సభలో హోరెత్తిన ఎత్తున నినాదాలు:**

పోలవరం ఎడమ కాలువకి జలహారతి కార్యక్రమంలో భాగంగా జల హారతి ఇచ్చేందుకు పాయకరావుపేట ప్రాంతానికి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిఎల్‌పురం వద్ద జరిగిన సభలో భారత్ మాతాకీ జై తెలుగు తల్లికి జై అంటూ ఇచ్చిన నినాదాలు సభ మొత్తం మారుమ్రోగింది.

# యువత కోసం 'జైకొట్టు

>> కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం వేదికగా యువజన విభాగం కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ముఖ్యఅతిథి, జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా 'జై కొట్టు' యువజన విభాగాన్ని ఆవిష్కరించారు. యువజన విభాగం ఆవిష్కరణ పురస్కరించుకుని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా ఆడియో సందేశం అందించారు. యువత రాజకీయ, సామాజిక మార్పులో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కేవలం నాయకులు, రాజకీయ పార్టీల కోసం నినాదాలు చేయడం కాకుండా సమాజం, యువత భవిష్యత్తు, మార్పు కోసం పనిచేసే దిశగా ముందుకు సాగాలని సూచించారు.

'దేహీ అని దేనికైనా చేతులు చాపవద్దు.. దేశం కోసం పనిచేసే చేతులు కావాలి" అంటూ యువతలో సేవాభావం, స్వావలంబన పెరగాలని ఆకాంక్షించారు. 'నేను ఎక్కడ ఉన్నాను అని ప్రశ్నార్థకం వద్దు... ఇక్కడే ఉన్నాను అని అస్తిత్వం పిడికిలి కావాలి' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఇన్నాళ్లూ నాయకులు, రాజకీయ పార్టీల కోసం నినాదాలు చేశామని, ఇకపై యువత కోసం, వారి భవిత కోసం, మార్పు కోసం, ప్రజల తీర్పు కోసం 'జైకొట్టు' అని నినదించాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. పట్టువదలని ప్రజల కోసం పోరాడే సేనకు జై కొట్టాలని, సమాజంలో మార్పు కోసం యువత ముందుండాలని ఆకాంక్షించారు. యువతలో రాజకీయ చైతన్యంతోపాటు బాధ్యత, సేవా దృక్పథం పెంపొందించాలని తన సందేశం ద్వారా స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా జనసైనికులు, యువత తరలివచ్చారు. వేలాది బైకులతో నిర్వహించిన ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జెండాలు చేతబూనిన యువకులు 'జై జనసేన', 'జై పవన్‌కల్యాణ్' నినాదాలతో పిఠాపురం పురవీధులను హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంపి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తలాటం సత్య, జనసేన నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెరగనున్న సిమెంట్ ధరలు

>> వల జరిగిన పెంపుతో పోలిస్తే గణనీయంగా ఎక్కువగా ఉంది. ఆగస్టులో తమిళనాడు, కేరళ, కర్ణాటకలో సిమెంట్ తయారీ సంస్థలు బస్తాకు సుమారు రూ.10 వరకు ధరలు పెంచాయి.ప్రస్తుతం తమిళనాడులో సిమెంట్ బస్తా ధర రూ.310-315, కేరళలో రూ.320, కర్ణాటకలో రూ.320-330 వరకు ఉంది.ఈ నేపథ్యంలో ఏపీ, తెలంగాణలో రూ.3040 పెంపు అమలైతే, దక్షిణ భారతంలోని ఇతర మార్కెట్లలో ఇటీవలి ధరల పెరుగుదల కంటే ఇది చాలా ఎక్కువగా ఉంటుంది.ప్యాకేజింగ్, రవాణా ఖర్చుల భారంప్యాకేజింగ్, రవాణా ఖర్చులు పెరగడంతో సిమెంట్ కంపెనీలపై ఇన్‌పుట్ వ్యయాల భారం పెరిగింది. ఈ నేపథ్యంలో ధరలను పెంచేందుకు కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి.

ఇప్పటికే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో సిమెంట్ ధరలు సగటున 50 కిలోల బస్తాకు సుమారు రూ.15 మేర పెరిగాయి. ప్రాంతాల వారీగా చూస్తే తూర్పు భారత్‌లో బస్తాకు సుమారు రూ.27 వరకు పెంపు నమోదైంది. పశ్చిమ, ఉత్తర, దక్షిణ భారతావనిలో రూ.13-15 వరకు, మధ్య భారత్‌లో రూ.79 వరకు ధరలు పెరిగాయి. పెరిగిన ఇన్‌పుట్ వ్యయాల ప్రభావాన్ని భర్తీ చేసేందుకు సిమెంట్ కంపెనీలు 50 కిలోల బస్తాకు మరో రూ.35-40 వరకు ధర పెంచాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.పెరిగిన వ్యయాల ప్రభావం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి, రెండో త్రైమాసికాల్లోనూ కొనసాగవచ్చని, అందువల్ల కంపెనీల మార్జిన్లను కాపాడుకోవడంలో ధరల పెంపు కీలక అంశంగా మారుతుందని వారు పేర్కొంటున్నారు.

హైదరాబాద్‌కు చెందిన సిమెంట్ డిస్ట్రిబ్యూటర్స్ డీలర్ ఒకరు మాట్లాడుతూ ఏపీ, తెలంగాణలో ప్రతిపాదించిన ధరల పెంపునకు పెరుగుతున్న వ్యయాలతో పాటు పండుగల సీజన్‌లో డిమాండ్ పెరుగుతుందన్న అంచనా కూడా కారణమని తెలిపారు. పండుగల సీజన్ కంపెనీలకు అధిక ధరలను అమలు చేసేందుకు అనుకూలమైన అవకాశాన్ని కల్పించవచ్చని పేర్కొన్నారు.

# డిప్యూటీ ఇఒ ఇంట్లో ఏసిబి సోదాలు

>> సోదాలకు దిగారు. ఎసిబి కేంద్ర కార్యాలయానికి అందిన ఫిర్యాదులపై నెల్లూరు ఎసిబి న్యాయస్థానం వారెంట్‌పై తిరుపతి ఎసిబి డిఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆలయ డిప్యూటీ ఇఒపై ఎసిబి అధికారులు ఈ సోదాలు చేపట్టారు. దీంతో టిటిడిలో మిగిలిన అవినీతి తిమింగళాలైన పరిపాలన భవనంలోని కొందరు ఎఇఒలు, సూపరింటెండెంట్లు, తిరుమలలో ఆలయంలో ఓ ఉద్యోగి, అదనపు ఇఒ కార్యాలయంలో ఒక సూపరింటెండెంట్, గతంలో తిరుమలలో జెఇఒ కార్యాలయంలో పనిచేసిన ఇద్దరు సూపరింటెండెంట్‌లు కూడా ఇదివరకే ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలు రావడంతో వీరందరికీ ఇప్పుడు ఎసిబి దడ పుట్టించేలా మారింది. టిటిడిపై ఎసిబి కొరఢా ఝుళిపించడానికి సాధారణంగానే సాహసం చేయదు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాలు ప్రోటోకాల్ ప్రధానంగా నడుస్తుంది. టిటిడి వ్యవహారాల్లో బోర్డు కీలకం. ఆ తరువాత ఐఎఎస్ స్థాయి అధికారి ఇఒగా వ్యవహరిస్తుంటారు. వీరి అనుమతితోనే టిటిడిలో అవినీతి తిమింగళాలపై ఎసిబి నిఘా ఉంచడం జరుగుతుంది. అలాంటిది అటెండర్ స్థాయి ఉద్యోగి కూడా టిటిడిలో లక్షలాదికారుల జాబితాలో ఉన్నారంటే అతిశయోక్తి లేదు.

**15 యేళ్ల తరువాత ఎసిబి దాడులు:**

రాష్ట్రప్రభుత్వ పరిపాలన తరహాలో ధార్మిక సంస్థ టిటిడిలో మినీ సచివాలయం నడుస్తోంది. ఇక్కడ దేవుని దర్శనాలే అత్యంత ప్రధానం. అలాంటిది ఎసిబి అధికారులు 15 యేళ్ల తరువాత మళ్లీ టిటిడిలో డిప్యూటీ ఇఒ హోదా అధికారిపై ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే సోదాలు చేయడం విశేషం. 2011వ సంవత్సరంలో తిరుపతిలోని కోదండరామస్వామి ఆలయ డిప్యూటీ ఇఒగా పనిచేసిన భూపతిరెడ్డిపై ఇదే ఆరోపణలపై ఎసిబి దాడులు చేసిన విషయం విదితమే. తాజాగా తిరుమల ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ఇంటిపై ఎసిబి సోదాలకు దిగింది. బుధవారం ఉదయం నుండి రాత్రి వరకు కొనసాగిన ఈ దాడుల్లో లోకనాథం ఇంటితోబాటు ఆయన బావమరుదుల ఇళ్లపై, తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం చెల్లూరులోని ఆయన సోదరుడు ఇంటిపై ఈ దాడులు జరిగాయి. రాత్రి వరకు ఇంట్లో భారీగా వెండి ఆభరణాలు, బంగారు డాలర్లు, ఆభరణాలు, ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు. ఈ ఆస్తులు విలువ ఏ మేరకు ఉంటుందనేది ఎసిబి నిర్ధారించలేదు. తిరుమల ఆలయ డిప్యూటీ ఇఒపై ఎసిబి సోదాలు మాత్రం పెద్ద దుమారం రేపింది.

**సుదీర్ఘకాలంగా పలు కీలక హోదాల్లోనే:**

టిటిడిలో ఎఇఒ స్థాయి అధికారి నుండి డిప్యూటీ ఇఒ స్థాయివరకు ఎదిగిన లోకనాథం విధి నిర్వహణలో కొంతవరకు నిక్కచ్చిగా వ్యవహరించేవాడని ఉద్యోగవర్గాల్లో చర్చ. అంతేగాక టిటిడిపై పట్టు కూడా కలిగి ఉన్నాడని, ఎక్కడా తన విధి నిర్వహణలో ఆరోపణలు కూడా లేవనేది ఉద్యోగుల వాదన. డిప్యూటీ ఇఒ హోదాలో మెండు లోకనాథం గత వైసిపి ప్రభుత్వ హయాం నుండి గత ఏడాది అక్టోబర్ వరకు తిరుమల శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒగా పనిచేశారు. ఆయనకు ఆలయంపై పట్టు కూడా ఉంది. పై అధికారులతో సఖ్యతగా మెలిగేవాడని చెబుతున్నారు. ఆ సమయంలో ఆయన్ను తిరుమల ఆలయం నుండి తిరుపతి గోవిందరాజస్వామి ఆలయానికి డిప్యూటీ ఇఒగా బదిలీ చేశారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం డిప్యూటీ ఇఒ పి.హరీంధ్రనాథ్‌ను తిరుమల శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒగా అప్పటి ఇఒ సింఘాల్ నియమించారు. అయితే ఆ తర్వాత మళ్లీ బదిలీలు చేపట్టగా లోకనాథం తిరుచానూరు ఆలయం నుండి తిరుమల శ్రీవారి ఆలయానికి డిప్యూటీ ఇఒగానే కొనసాగుతున్నారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్లు ఎసిబి అధికారులు వెల్లడించినా ఏమేరకు ఉన్నాయనేది మీడియాకు వివరాలు ఇవ్వలేదు. కాగా రాత్రి డిప్యూటీ ఇఒ లోకనాథంను నెల్లూరు ఎసిబి కోర్టుకు తరలించారు.

# కీలక బాధ్యతలు

>> దక్షిణాది రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాల సమన్వయం, అమలు, పర్యవేక్షణ బాధ్యతలను మంత్రి సత్యకుమార్ నిర్వహించనున్నారు. ఈ అభియాన్‌లో భాగంగా 'ఆశీర్వాద్ కా దియా', 'నమో సేవా గాథ', 'ఆంగన్ కా ఉత్సవ్', 'కహానీ బద్లావ్ కి సేవా జ్యోతి యాత్ర' వంటి పలు సేవా, ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. ప్రజలను భాగస్వామ్యంచేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా అభియాన్ కొనసాగనుంది. ఈ నేపథ్యంలో తమిళనాడులోని తిరుచిరాపల్లిలో జరగనున్న రాష్ట్రవ్యాప్త కార్యశాలలో మంత్రి సత్యకుమార్ పాల్గొననున్నారు. దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించిన కార్యక్రమాలపై ఈ కార్యశాలలో చర్చించి అభియాన్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నట్లు తెలుస్తోంది.

## వారం - వర్జ్యం

03-09-2026, గురువారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం, శ్రావణం మాసం, దక్షిణాయణం, వర్ష ఋతువు, కృష్ణపక్షం, పుబ్బ కార్తె,
తి.సప్తమి రా.2.24
న.కృత్తిక రా.12.28
వ.మ.1.05 - మ.2.36
దు.1. ఉ.10.02-ఉ.10.52
దు.2. మ.2.54-మ.3.43
రాహు. మ.1.30-మ.3.00
శుభ ఉ.8.00-ఉ.9.00

## వార్తాఫలం

**మేషం :** ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం లభిస్తుంది. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**వృషభం :** పనులలో జాప్యం జరిగినా సన్నిహితుల సహాయంతో పూర్తి చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**మిథునం :** దీర్ఘకాలిక ఋణాలు తీరి ఊరట చెందుతారు. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది.

**కర్కాటకం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. విలువైన వస్తువులు, వాహనాలు కొనుగోలు చేస్తారు.

**సింహం :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. గృహ నిర్మాణ ఆలోచనల్లో తొందరపాటు వద్దు. ధనలాభం.

**కన్య :** విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి.

**తుల :** పనులలో ఏర్పడిన ఆటంకాలు తొలగుతాయి. సోదరులతో ఏర్పడిన ఆస్తి వివాదాలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం :** నూతన కార్యాక్రమాలకు శ్రీకారం చుడతారు. ఉద్యోగాలలో అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు.

**ధనుస్సు :** ఉద్యోగ, వివాహ యత్నాలు సానుకూలం. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. కోపతాపాలకు దూరంగా వుండండి.

**కుంభం :** ఋణాలు తీరుస్తారు. ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు . వస్తు సేకరణ.

**మీనం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థిక ప్రగతి సాధిస్తారు.ఆస్తిలాభం పొందుతారు.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మోడల్ నియోజకవర్గంగా మంగళగిరి

>> చేసుకున్నా. అందులో ప్రధాన సమస్య శాశ్వత ఇంటి పట్టాల పంపిణీ. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత భూహక్కు కల్పించాలని ఇక్కడి ప్రజలు కోరారు. శాశ్వత ఇంటి పట్టాలు అందిస్తామని 2024 ఎన్నికల్లో హామీ ఇచ్చా. దేవుడి దయ, ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. సుమారు 6వేల కుటుంబాలకు అందరం కలిసికట్టుగా న్యాయం చేశాం. నేను బలంగా నమ్మేది టీమ్ వర్క్ ని. కలిసికట్టుగా పనిచేస్తే చేస్తే ఏదైనా సాధించగలుగుతాం." అని పేర్కొన్నారు.

**మంగళగిరి ప్రజల తరపున అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా**

దేశం మొత్తం మంగళగిరి వైపు చూసే విధంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చా. ప్రభుత్వం నుంచి పైసా తీసుకోకుండా నిడమర్రు పాఠశాలను అభివృద్ధి చేశాం.అంగన్వాడీ సెంటర్ల ఆధునీకరణ, పిఎం సూర్యఘర్ కింద కార్యక్రమాలు చేస్తున్నాం. సమిష్టిగా పనిచేస్తే ఎన్ని అద్భుతాలు చేయవచ్చో ఇదో ఉదాహరణ. భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించాం. తాగునీటి పైప్‌లైన్ కార్యక్రమం చేపడుతున్నాం" అని మంత్రి లోకేష్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంటిఎంసి కమిషనర్ షేక్ అలీం బాషా, అడిషనల్ కమిషనర్ కె.వెంకటేశ్వరావు, కలెక్టరేట్ ఈసెక్షన్ సూపరింటెండెంట్ రవి కుమార్, మంగళగిరి తహశీల్దార్ కే.దినేష్ రాఘవేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

**నర్సరావుపేట జెఎన్‌టియుకె కాలేజీలో నూతన హాస్టల్ భవనాలు ప్రారంభం**

పల్నాడు జిల్లాలో బుధవారం మంత్రి నారా లోకేష్ పర్యటించారు. నర్సరావుపేట మండలం కాకాని గ్రామంలోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, కాకినాడ(జెఎన్‌టియుకె) యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థినీ, విద్యార్థులకు గౌతమి, కృష్ణవేణి, నాగార్జున పేర్లతో నూతనంగా నిర్మించిన మూడు హాస్టల్ భవనాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రూ.70 కోట్ల వ్యయంతో 1,600 మంది విద్యార్థినీ, విద్యార్థులకు అత్యాధునిక వసతులతో నిర్మించిన నూతన వసతి గృహాలను మంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ వి.సంజనా సిమ్హా, జెఎన్‌టియుకె వైస్ ఛాన్సలర్ సిఎస్ఆర్కే ప్రసాద్, రాజ్యసభ ఎంపి భాష్యం రామకృష్ణ, మంత్రి గొట్టిపాటి రవికుమార్, నర్సరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు చదలవాడ అరవిందబాబు, జీవీ ఆంజనేయులు, జూలకంటి బ్రహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నలకు పెట్టుబడిగా నూలు సరఫరా

>> పండగల నేపథ్యంలో డిస్కౌంట్ సేల్స్ ప్రారంభించాలని ఆయా శాఖల అధికారులకు స్పష్టం చేశారు. ఖాదీ గ్రామీణా పారిశ్రామిభివృద్ధి బోర్డు ద్వారా అందజేసే స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుపై గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం చేనేత, జౌళి శాఖ, గ్రామీణ ఖాదీ బోర్డు అధికారులతో మంత్రి సవిత సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల్లో చేపట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు వివరించారు.ఇందులో భాగంగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సిఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకం అమలులో భాగంగా తొలి విడతగా 71,536 మంది నేతన్నలకు రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందించామన్నారు. అర్హులైన మరింత మందికి ఈ పథకాన్ని వర్తింపజేయాలన్న ఉద్దేశంతో దరఖాస్తులు స్వీకరించగా, 36,632 మంది అప్లయ్ చేసుకున్నారన్నారు. రాబోయే పది రోజుల్లో వారిలో అర్హులను గుర్తించి, వీలైనంత తొందరగా రెండో విడత నేతన్నల సేవలో పథకం ద్వారా వారికి ఆర్థిక సాయం అందించాలని చేనేత, జౌళి శాఖాధికారులను ఆదేశించారు.నేతన్నలు తయారు చేసిన చేనేత ఉత్పత్తులు కొనుగోలు చేసిన తరవాత ఆప్కో అధికారులు సరఫరా చేసిన నూలు మొత్తాన్ని మినహాయించుకుని మిగిలిన చెల్లింపులు చేయాలన్నారు. ముందుగా నూలు అందజేయడం వల్ల నేతన్నలపై పెట్టుబడి భారం తగ్గుందని మంత్రి సవిత తెలిపారు.

**6న పెనుకొండలో ఆప్కో షో రూమ్ ప్రారంభం:**

ఆప్కో, లేపాక్షి షో రూమల్లో చేనేత ఉత్పత్తులు, హస్త కళారూపాల విక్రయాలు పెంచాలని మంత్రి సవిత ఆదేశించారు. చేనేతలు, హస్త కళాకారులకు 365 రోజులూ ఉపాధి కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలో అవసరమైన చోట ఆప్కో, లేపాక్షి షో రూమ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల ఆరో తేదీన పెనుకొండలో ఆప్కో షో రూమ్ ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. భోగాపురం ఎయిర్ పోర్టులో కూడా ఆప్కో, లేపాక్షి షో రూమ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ఉపాధి యూనిట్లపై అవగాహన సదస్సులు:**

ఖాదీ గ్రామీణా పారిశ్రామిభివృద్ధి బోర్డు ద్వారా అందజేసే స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అయిదేళ్లలో రాష్ట్రంలోని 20 లక్షల మంది యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో మేనిఫెస్టోలో తెలిపింద న్నారు. ఖాదీ గ్రామీణా పారిశ్రామిభివృద్ధి బోర్డు ద్వారా అందజేసే స్వయం ఉపాధి యూనిట్ల గురించి పెద్ద ఎత్తునప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, కమిషనర్ రేఖారాణి, ఖాదీ గ్రామీణా పారిశ్రామిభివృద్ధి బోర్డు సిఇఒ సింహాచలం, లేపాక్షి ఎండీ విశ్వ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# సజావుగా జిఎస్ఎల్‌వి ఎఫ్-17 కౌంట్ డౌన్

## - రేపే ప్రయోగం

**సూళ్లూరుపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట నుంచి శుక్రవారం వేకువ జామున 2 గంటల 55 నిమిషాలకు జిఎస్ఎల్వి ఎఫ్ 17 రాకెట్ ప్రయోగం జరుగునున్నది. ఇందుకు సంబంధించి కౌంట్ డౌన్ బుధవారం రాత్రి 11 గంటల 25 నిమిషాలకు ప్రారంభమైంది. ఈ ప్రయోగం ద్వారా అత్యంత ఆధునిక నితతయారైన భారతదేశ ప్రప్రథమ భూ పరిశీలన ఇఒఎస్05 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు. శ్రీహరికోటలోని రెండవ లాంచ్ పాడ్ నుంచి ఈ ప్రయోగం జరగనున్నది. మూడు దశల్లో ఈ ప్రయోగం ఉంటుంది. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. గత జిఎస్ఎల్వి ప్రయోగాల్లో ఎదురైన సాంకేతిక లోపాలను అధిగమించి ప్రస్తుత ప్రయోగాన్ని విజయవంతం చేసేందుకు ఇస్రోశాస్త్రవేత్తలు శ్రమిస్తున్నారు. ఇఓఎస్ 5 ఉపగ్రహం సబ్ జిఒ సింక్రోనోస్ ట్రాన్స్ఫర్ ఆర్బిట్ లోకి ప్రవేశపెట్టిన అనంతరం అక్కడి నుంచి భూస్థిర కక్ష్యలోకి చేరుకుంటుంది. అత్యంత కీలకమైన ఈ ఉపగ్రహం 2367 బరువు కలిగి రోదసిలో 36 వేల కిలోమీటర్ల ఎత్తు నుంచి తన సేవలను అందిస్తుంది. రోదసిలో 7 నుండి 10 సంవత్సరాల కాలం ఉండి సేవలందించే విధంగా ఈ ఉపగ్రహానికి శాస్త్రవేత్తలు రూపకల్పన చేశారు. భారతదేశ రక్షణ రంగానికి కవచముల పని చేయనున్నది. అలాగే ప్రకృతి వైపరీత్యాలు, వ్యవసాయం, వాతావరణ మార్పులు అనే అంశాలపై ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించిచేరవేస్తుంది. గతంలో విఫలమైన జిసాట్ 1మిషన్‌కు ప్రత్యామ్నాయంగా ఈ ఉపగ్రహాన్ని రూపొందించారు.

# ఇక ఉత్తరాంధ్రకు సాగునీటి కష్టాలు దూరం: మంత్రి లోకేశ్

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తమ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలను విడుదల చేస్తున్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల అభివృద్ధి ఆకాంక్షలకు తమ ప్రభుత్వం రెక్కలు తొడుగుతోందని, ఇందులో భాగంగానే పరిశ్రమల ఏర్పాటుతో పాటు ఇప్పుడు గోదావరి జలాలను అందిస్తున్నామని తెలిపారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల ఉత్తరాంధ్ర రైతుల అభివృద్ధికి ఆరంభమని లోకేశ్ అభివర్ణించారు. సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి జలాలను మళ్లించి ఈ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు అందిస్తున్నామని వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉత్తరాంధ్రతో పాటు తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల రైతులకు కూడా ఎంతో మేలు చేకూరుతుందని చెప్పారు. మొత్తం 2.87 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరగనుందని పేర్కొన్నారు. పోలవరం కుడి కాలువ ద్వారా ఇప్పటికే రైతులు సుమారు 500 టీఎంసీల నీటిని వినియోగించుకున్నారని, అదే తరహాలో ఎడమ కాలువ ద్వారా కూడా ఉత్తరాంధ్ర రైతుల సాగునీటి కష్టాలు తీరతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి పోలవరం ఎడమ కాలువను అనుసంధానించే ప్రక్రియకు కూడా కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందని లోకేశ్ వెల్లడించారు.

**AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)**
(CIN Number: U93000AP2015SGC105535), Email: ccdmc.amaravati@gmail.com
Block No.4, Near APCRDA Project Office, Rayapudi Post,
Tulluru (Mandal), Amaravati, Guntur (Dist.), Andhra Pradesh-522237.
No.02/CE/LPS Infra/ADCL/2026-27 Dt. 01.09.2026
**E-PROCUREMENT-SHORT TENDER NOTICE**
**Name of Work:** Shifting and erection of 11 kV and 33kV Overhead Power lines in LPS Roads Zone-7 area in Amaravati Capital City, Andhra Pradesh including dismantling of existing lines and poles obstructing road development works - **Estimate Cost- Rs.99.00 Lakhs.** The bid can be downloaded on AP e-procurement portal from **03.09.2026 to 10.09.2026 up to 14.00 Hrs.** Due date for submission of Bids **10.09.2026 up to 15.00 Hrs.**, Technical bid opening **10.09.2026 @ 16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and contact **Sri. G. Lakshmi Narayana, Executive Engineer, ADCL, Amaravati, Phone No.: 8977750158.**
Sd/- Chairperson & Managing Director, ADCL, Amaravati

AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

## AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు)

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

### 2002 యొక్క సెక్యూరిటైజేషన్ చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్

రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా, "ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" 01 ఏప్రిల్ 2024 నుండి "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" లో విలీనం చేయబడింది. AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారిగా, రుణ ఖాతా నిరర్థక ఆస్తి (NPA)గా మారినందున, అధీకృత అధికారి "ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002" లోని సెక్షన్ 13(2) కింద, పత్రికలో ఇవ్వబడిన విధంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/తాకట్టుదారులు/హామీదారులకు (వీరందరినీ కలిపి "రుణగ్రహీతలు"గా సూచిస్తారు) 60 రోజుల డిమాండ్ నోటీసు జారీ చేశారు. నోటీసు ప్రకారం, రుణగ్రహీతలు 60 రోజులలోపు పూర్తి మొత్తాన్ని జమ చేయకపోతే, క్రింద ఇవ్వబడిన విధంగా తాకట్టు ఆస్తులు/హామీ ఆస్తుల వేలం ద్వారా ఆ మొత్తం వసూలు చేయబడుతుంది. అందువల్ల, రుణగ్రహీతలైన మీరు డిమాండ్ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు భవిష్యత్ వడ్డీ మరియు ఖర్చులతో పాటు మొత్తం రుణ మొత్తాన్ని జమ చేయాలని తెలియజేయడమైనది, లేని పక్షంలో, సదరు చట్టంలోని 13(4) మరియు 14 నిబంధనల ప్రకారం, అధీకృత అధికారి క్రింద ఇవ్వబడిన విధంగా తనఖా ఆస్తులు/హామీ ఆస్తులను అమ్మకం కోసం స్వాధీనం చేసుకోవడానికి స్వేచ్ఛగా ఉంటారు.

రుణగ్రహీతలు గమనించవలసినది ఏమనగా, ఈ నోటీసును స్వీకరించిన తర్వాత, 2002 చట్టంలోని సెక్షన్ 13(13) నిబంధనల ప్రకారం, హామీదారు రుణదాత యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, హామీగా ఉంచిన ఆస్తులలో దేనినీ అమ్మకం, లీజు లేదా మరే ఇతర మార్గంలోనైనా బదిలీ చేయడం మీకు నిషేధించబడింది మరియు నిరోధించబడింది. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 చట్టంలోని సెక్షన్ 13(8) మరియు రూల్ 3(5) ప్రకారం, వేలం నోటీసు ప్రచురణకు ముందు క్రింద పేర్కొన్న విధంగా పూర్తి బకాయిలను చెల్లించిన మీదట రుణగ్రహీతలు తమ హామీగా ఉంచిన ఆస్తిని విడిపించుకోవడానికి అర్హులు అని, ఆ తర్వాత వేలం ఉనికిలో ఉండదని రుణగ్రహీతల దృష్టికి తీసుకురాడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారు యొక్క పేరు/రుణ ఖాతా నం. | 13(2) సెక్షన్ క్రింద డిమాండ్ నోటీస్ యొక్క తేదీ మరియు సొమ్ము | తనఖా ఆస్తి యొక్క వివరణ |
|---|---|---|
| (రుణ ఖాతా నెం.) 24630000041850, అక్కిరా లక్ష్మణ రావు (రుణగ్రహీత), అక్కిరా దుర్గా భవాని (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 7,62,545/- ఏడు లక్షల అరవై రెండు వేల ఐదు వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి | స్థిరాస్తి: NTR జిల్లా, మైలవరం మండలం, మైలవరం సబ్-రిజిస్ట్రీ పరిధిలోని కనిమెర్ల గ్రామం కనిమెర్ల తండా పంచాయతీ, D.No 4-117 వద్ద ఉన్న R.S.No. 48/1B లో 387.2 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం. |
| (రుణ ఖాతా నెం.) 24630000011707, బందారు అంజి (రుణగ్రహీత), బందారు బాజి (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 4,62,696/- నాలుగు లక్షల అరవై రెండు వేల ఆరు వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి | పల్నాడు జిల్లా, నరసరావుపేట R.D, పిడుగురాళ్ల SRO, పిడుగురాళ్ల మున్సిపాలిటీ, పిడుగురాళ్ల గ్రామం, Sy.No-1055, Door No-18-121/8, Assessment No-1132008170 వద్ద ఉన్న 52.5 చదరపు గజాలు లేదా 44.1 చదరపు మీటర్ల స్థలం మరియు దానిపై నిర్మించిన 357 చదరపు అడుగుల RCC నివాస గృహం. |
| (రుణ ఖాతా నెం.) 23660001783977, పానుగంటి సంజన్న (రుణగ్రహీత), పానుగంటి శ్రావణి (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 5,25,526/- ఐదు లక్షల ఇరవై ఐదు వేల ఐదు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి | ఇంటి నం. 5-70A (అసెస్మెంట్ నం. 394), పాములపాడు గ్రామం గ్రామ పంచాయతీ & మండలం, నంద్యాల జిల్లా SRO ఆత్మకూరు, RO నంద్యాల పరిధిలోని సర్వే నం. 185 పైకి గల 44.41 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం; దీనితో పాటు విద్యుత్ మరియు అన్ని రకాల సులభతర వినియోగ హక్కులు కూడా వర్తిస్తాయి. |
| (రుణ ఖాతా నెం.) 24630000082572, మాదిగ సవరమ్మ (రుణగ్రహీత), మాదిగ తిరుపాలు (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 9,10,734/- తొమ్మిది లక్షల పది వేల ఏడు వందల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి | కొత్తగా నిర్మించిన గృహ ఆస్తి విస్తీర్ణం 113.97 చదరపు గజాలు సర్వే నం. 170 పైకి, మామిడాలపాడు గ్రామం, కర్నూలు నగరం, కర్నూలు సబ్-రిజిస్ట్రేషన్, కర్నూలు మండలం & జిల్లా SRO కర్నూలు, RO కర్నూలు పరిధిలో ఉంది. మొత్తం 1025 చదరపు అడుగుల విస్తీర్ణం మరియు అందులో ప్రస్తుతం ఉన్న లేదా భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా. |
| (రుణ ఖాతా నెం.) 23660001387743, ఎస్. లావణ్య (రుణగ్రహీత), ఎస్. శేఖర్ (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 4,91,756/- నాలుగు లక్షల తొంభై ఒక్క వేల ఏడు వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి | తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా - పాకాల సబ్-జిల్లా - చిత్తూరు జిల్లా - పుత్తలపట్టు మండలం - తలుపులపల్లె GP & గ్రామం వంజరా బండార్లపల్లి - సర్వే నం. 568/40లో గల మొత్తం 0.09 ఎకరాల విస్తీర్ణంలో 0.06 ఎకరాల విస్తీర్ణం; అసెస్మెంట్ నం. 327 మరియు H.D. నం. 6-34/A కింద ఉన్న R.C.C. ఇల్లు - సరిహద్దులు: తూర్పు నుండి పడమరకు 34 అడుగులు లేదా 10.37 మీటర్ల కొలత కలిగిన స్థలం. ఉత్తరం నుండి దక్షిణం వరకు 77 అడుగులు లేదా 23.48 మీటర్లు, మొత్తం 2618 చదరపు అడుగులు లేదా 291 చదరపు గజాల ఖాళీ స్థలం |
| (రుణ ఖాతా నెం.) 23660000766607, లంకె చంద్రమ్మ (రుణగ్రహీత), లంకె తాతయ్య (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 5,20,938/- రూపాయలు ఐదు లక్షల ఇరవై వేల తొమ్మిది వందల ముప్పై ఎనిమిది మాత్రమే 04-జూలై-26 నాటికి | గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, రేపల్లె సబ్-జిల్లా, రేపల్లె మండలం, మొల్లగుంట గ్రామ పంచాయతీ మరియు గంగాడిపాలెం గ్రామం, సర్వే నం. 109/2 D.No. 2-129 లో 48.4 చదరపు గజాలు లేదా 40.46 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం. |
| (రుణ ఖాతా నెం.) 24660000442175, ఎ. మధు (రుణగ్రహీత), కె. పుష్పవతి (సహ-రుణగ్రహీత), అతురు మురళి (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 7,71,978/- రూపాయలు ఏడు లక్షల డెబ్బై ఒక్క వేల తొమ్మిది వందల డెబ్బై ఎనిమిది మాత్రమే 04-జూలై-26 నాటికి | చిత్తూరు జిల్లా - చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా - కార్వేటి నగరం సబ్-జిల్లా - వేదురుకుప్పం మండలం, కొమరగుంట గ్రామం, గ్రామకంఠం సర్వే నం. 146 - మొత్తం 103.11 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం; ఈ స్థలం తూర్పు నుండి పడమరకు 29 అడుగులు మరియు ఉత్తరం నుండి దక్షిణం వరకు 32 అడుగుల కొలతలతో, మొత్తం 103.11 చదరపు గజాల విస్తీర్ణాన్ని కలిగి ఉంది. |
| (రుణ ఖాతా నెం.) 23660002401921, పాపని జనార్ధన్ (రుణగ్రహీత), పాపని జానకి (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 15,08,533/- పదిహేను లక్షల ఎనిమిది వేల ఐదు వందల ముప్పై మూడు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి | S.P.S.R నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, అల్లూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, విడవలూరు మండలం, వావిళ్ల గ్రామ పంచాయతీ, సర్వే నం. 324-2, L.P. నం. 557, వావిళ్ల గ్రామం, ఇంటి అసెస్మెంట్ నం. 64; ఆస్తి సరిహద్దులు: (ఆస్తి పన్ను రసీదు ప్రకారం ఇంటి నం. 1-64) ఈ సరిహద్దుల మధ్య 30 అంకణాలు లేదా 240 చదరపు గజాల స్థలం, అందులో గ్రౌండ్ ఫ్లోర్‌లో 546 చదరపు అడుగుల R.C.C. స్లాబ్ ఇల్లు, మరియు ఆ ఇంటికి అమర్చిన తలుపులు, తలుపు చట్రాలు, కిటికీలు, సీలింగ్ సామాగ్రి, ఒక అడుగు స్థలం, కరెంట్ మీటర్ నం. 3251408001028 మీటర్ మరియు సెక్యూరిటీ డిపాజిట్‌తో సహా మరియు అందులోని అన్ని అనుభవ హక్కులు దీనికి వర్తిస్తాయి. |
| (రుణ ఖాతా నెం.) 23660001479130, మాసు శ్రావణ్ (రుణగ్రహీత), మాసు వెంకట రమణమ్మ (సహ-రుణగ్రహీత), మాసు వెంకట రమణయ్య (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 నాటికి రూ. 7,09,041/- ఏడు లక్షల తొమ్మిది వేల నలభై ఒక రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి | తిరుపతి రిజిస్ట్రేషన్ జిల్లా - గూడూరు సబ్-రిజిస్ట్రేషన్ - మనుబోలు మండలం - కాగితాలపూరు గ్రామ పంచాయతీ - కాగితాలపూరు గ్రామం, సర్వే నం. 93, అసెస్మెంట్ నం. 196 - సరిహద్దులు: విస్తీర్ణం 11 అంకణాలు లేదా 88 చదరపు గజాల స్థలం మరియు దానిలో నిర్మించిన 288 చదరపు అడుగుల విస్తీర్ణం గల RCC ఇల్లు, 72 చదరపు అడుగుల ACC వరండా మరియు బాత్రూమ్, అలాగే ఇతర నిర్మాణాలు మరియు అమరికలు; విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నం. 3112111000077 మొదలైనవి. |
| (రుణ ఖాతా నెం.) 23630000060625, గండి అంకమ్మ (రుణగ్రహీత), గండి జేమ్స్ (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 6,12,898/- రూపాయలు ఆరు లక్షల పన్నెండు వేల ఎనిమిది వందల తొంభై ఎనిమిది మాత్రమే 04-జూలై-26 నాటికి | ప్రకాశం జిల్లా, చీమకుర్తి ఎస్.ఆర్ మరియు మండలం, రంగసాయిపురం గ్రామం, సర్వే నం. 12/2, గడిపర్తివారిపాలెం గ్రామం, వార్డు నం. 4, అసెస్మెంట్ నం. 359, డోర్ నం. 2-104. ఇందులో 242 చదరపు గజాల స్థలం మరియు దానిపై ఉన్న RCC భవనం ఉన్నాయి. ఈ సరిహద్దుల మధ్య 242 చదరపు గజాలు లేదా 30.25 గడీలు లేదా 202.34 చదరపు మీటర్లు విస్తీర్ణం గల స్థలం. మరియు అందులో 250 చదరపు అడుగుల RCC భవనం, అన్ని అమరికలు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో సహా. |
| (రుణ ఖాతా నెం.) 23660001387453, ఆర్. జయచంద్ర (రుణగ్రహీత), ఆర్. సునీత (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 6,46,537/- ఆరు లక్షల నలభై ఆరు వేల ఐదు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి | తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి సబ్-డిస్ట్రిక్ట్, శ్రీకాళహస్తి మండలం, ఒజిలాయపల్లి, సర్వే నం. 30, అసెస్మెంట్ నం. 172 పరిధిలోని డోర్ నం. 2-41 గల RCC ఇల్లు. దీని కొలతలు: తూర్పు-పడమర 42 అడుగులు 12.8 మీటర్లు, ఉత్తర-దక్షిణం 58 అడుగులు 17.68 మీటర్లు; మొత్తం విస్తీర్ణం 2436 చదరపు అడుగులు లేదా 270.66 చదరపు గజాలు ఇందులో RCC ఇంటి కొలతలు: తూర్పు-పడమర 31 అడుగులు, ఉత్తర-దక్షిణం 20 అడుగులు; మొత్తం భవనం 620 చదరపు అడుగులు, అలాగే ఇతర నిర్మాణాలు మరియు అమరికలు మొదలైనవి. |
| (రుణ ఖాతా నెం.) 23660001189555, భుక్య మంగ (రుణగ్రహీత), భుక్య శ్రీను (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 4,85,070/- నాలుగు లక్షల ఎనభై ఐదు వేల డెబ్బై రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి | ఏలూరు జిల్లా, నూజివీడు సబ్-రిజిస్ట్రార్ పరిధి, నూజివీడు మండలం, నర్సుపేట పంచాయతీ, నర్సుపేట గ్రామంలోని డోర్ నం. 2-16 వద్ద ఉన్న సర్వే నం. 37లో 242.0 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం అన్ని రకాల అనుబంధ హక్కులతో సహా. |
| (రుణ ఖాతా నెం.) 23630000088073, బి. మల్లయ్య (రుణగ్రహీత), చిన్న అంజినమ్మ (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 6,58,524/- ఆరు లక్షల యాభై ఎనిమిది వేల ఐదు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి | 100 చదరపు గజాలు లేదా 83.613 విస్తీర్ణం గల ఖాళీ స్థలం ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లా, గుంతకల్లు మండలం, తిమ్మనచెర్ల గ్రామం పరిధిలోని అంజలి రెసిడెన్షియల్ ఏరియాకు తూర్పు వైపున ఉన్న స్థలం ఇది అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు గుంతకల్లు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోకి వస్తుంది. వివరాలు: బాబు ప్రభుత్వ మెట్ట భూమి, సర్వే నంబర్ 367-A, విస్తీర్ణం 100 చదరపు గజాలు లేదా 83.613 చదరపు మీటర్లు, కొలతలు: తూర్పు-పడమర: 20 అడుగులు లేదా 6.096 మీటర్లు, ఉత్తర-దక్షిణం: 45 అడుగులు లేదా 13.716 మీటర్లు. మొత్తం విస్తీర్ణం: 100 చదరపు గజాలు లేదా 83.613 చదరపు మీటర్లు. |
| (రుణ ఖాతా నెం.) 24630000059556, పఠాన్ నాగూర్ వలి (రుణగ్రహీత), పఠాన్ పర్వీన్ (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 10,04,972/- పది లక్షల నాలుగు వేల తొమ్మిది వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి | R.S నం. 24/5, డోర్ నం. 12-129, అసెస్మెంట్ నం. 372 వద్ద ఉన్న స్థిరాస్తి; ఇది కేశరపల్లి గ్రామం, కేశరపల్లి గ్రామ పంచాయతీ ప్రాంతం, గన్నవరం మండలం, గన్నవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి కృష్ణా జిల్లాలో ఉంది. ఇందులో 72 చదరపు గజాల లేదా 60.19 చదరపు మీటర్ల నివాస స్థలం మరియు దానిపై ఉన్న RCC పైకప్పు కలిగిన నివాస భవనం, అలాగే అన్ని రకాల అనుబంధ హక్కులు ఉన్నాయి. దీని సరిహద్దులు/కొలతలు: తూర్పు-పడమర 36 చదరపు గజాలు మరియు ఉత్తర-దక్షిణం 18 చదరపు గజాలు మొత్తం 72 చదరపు గజాలు, అలాగే ఇందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలు కూడా దీనికి వర్తిస్తాయి. |
| (రుణ ఖాతా నెం.) 24660002406560, నేలటూరి సుందర రావు (రుణగ్రహీత), మేడిద మెర్సీ (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 5,23,562/- ఐదు లక్షల ఇరవై మూడు వేల ఐదు వందల అరవై రెండు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి | నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, చిలకలూరిపేట మండలం, వేలూరు గ్రామ పంచాయతీ, వేలూరు గ్రామం, S.Y. నం. 269లో ఉన్న స్థలం; దీని విస్తీర్ణం 121 చదరపు గజాలు లేదా 101.156 చదరపు మీటర్లు. ఖాళీ స్థలం యొక్క సరిహద్దులు:- |
| (రుణ ఖాతా నెం.) 24630000078370, చెలకురి గౌరి (రుణగ్రహీత), చిలుకూరి భగవతీరావు (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 7,13,020/- ఏడు లక్షల పదమూడు వేల ఇరవై రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి | కృష్ణా జిల్లా - ఉయ్యూరు SRO - పామిడిముక్కల మండలం - మంటాడ పంచాయతీ పరిధిలోని స్థలం; R.S. నం. L02, ఇంటి నం. 1-84, విస్తీర్ణం 72 చదరపు గజాలు - దీని సరిహద్దులు... |
| (రుణ ఖాతా నెం.) 24660002611194, కెంగం సాయి బాబు (రుణగ్రహీత), కెంగం రమణ (సహ-రుణగ్రహీత), కెంగం శివయ్య (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 7,99,353/- ఏడు లక్షల తొంభై తొమ్మిది వేల మూడు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి | ఇంటి నం. 104-12-194 కలిగిన స్థలం మరియు దాబా ఇల్లు, విస్తీర్ణం 44.29 చదరపు గజాలు శ్రీ కడియం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని రాజమహేంద్రవరం రూరల్ మండలం, మోరంపూడి గ్రామం, హుకుంపేట గ్రామ పంచాయతీ పరిధిలో గల సర్వే నం. 46లోని స్థలం మరియు దానిపై ఉన్న దాబా ఇంటి వివరాలు, సరిహద్దులు: పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య, 44.29 చదరపు గజాలు లేదా 37.03 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న స్థలం మరియు అందులో ఉన్న డోర్ నం. 104-12-194 గల దాబా ఇల్లు (అసెస్మెంట్ నం. 5218); దీనితో పాటు తలుపులు, కిటికీలు, అల్మారాలు, సీలింగ్, విద్యుత్ కనెక్షన్, సాధారణ దారులు, నీటి వినియోగ మార్గాలు మరియు అన్ని సాధారణ అనుబంధ హక్కులు కలిగి ఉంటుంది. |
| (రుణ ఖాతా నెం.) 24660002798210, దేవరపల్లి విజయబాబు (రుణగ్రహీత), కంద్రు కవిత (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 9,60,606/- రూపాయలు తొమ్మిది లక్షల అరవై వేల ఆరు వందల ఆరు మాత్రమే 04-జూలై-26 నాటికి | కృష్ణా జిల్లా - ఉయ్యూరు SRO - పామిడిముక్కల మండలం, మేడూరు గ్రామం, D.నం. 3-49, R.S.నం. 593లో 145 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తి మరియు దానిపై ఉన్న RCC భవనం, అన్ని అనుబంధ హక్కులతో సహా; దీని సరిహద్దులు: మొత్తం 145 చదరపు గజాల విస్తీర్ణం మరియు అందులో ప్రస్తుతం ఉన్న లేదా భవిష్యత్తులో నిర్మించబడే నిర్మాణాలు. |
| (రుణ ఖాతా నెం.) 23660002404775, పట్టా సత్యవతి (రుణగ్రహీత), పట్టా హరినాథ్ (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 8,33,119/- ఎనిమిది లక్షల ముప్పై మూడు వేల నూట పందొమ్మిది రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి | ఈ ఇల్లు, విజయనగరం జిల్లా, భోగాపురం మండలం, రామచంద్రపేట పంచాయతీ రామచంద్రపేట సచివాలయం పరిధిలోని నందిగాం గ్రామంలో, సర్వే నం. 68-2, డోర్ నం. 1-05 వద్ద 83.7778 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది. దీని సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: |
| (రుణ ఖాతా నెం.) 23660000649608, ఎం.వై.వి. సుబ్బారాయుడు (రుణగ్రహీత), మామిళ్ళపల్లి బాల త్రిపుర సుందరి (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 15,17,193/- పదిహేను లక్షల పదిహేడు వేల నూట తొంభై మూడు రూపాయలు మాత్రమే 15-జూలై-26 నాటికి | ఏలూరు జిల్లా, భీమడోలు సబ్-రిజిస్ట్రీ, భీమడోలు మండలం, గుండుగొలను పంచాయతీ, గుండుగొలను గ్రామంలోని డోర్ నం. 6-23 వద్ద, R.S. నం. 228/1లో 137-0 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థిరాస్తి. |
| (రుణ ఖాతా నెం.) 24660000771635, దొక్కా లక్ష్మి (రుణగ్రహీత), దొక్కా జోగేశ్వరరావు (సహ-రుణగ్రహీత) | 09-జూలై-26 రూ. 7,46,840/- ఏడు లక్షల నలభై ఆరు వేల ఎనిమిది వందల నలభై రూపాయలు మాత్రమే 08-జూలై-26 నాటికి | 72 చదరపు గజాలు లేదా 60.19 చదరపు మీటర్ల విస్తీర్ణం గల నివాస స్థలం మరియు దానిపై ఉన్న RCC పైకప్పు కలిగిన నివాస భవనం అన్ని రకాల అనుభోగ హక్కులతో సహా. ఇది కృష్ణా జిల్లా, ఉయ్యూరు సబ్-రిజిస్ట్రార్ పరిధిలోని పామిడిముక్కల మండలం, మంటాడ గ్రామ పంచాయతీ ప్రాంతం, మంటాడ గ్రామం, R.S. నం. 102, డోర్ నం. 2-90, అసెస్మెంట్ నం. 516 వద్ద ఉంది. దీని సరిహద్దులు... |
| (రుణ ఖాతా నెం.) 23660001732054 & 24660002292012, కర్రి ఏడుకొండలు (రుణగ్రహీత), కర్రి అంజలీ దేవి (సహ-రుణగ్రహీత) | 09-జూలై-26 రూ. 12,17,735/- పన్నెండు లక్షల పదిహేడు వేల ఏడు వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే 08-జూలై-26 నాటికి | అమ్మనబ్రోలు S.R.O. వారి డాక్యుమెంట్ నం. 1815/2023 తేదీ: 25-07-2023 ప్రకారం స్థిరాస్తి. బాపట్ల జిల్లా, బాపట్ల R.D., అమ్మనబ్రోలు S.D., చిన్నగంజాం మండలం, చిన్నగంజాం గ్రామం చిన్నగంజాం పెద్ద పల్లెపాలెం గ్రామ పంచాయతీ పరిధి, S.No. 611/3, అసెస్మెంట్ నం. 73, వార్డు నం. 7, డోర్ నం. 1-73, RCC ఇల్లు. దీని సరిహద్దులు... ఈ సరిహద్దుల మధ్య 193.6 చదరపు గజాల స్థలం విస్తీర్ణం ఉంది, అందులో 750 చదరపు అడుగులు అన్ని అమరికలు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో కూడిన RCC ఇంటి నిర్మాణం |
| (రుణ ఖాతా నెం.) 23660001189125, కొమ్ముల మోషే (రుణగ్రహీత), కొమ్ముల మేరీ కుమారి (సహ-రుణగ్రహీత) | 09-జూలై-26 రూ. 7,14,067/- ఏడు లక్షల పద్నాలుగు వేల అరవై ఏడు రూపాయలు మాత్రమే 08-జూలై-26 నాటికి | ప్రకాశం జిల్లా - ఒంగోలు రెవెన్యూ డివిజన్ - పొదిలి సబ్-డివిజన్ - మర్రిపూడి మండలం - కెల్లంపల్లి గ్రామ పంచాయతీ - కెల్లంపల్లి గ్రామకంఠం సర్వే నం. 334/2లో 240 చదరపు గజాల స్థలం అన్ని రాకపోకల మరియు ఈజ్‌మెంట్ హక్కులతో సహా. |
| (రుణ ఖాతా నెం.) 24660000292166, దాసరి రాజేష్ (రుణగ్రహీత), బతాతి శిరీష (సహ-రుణగ్రహీత) | 09-జూలై-26 రూ. 10,13,741/- పది లక్షల పదమూడు వేల ఏడు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే 08-జూలై-26 నాటికి | బాపట్ల జిల్లా, రేపల్లె సబ్-డివిజన్, రేపల్లె మండలం, ఛత్రగడ్డ గ్రామ పంచాయతీ పరిధి, ఛత్రగడ్డ గ్రామం, ఇంటి నం. 2-91, D.No: 25 వద్ద 126 చదరపు గజాలు లేదా 105.84 చదరపు మీటర్లు విస్తీర్ణం గల స్థలం మరియు ప్రస్తుతం అందులో ఉన్న RCC భవనం. అందులో ఉన్న ఖాళీ స్థలం 105.84 చదరపు మీటర్లు మరియు RCC భవనం డోర్ నం. 2-91, D.No: 25. (ఈ ఆస్తి రేపల్లె SRO వారి డాక్యుమెంట్ నం. 337/2024కి సంబంధించినది). |
| (రుణ ఖాతా నెం.) 24630000080145, పాలెపోగు సుధాకర్ రావు (రుణగ్రహీత), పాలెపోగు సత్యవతి (సహ-రుణగ్రహీత) | 09-జూలై-26 రూ. 5,81,119/- రూ. ఐదు లక్షల ఎనభై ఒక్క వేల నూట పందొమ్మిది మాత్రమే 08-జూలై-26 నాటికి | స్థలం: పల్నాడు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ డివిజన్, పిడుగురాళ్ల SRO, కారంపూడి మండలం, చింతపల్లి గ్రామ పంచాయతీ, చింతపల్లి గ్రామం, సర్వే నంబర్ - 636, డోర్ నం. 5-103, అసెస్మెంట్ నం. 1480. ఇందులో 121 చదరపు గజాలు లేదా 101.64 చదరపు మీటర్లు స్థలం మరియు 200 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన RCC నివాస గృహం విద్యుత్ ఫిక్చర్లు, విద్యుత్ మీటర్, చెక్క సామాగ్రి మరియు ఇంటికి సంబంధించిన ఇతర వస్తువులతో సహా ఉన్నాయి. మొత్తం విస్తీర్ణం 1089 చదరపు అడుగులు అందులో ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా. |
| (రుణ ఖాతా నెం.) 24630000050003, కారుమూరి అవినాష్ (రుణగ్రహీత), గుండాల సుధ (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 12,32,259/- పన్నెండు లక్షల ముప్పై రెండు వేల రెండు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే 15-జూలై-26 నాటికి | గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, తాడేపల్లి మండలం, గుడిమెడ గ్రామ పంచాయతీ పరిధిలోని గుడిమెడ గ్రామం, ఆర్.ఎస్. నం. 237/3లో ఉన్న 122.44 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం మరియు దానిపై ఉన్న నిర్మాణాలు డోర్ నం. 23-172/1, అసెస్మెంట్ నం. 1143036620; దీని సరిహద్దులు: |
| (రుణ ఖాతా నెం.) 22660000885984 & 24660002300799, అరి జీవరాజ్ (రుణగ్రహీత), కొండ పద్మావతి (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 11,35,488/- పదకొండు లక్షల ముప్పై ఐదు వేల నాలుగు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే 15-జూలై-26 నాటికి | తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి సబ్-డిస్ట్రిక్ట్, శ్రీకాళహస్తి మండలం, కపుగున్నేరి గ్రామకంఠం సర్వే నం. 98/5B లోని ఖాళీ స్థలం మరియు దానిపై నిర్మించిన RCC భవనం (D.No. 2-2-C-263, అసెస్మెంట్ నం. 263). దీని కొలతలు: తూర్పు-పడమర వైపు 33 అడుగులు లేదా 10.06 మీటర్లు, ఉత్తర-దక్షిణ వైపు 33 అడుగులు (లేదా 10.06 మీటర్లు). మొత్తం 1089 చదరపు అడుగులు లేదా 121 చదరపు గజాలు) విస్తీర్ణం గల ఖాళీ స్థలం; ఆ స్థలంలో నిర్మించిన 544.5 చదరపు అడుగుల విస్తీర్ణం గల RCC గ్రౌండ్ ఫ్లోర్ భవనం మరియు 544.5 చదరపు అడుగుల విస్తీర్ణం గల RCC మొదటి అంతస్తు భవనం; ఆ భవనానికి అమర్చిన తలుపులు, చట్రాలు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ (నం. 5433212000630) మరియు భవనంలోని ఇతర అమరికలు. |
| (రుణ ఖాతా నెం.) 23660000649508, చిరికి ఉదయ భాస్కర రావు (రుణగ్రహీత), చిరికి రమా దేవి (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 6,73,696/- ఆరు లక్షల డెబ్బై మూడు వేల ఆరు వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే 15-జూలై-26 నాటికి | R.S. నం. 515-5A లో 217.8 చదరపు గజాల విస్తీర్ణం గల భూమి... కృష్ణా జిల్లా, గన్నవరం సబ్-రిజిస్ట్రీ పరిధి, గన్నవరం మండలం, బుద్ధవరం గ్రామ పంచాయతీ ప్రాంతం, బుద్ధవరం గ్రామంలోని డోర్ నం. 13-78 గల ఆస్తి సరిహద్దులతో కూడినది. |
| (రుణ ఖాతా నెం.) 23660000982310 & 22660000579341, తోట గౌతమ్ (రుణగ్రహీత), తోట ఉమాదేవి (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 7,61,188/- రూపాయలు ఏడు లక్షల అరవై ఒక్క వేల నూట ఎనభై ఎనిమిది మాత్రమే 15-జూలై-26 నాటికి | చిత్తూరు జిల్లా, పుంగనూరు సబ్-డిస్ట్రిక్ట్, పుంగనూరు మండలం, పుంగనూరు మున్సిపాలిటీ ప్రాంతం, పుంగనూరు గ్రూప్ 21వ వార్డు, పెద్దచెంగారెడ్డి వీధి, సర్కార్ ఖుష్కీ సర్వే నం. 152-1, అసెస్మెంట్ నం. 1010012792, డోర్ నం. 21-34/3 గల RCC భవనం. దీని హద్దుల మధ్య కొలతలు: తూర్పు-పడమర 32 అడుగులు లేదా 9.76 మీటర్లు; ఉత్తర-దక్షిణం 45 అడుగులు లేదా 13.72 మీటర్లు; మొత్తం 1440 చదరపు అడుగులు లేదా 160 చదరపు గజాల స్థలం మరియు ఆ స్థలంలో నిర్మించిన RCC భవనం కొలతలు: తూర్పు-పడమర 28.8 అడుగులు; ఉత్తర-దక్షిణం 11 1/4 అడుగులు; మొత్తం 322 చదరపు అడుగులు. ఈ భవనానికి అమర్చిన తలుపులు, వెంటిలేషన్లు, అల్మారాలు, పైకప్పు, ఫ్లోర్, విద్యుత్ పరికరాలు విద్యుత్ సర్వీస్ నం. 5234406021628, మున్సిపల్ నీటి కుళాయి, నాలుగు వైపుల గోడలు మొదలైనవి మరియు భవనానికి సంబంధించిన అన్ని ఫిట్టింగ్‌లు ఇందులో ఉన్నాయి. |
| (రుణ ఖాతా నెం.) 23660002061859, గుమ్మడి పృథ్వీరాజ్ (రుణగ్రహీత), గుమ్మడి చంద్ర (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 8,97,974/- ఎనిమిది లక్షల తొంభై ఏడు వేల తొమ్మిది వందల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే 15-జూలై-26 నాటికి | తేదీ 03-10-2023 నాటి నమోదిత బహుమతి పరిష్కార పత్రం బిక్కవోలు SRO వారి 2023 నాటి డాక్యుమెంట్ నం. 4674 ప్రకారం: తూర్పు గోదావరి జిల్లా, మండపేట SRO పరిధిలోని దుల్ల గ్రామ పంచాయతీ, దుల్ల గ్రామంలో, R.S. నం. 144లో, అసెస్మెంట్ నం. 1873 కింద ఉన్న 80.66 చదరపు గజాల స్థలం మరియు డోర్ నం. 7-496 కలిగిన RCC భవనం తాకట్టులో ఉన్నాయి. పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య ఉన్న 80.66 చదరపు గజాల + 67.44 చదరపు మీటర్ల స్థలం మరియు RCC భవనం అన్ని తలుపులు, కిటికీలు, పైకప్పు మొదలైనవి, అలాగే అన్ని విద్యుత్ పరికరాలు, నీటి మార్గాలు, దారులు మరియు అన్ని అనుబంధ హక్కులతో సహా. |
| (రుణ ఖాతా నెం.) 23630000012137, నీరుకొండ శ్రీనివాసరావు (రుణగ్రహీత), నీరుకొండ వెంకట లక్ష్మి (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 3,87,320/- మూడు లక్షల ఎనభై ఏడు వేల మూడు వందల ఇరవై రూపాయలు మాత్రమే 15-జూలై-26 నాటికి | అనకాపల్లి జిల్లా, యలమంచిలి సబ్-రిజిస్ట్రీ పరిధిలోని రాంబిల్లి మండలం, హరిపురం గ్రామం మరియు గ్రామ పంచాయతీలో, గ్రామ కంఠం సర్వే నం. 90-3లో ఉన్న 90.66 చదరపు గజాలు లేదా 75.803 చదరపు మీటర్ల స్థలం. |
| (రుణ ఖాతా నెం.) 23660002290147, వి. సావిత్రి (రుణగ్రహీత), వి. ఆంజనేయులు (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 8,18,950/- ఎనిమిది లక్షల పద్దెనిమిది వేల తొమ్మిది వందల యాభై రూపాయలు మాత్రమే 15-జూలై-26 నాటికి | ఆంధ్రప్రదేశ్, అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు గూటి సబ్-రిజిస్ట్రేషన్ పరిధిలోని గూటి మున్సిపాలిటీ పట్టణ పరిధిలో ఉన్న ఆస్తి. వివరాలు: గూటి మండలం, చెట్నేపల్లి గ్రామం, సర్వే నం. 110/A లో 121 చదరపు గజాల విస్తీర్ణం; ఇంటి నం. 11/562 A, అసెస్మెంట్ నం. 1156008639. స్థలం కొలతలు: తూర్పు-పడమర 33 అడుగులు లేదా 10.01 మీటర్లు, ఉత్తర-దక్షిణం 33 అడుగులు లేదా 10.01 మీటర్లు; మొత్తం విస్తీర్ణం 121 చదరపు గజాలు. |
| (రుణ ఖాతా నెం.) 24660000643657, ఉప్పలపాటి సూర్య శివనారాయణ (రుణగ్రహీత), ఉప్పలపాటి రుక్మిణి (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 9,66,144/- తొమ్మిది లక్షల అరవై ఆరు వేల నూట నలభై నాలుగు రూపాయలు మాత్రమే 15-జూలై-26 నాటికి | ఆంధ్రప్రదేశ్-534326, పశ్చిమ గోదావరి జిల్లా, పెనుగొండ మండలం, సిద్ధాంతం గ్రామం, R.S. నం. 257-7 లో ఉన్న 145 చదరపు గజాల విస్తీర్ణంలోని RCC భవనం డోర్ నం. 3-56/19. సరిహద్దులు క్రింది విధంగా ఉన్నాయి: |
| (రుణ ఖాతా నెం.) 24630000006277, గంగుల హరీష్ కుమార్ (రుణగ్రహీత), గుండాల వసుంధర (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 7,41,069/- ఏడు లక్షల నలభై ఒక్క వేల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే 15-జూలై-26 నాటికి | ప్రకాశం జిల్లా - చీమకుర్తి S.R - చీమకుర్తి మండలం - కునంనేనివారిపాలెం గ్రామ పంచాయతీ పరిధి - గోనుగుంట గ్రామం, సర్వే నం. 117/4, డోర్ నం. C-108-Acc గల ఇల్లు మరియు 557.28 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన స్థలంలో మధ్య భాగం 23.50 గడీల స్థలం. సరిహద్దులు: ఈ సరిహద్దుల మధ్య 23.50 గడీలు లేదా 188 చదరపు గజాలు లేదా 157.92 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం, అన్ని రాకపోకల మరియు అనుబంధ హక్కులతో సహా. |
| (రుణ ఖాతా నెం.) 23630000047241, వోప్పెల్లి సురేష్ (రుణగ్రహీత), వోప్పెల్లి సుజాత (సహ-రుణగ్రహీత), వోప్పెల్లి అలివేలు మంగ (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 6,39,780/- ఆరు లక్షల ముప్పై తొమ్మిది వేల ఏడు వందల ఎనభై రూపాయలు మాత్రమే 15-జూలై-26 నాటికి | ఏలూరు జిల్లా, పెదవేగి మండలం, ఏలూరు SRO పరిధిలోని న్యాయంపల్లి గ్రామం మరియు పంచాయతీ, డోర్ నం. 2-67 వద్ద ఉన్న R.S. నం. 38లో 96.5370 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం నిర్దిష్ట సరిహద్దుల మధ్య. |
| (రుణ ఖాతా నెం.) 23660000565345, పట్టపు చిన్నబాబు (రుణగ్రహీత), పట్టపు సలోమి (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 5,68,374/- ఐదు లక్షల అరవై ఎనిమిది వేల మూడు వందల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే 15-జూలై-26 నాటికి | ప్రకాశం జిల్లా - ఒంగోలు S.R. - కొత్తపట్నం మండలం - కొత్తపట్నం గ్రామ పంచాయతీ పరిధి - అల్లూరు కొత్తపట్నం (H/O), సర్వే నం. 1399/1 - నిర్దిష్ట సరిహద్దులు కలిగిన ఆస్తి. అన్ని రాకపోకల మరియు అనుబంధ వినియోగ హక్కులతో కూడిన, 1296 చదరపు అడుగులు లేదా 18 గడీలు లేదా 144 చదరపు గజాలు లేదా 120.384 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం. |
| (రుణ ఖాతా నెం.) 22660000624677, తన్నీరు మహేష్ బాబు (రుణగ్రహీత), తన్నీరు కళ్యాణి (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 8,27,259/- రూపాయలు ఎనిమిది లక్షల ఇరవై ఏడు వేల రెండు వందల యాభై తొమ్మిది మాత్రమే 15-జూలై-26 నాటికి | ప్రకాశం జిల్లా, సింగరాయకొండ సబ్-డివిజన్, కొండపి రెవెన్యూ మండలం, కొండపి గ్రామ పంచాయతీ పరిధిలోని కట్టవారిపాలెం ప్రాంతం, కొండపి గ్రామం, సర్వే నం. 756/1 ఉప-విభజన సర్వే నం. 756/1A. మొత్తం విస్తీర్ణం ఎక.0-13 సెంట్లు; డోర్ నం. 8-101A, అసెస్మెంట్ నం. 2243. దీని సరిహద్దుల మధ్య 104.86 చదరపు గజాలు లేదా 88.082 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం మరియు అందులో ఉన్న 336 చదరపు అడుగుల RCC భవనం అన్ని ఫిక్చర్లు మరియు అనుబంధ వినియోగ హక్కులతో సహా. |
| (రుణ ఖాతా నెం.) 21660000509686 & 23660000748522, దాసి పుష్పలీల (రుణగ్రహీత), దాసి జయ ప్రకాష్ కెన్నెడీ (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 8,00,135/- రూపాయలు ఎనిమిది లక్షల నూట ముప్పై ఐదు మాత్రమే 15-జూలై-26 నాటికి | విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కోదండ రామాలయం వీధి, హిల్ పోరంబోకు ప్రాంతంలో ఉన్న స్థిరాస్తి; దీని విస్తీర్ణం 47.75 చదరపు గజాలు లేదా 39.25 చదరపు మీటర్లు నివాస స్థలం మరియు అందులోని నిర్మాణాలు. దీని వివరాలు: N.T.S నం. 387/23P భాగం, డోర్ నం. 1-3/4-104 ప్రస్తుత డోర్ నం. 1-3/4-103, అసెస్మెంట్ నం. 1073002528, రెవెన్యూ వార్డ్ నం. 33. దీని సరిహద్దులు:- |
| (రుణ ఖాతా నెం.) 22660000340751, జి. అనసూయమ్మ (రుణగ్రహీత), ఎం. సుబ్బన్న గౌడు (సహ-రుణగ్రహీత) | 17-జూలై-26 రూ. 4,42,035/- నాలుగు లక్షల నలభై రెండు వేల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే 16-జూలై-26 నాటికి | చిత్తూరు జిల్లా, కుప్పం సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, వి.కోట (వెంకటగిరికోట) మండలం, కొంగటం గ్రామ పంచాయతీ, కొంగటం గ్రామం; కొంగటం గ్రామ కంఠం మెట్ట సర్వే నం. 9, అసెస్మెంట్ నం. 266 పరిధిలోని ఆస్తి. తూర్పు-పడమర దిశలో 47 అడుగులు లేదా 14.32 మీటర్లు మరియు ఉత్తర-దక్షిణ దిశలో 24 అడుగులు లేదా 7.01 మీటర్లు కొలతలు కలిగి, మొత్తం 1081 చదరపు అడుగులు లేదా 120.11 చదరపు గజాలు విస్తీర్ణం గల ఖాళీ స్థలం మరియు దానిపై నిర్మించిన ఇల్లు ప్రస్తుత డోర్ నం. 1-116. ఆస్తి పన్ను అసెస్మెంట్ నం. 266, విద్యుత్ సర్వీస్ నం. 51300723. ఈ ఆస్తిలో ఇల్లు మరియు దానిలోని అన్ని అమరికలు అలాగే 360 చదరపు అడుగుల విస్తీర్ణంతో RCC పైకప్పు కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ ఇల్లు ఉన్నాయి. |
| (రుణ ఖాతా నెం.) 22660001206937, ఎతాడి కమల్ బాబు (రుణగ్రహీత), ఎతాడి అనుష (సహ-రుణగ్రహీత), ఎతాడి షాలేమ్ రాజు (సహ-రుణగ్రహీత) | 17-జూలై-26 రూ. 5,78,679/- రూపాయలు ఐదు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఆరు వందల డెబ్బై తొమ్మిది మాత్రమే 16-జూలై-26 నాటికి | బాపట్ల జిల్లా, చీరాల సబ్-డివిజన్, చీరాల మున్సిపాలిటీ, పేరాల గ్రామం, సర్వే నం. 208/2B ప్రస్తుత మున్సిపల్ వార్డు నం. 26, డోర్ నం. 26-8-9, అసెస్మెంట్ నం. 1032012901, రామ్‌నగర్ ప్రాంతం. ఈ సరిహద్దుల మధ్య ఉన్న 284.91 చదరపు గజాల లేదా 238.19 చదరపు మీటర్ల స్థలంలో, అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో కూడిన 630 చదరపు అడుగుల RCC భవనం ఉంది. |
| (రుణ ఖాతా నెం.) 22660000751927, కుక్కల నారాయణ రెడ్డి (రుణగ్రహీత), కుక్కల హరి కృష్ణ (సహ-రుణగ్రహీత) | 17-జూలై-26 రూ. 3,77,348/- రూపాయలు మూడు లక్షల డెబ్బై ఏడు వేల మూడు వందల నలభై ఎనిమిది మాత్రమే 16-జూలై-26 నాటికి | బాపట్ల జిల్లా, బాపట్ల ఆర్‌డి., బాపట్ల అర్బన్, బాపట్ల గ్రామం పశ్చిమ బాపట్ల, సర్వే నం. 282/2C, అసెస్మెంట్ నం. 313. ఈ సరిహద్దుల మధ్య ఉన్న 0-05 సెంట్లు లేదా 242 చదరపు గజాలు లేదా 203.28 చదరపు మీటర్లు విస్తీర్ణంలో ఉన్న స్థలం మరియు దానిపై ఉన్న నిర్మాణాలు; ఇందులో అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో కూడిన 435 చదరపు అడుగుల ACC/ఇనుప రేకుల ఇల్లు మరియు 35 చదరపు అడుగుల ACC బాత్రూమ్ ఉన్నాయి. |
| (రుణ ఖాతా నెం.) 22630000067674, మంచాల శ్రీనివాసు (రుణగ్రహీత), మంచాల లలిత (సహ-రుణగ్రహీత) | 17-జూలై-26 రూ. 9,22,381/- తొమ్మిది లక్షల ఇరవై రెండు వేల మూడు వందల ఎనభై ఒక రూపాయలు మాత్రమే 16-జూలై-26 నాటికి | తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, రాజమండ్రి మున్సిపల్ 8వ వార్డు, కోటిలింగాల పేట, 13వ ప్రాంతం, T.S. నం. 43లో ఉన్న 274.7 చదరపు గజాల స్థలం మరియు అందులోని డోర్ నం. 13-15-60/2 గల పెంకుటి ఇల్లు, A.C.C. షీట్ల షెడ్ మరియు ఉత్తర వైపున ఉమ్మడి దారి; ఈ క్రింది సరిహద్దులు మరియు కొలతల పరిధిలో ఉన్న ఆస్తి. పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య, పైన చెప్పిన రెండు అంశాలను కలిపి ఒకే ఆస్తిగా పరిగణించగా, అందులో ఉన్న 37.65 చదరపు గజాల లేదా 31.48 చదరపు మీటర్ల స్థలం, తలుపులు, కిటికీలు, అల్మారాలు, సీలింగ్, A.C.C. షెడ్ మొదలైన నిర్మాణాలు మరియు విద్యుత్ సర్వీస్ కనెక్షన్; అలాగే 12.55 చదరపు గజాల లేదా 10.49 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 1/3 వంతు ఉమ్మడి హక్కు మొత్తం విస్తీర్ణం 56.55 చదరపు గజాలు మరియు అన్ని సాధారణ అనుభోగపు హక్కులు కలిగి ఉంటుంది. |
| (రుణ ఖాతా నెం.) 23660000975503 & 22660000264963, మదక నాగరాజ (రుణగ్రహీత), ఎం. లక్ష్మీ దేవి (సహ-రుణగ్రహీత), మదక వెంకటరమణ (సహ-రుణగ్రహీత) | 17-జూలై-26 రూ. 10,56,853/- పది లక్షల యాభై ఆరు వేల ఎనిమిది వందల యాభై మూడు రూపాయలు మాత్రమే 16-జూలై-26 నాటికి | స్థిరాస్తి: చిత్తూరు జిల్లా, మదనపల్లె సబ్-డిస్ట్రిక్ట్, మదనపల్లె మున్సిపల్ పరిధి, బండమీద కమ్మపల్లి గ్రామం, సర్కార్ మెట్ట భూమి, సర్వే నం. 30-4, 2వ వార్డు, రామిరెడ్డి లేఅవుట్ నుండి రాజా నగర్ ఎక్స్‌టెన్షన్ ప్రాంతం. భవన అసెస్మెంట్ నం. 3549, ఇంటి నం. Li-250-B-15 కలిగిన స్థలం మరియు దానిపై నిర్మించిన భవనం. స్థలం కొలతలు: తూర్పు-పడమర 39 1/4 అడుగులు లేదా 11.98 మీటర్లు, ఉత్తర-దక్షిణం 27 అడుగులు లేదా 8.23 మీటర్లు; మొత్తం విస్తీర్ణం 117 3/4 చదరపు గజాలు. ఆ స్థలంలో నిర్మించిన నిర్మాణాలు: RCC గ్రౌండ్ ఫ్లోర్ 38 3/4 × 10 = 387 1/2 చ.అడుగులు - గమనిక: అసలు వివరాలలో కొలతలో స్పష్టత లోపం ఉన్నప్పటికీ, కానీ మొత్తం విస్తీర్ణం 1335.25 చ.అడుగులుగా పేర్కొనబడింది, మరొక RCC గ్రౌండ్ ఫ్లోర్ భాగం 35 3/4 x 13 = 464 3/4 చ.అడుగులు మరియు RCC మొదటి అంతస్తు 21 x 23 = 483 చ.అడుగులు; మొత్తం భవన విస్తీర్ణం 1335.25 చదరపు అడుగులు. భవనంలో అమర్చిన తలుపులు, చట్రాలు, వెంటిలేషన్లు, అల్మారాలు, విద్యుత్ పరికరాలు, విద్యుత్ మీటర్ నం. 3794, మరుగుదొడ్డి, స్నానపు గది, కుళాయి మొదలైనవి మరియు అన్ని ఫిక్చర్లు/ఫిట్టింగ్‌లు ఇందులో ఉన్నాయి. ప్రస్తుత ఇంటి నం. 2-250-B-15, అసెస్మెంట్ నం. 1009003054. |
| (రుణ ఖాతా నెం.) 23660002290867 & 24660002199637, మచా భాస్కర్ రావు (రుణగ్రహీత), మచా సుధారాణి (సహ-రుణగ్రహీత), మచా వెంకట్రావు (సహ-రుణగ్రహీత) | 21-జూలై-26 రూ. 11,65,659/- పదకొండు లక్షల అరవై ఐదు వేల ఆరు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే 21-జూలై-26 నాటికి | పశ్చిమ గోదావరి జిల్లా, గణపవరం సబ్-డివిజన్, నిడమర్రు మండలం, పెదనింద్రకోలను గ్రామానికి చెందిన మాచా వెంకట్రావు గారి RCC భవనంతో సరిహద్దులు కలిగి ఉంది. పెదనింద్రకోలను గ్రామం R.S. నం. 332/1లో, ఇంటి నం. 1-127 కలిగిన 244 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న RCC భవనం. |
| (రుణ ఖాతా నెం.) 24660001659630, తొండేపు వి.వి.యు.సి. శేఖర రావు (రుణగ్రహీత), తొండేపు దుర్గా భవాని (సహ-రుణగ్రహీత) | 21-జూలై-26 రూ. 11,42,436/- పదకొండు లక్షల నలభై రెండు వేల నాలుగు వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే 21-జూలై-26 నాటికి | కృష్ణా జిల్లా, పామర్రు సబ్-రిజిస్ట్రీ, పెదపారుపూడి మండలం, యలమర్రు గ్రామ పంచాయతీ పరిధిలోని యలమర్రు గ్రామంలో, R.S. నం. 132/4లో, ఇంటి నం. 6-68 కలిగి, 73.0 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తి దీని సరిహద్దులు... |
| (రుణ ఖాతా నెం.) 23630000094231, గజ రాజ్య లక్ష్మి (రుణగ్రహీత), గజ సుబ్బారెడ్డి (సహ-రుణగ్రహీత) | 21-జూలై-26 రూ. 9,69,302/- తొమ్మిది లక్షల అరవై తొమ్మిది వేల మూడు వందల రెండు రూపాయలు మాత్రమే 21-జూలై-26 నాటికి | డోన్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా; కర్నూలు జిల్లా, వెల్దుర్తి మండలం, కలుగోట్ల గ్రామ పంచాయతీ, కృష్ణపురం గ్రామం, సర్వే నం. 128లో అసెస్మెంట్ నం. 140, ఇంటి నం. 8-36 కలిగి, 41.55 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తి. కింది వివరాలను కలిగి ఉంది: విస్తీర్ణం; H.No 8-36, In అసెస్మెంట్ నెం 140 సర్వే నెం. 128 కృష్ణాపురం గ్రామం, కలుగోట్ల గ్రామపంచాయతీ, కర్నూలు జిల్లా, వెల్దుర్తి మండలంలో 41.55 చదరపు గజాలు. డోన్ SRO అండ్ కర్నూల్ ఆర్.ఓ. ఏరియా గ్రౌండ్ ఫ్లోర్: 374 చదరపు అడుగులు మరియు మొదటి అంతస్తు 374 చదరపు అడుగులు |
| (రుణ ఖాతా నెం.) 24660001857017 & 23660001892362, కవేటగారి శంకర్ (రుణగ్రహీత), కవేటగారి మరియమ్మ (సహ-రుణగ్రహీత) | 21-జూలై-26 రూ. 7,12,646/- రూ. ఏడు లక్షల పన్నెండు వేల ఆరు వందల నలభై ఆరు మాత్రమే 21-జూలై-26 నాటికి | డాక్యుమెంట్ ప్రకారం ఇంటి ఆస్తి, గ్రౌండ్ ఫ్లోర్ & ఫస్ట్ ఫ్లోర్-సర్వే నం.279/3, ఇ. నెం: 3-209/1, వీపనగండ్ల గ్రామం, మిద్దూరు మండలం, నంద్యాల జిల్లా నందికొట్కూరు సబ్ డివిజన్, నంద్యాల (జిల్లా), నందికొట్కూరు సబ్ డివిజన్, నంద్యాల, నంద్యాలలో, నంద్యాల, నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా. AP-518422. నందికొట్కూర్ సబ్-రిజిస్ట్రేషన్, నంద్యాయి రిజిస్ట్రేషన్ జిల్లా,., కింది వివరాలను కలిగి ఉంది: డాక్యుమెంట్ ప్రకారం గ్రౌండ్ ఫ్లోర్ & మొదటి అంతస్తు, సర్వే నెం.279/3, నెం: 3-209/1, వీపనగండ్ల గ్రామం, మిద్దూరు మండలం, నంద్యాల సబ్-రిజిస్ట్రేషన్, నంద్యాల జిల్లా, నంద్యాల సబ్-రిజిస్ట్రేషన్ నందికొట్కూరు సబ్ డివిజన్, నంద్యాల (జిల్లా), నందికొట్కూరు, సబ్-రిజిస్ట్రేషన్, నంద్యె రిజిస్ట్రేషన్ జిల్లా. AP-518422. మొత్తం విస్తీర్ణం 242.0 చదరపు గజాలు ఇంటి ఆస్తి. గ్రౌండ్ ఫ్లోర్ కొలతలు: తూర్పు వైపు 66'0, పడమర వైపు 66'0, ఉత్తర వైపు 33'0, దక్షిణ వైపు 33'0. మొత్తం విస్తీర్ణం 242.0 చదరపు గజాలు; ప్లాట్ విస్తీర్ణం 312 చదరపు అడుగులు RCC నిర్మాణం. |
| (రుణ ఖాతా నెం.) 24630000075245, నల్లూరి లక్ష్మి (రుణగ్రహీత), నల్లూరి ఆంజనేయులు (సహ-రుణగ్రహీత) | 21-జూలై-26 రూ. 4,39,505/- నాలుగు లక్షల ముప్పై తొమ్మిది వేల ఐదు వందల ఐదు రూపాయలు మాత్రమే 21-జూలై-26 నాటికి | కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం, భావదేవరపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని భావదేవరపల్లి గ్రామం, సర్వే నం. 224-13, ఇంటి నం. 1-149 వద్ద ఉన్న 145-00 చదరపు గజాల విస్తీర్ణంలోని ఇంటి స్థలం అందులో 300 చదరపు అడుగుల విస్తీర్ణంలో RCC నిర్మాణం ఉంది. మొత్తం 1305 చదరపు అడుగుల విస్తీర్ణం మరియు అందులో ప్రస్తుతం ఉన్న లేదా భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా. |
| (రుణ ఖాతా నెం.) 25660000582499, పాస్తుల నరసింహస్వామి (రుణగ్రహీత), పాస్తుల సత్యవతి (సహ-రుణగ్రహీత) | 21-జూలై-26 రూ. 8,39,005/- రూపాయలు ఎనిమిది లక్షల ముప్పై తొమ్మిది వేల ఐదు మాత్రమే 21-జూలై-26 నాటికి | R.S. నం. 595లో ఉన్న మొత్తం విస్తీర్ణంలో పడమర వైపున 0-13 ఎకరాల నుండి, ఉత్తర వైపున రోడ్డు కోసం 1 సెంట్ వదిలి, తూర్పు వైపున 0-14 ఎకరాల నుండి మరియు మధ్యలో 10-65 ఎకరాల నుండి కలిపి ఉన్న 314.6 చదరపు గజాల స్థలంలో, సంబంధిత వ్యక్తులకు చెందిన 2/3 వంతు అవిభక్త ఉమ్మడి హక్కు అంటే 209.73 చదరపు గజాలు మరియు 1/3 వంతు అవిభక్త ఉమ్మడి హక్కు అంటే 104.86 చదరపు గజాలు. |
| (రుణ ఖాతా నెం.) 23630000106301, దార్ల కొండలు (రుణగ్రహీత), దార్ల పెద్ద మరియమ్మ (సహ-రుణగ్రహీత) | 09-జూలై-26 రూ. 4,82,258/- రూపాయలు నాలుగు లక్షల ఎనభై రెండు వేల రెండు వందల యాభై ఎనిమిది మాత్రమే 08-జూలై-26 నాటికి | ప్రకాశం జిల్లా, ఒంగోలు రెవెన్యూ డివిజన్, దర్శి సబ్-డివిజన్, దొనకొండ మండలం - రుద్రసముద్రం గ్రామ పంచాయతీ పరిధి, రుద్రసముద్రం గ్రామం సర్వే నం. 153/11 - ప్రస్తుతం రుద్రసముద్రం గ్రామంలోని నివాస స్థలం విస్తీర్ణం: 0-01 1/2 సెంట్లు లేదా 72 చదరపు గజాలు - ఇందులో డోర్ నం. 3-60, అసెస్మెంట్ నం. 678 కలిగిన RCC ఇల్లు మరియు స్థలం ఉన్నాయి. ఈ సరిహద్దుల మధ్య 0-01 1/2 సెంట్లు లేదా 72 చదరపు గజాల స్థలం, అందులో 172 చదరపు అడుగుల RCC భవనం, అన్ని ఫిక్చర్లు మరియు ఈజ్‌మెంట్ హక్కులతో సహా. |
| (రుణ ఖాతా నెం.) 23660000438015 & 21660000818964, ఎస్. ప్రసాద్ (రుణగ్రహీత), ఎస్. పుష్ప (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 3,09,475/- రూపాయలు మూడు లక్షల తొమ్మిది వేల నాలుగు వందల డెబ్బై ఐదు మాత్రమే 15-జూలై-26 నాటికి | చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కుప్పం సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, శాంతిపురం మండలం, మఠం గ్రామ పంచాయతీ, మఠం సంతంపల్లి గ్రామం, మెట్ట భూమి సర్వే నం. 8/1C1 మొత్తం విస్తీర్ణం 0.34 సెంట్లు, ఇందులో తూర్పు-పడమర 40 అడుగులు లేదా 12.19 మీటర్లు మరియు ఉత్తర-దక్షిణం 40 అడుగులు లేదా 12.19 మీటర్లు కొలతలు కలిగి, మొత్తం 1600 చదరపు అడుగులు లేదా 177.77 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం; మరియు అందులో నిర్మించిన భవనం ప్రస్తుతం డోర్ నం. 3-3-A-50, మఠం గ్రామ పంచాయతీ ఆస్తి పన్ను అసెస్మెంట్ నం. 247, విద్యుత్ సర్వీస్ నం. 00781 మరియు ఆ ఇంటికి సంబంధించిన అన్ని ఫిక్చర్లు మరియు అమరికలు. ఇంటి కొలతలు: తూర్పు-పడమర 31.55 అడుగులు, ఉత్తరం-దక్షిణం 27.5 అడుగులు, మొత్తం వైశాల్యం 866.25 చదరపు అడుగులు R.C.C భవనం. |
| (రుణ ఖాతా నెం.) 25660000850645, బైముతక వెంకటేష్ (రుణగ్రహీత), బైముతక తిరుపతమ్మ (సహ-రుణగ్రహీత) | 21-జూలై-26 రూ. 9,15,223/- రూపాయలు తొమ్మిది లక్షల పదిహేను వేల రెండు వందల ఇరవై మూడు మాత్రమే 21-జూలై-26 నాటికి | 61.5 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలం మరియు దానిపై ఉన్న నిర్మాణాలు D.No. 37-80-1, అసెస్మెంట్ నం. 1187014340; ఇంటి పన్ను రసీదు ప్రకారం D.No. 1-37-80-1, అసెస్మెంట్ నం. 1187014340). ఇది NTR జిల్లా, కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొండపల్లి గ్రామం, R.S.No. 448/1 లో ఉంది. |
| (రుణ ఖాతా నెం.) 24630000044284, ఎ. చిన్న మాధవ స్వామి (రుణగ్రహీత), మారెడ్డి కవిత (సహ-రుణగ్రహీత) | 09-జూలై-26 రూ. 8,87,250/- రూపాయలు ఎనిమిది లక్షల ఎనభై ఏడు వేల రెండు వందల యాభై మాత్రమే 08-జూలై-26 నాటికి | స్థిరాస్తి - ఇంటి నం. 2-26 (అసెస్మెంట్ నం. 353), విస్తీర్ణం 175.00 చదరపు గజాలు, సర్వే నం. 438 పైకి (Sy.No. 438 Paiki), తడకనపల్లె గ్రామం, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా SRO కల్లూరు మరియు RO కర్నూలు పరిధి. కొలతలు: తూర్పు-పడమర 45 అడుగులు మరియు ఉత్తరం-దక్షిణం 35 అడుగులు. మొత్తం వైశాల్యం 1575 చదరపు అడుగులు, దీనిపై ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా. |

తేది : 02.09.2026
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్

అధీకృత అధికారి
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్.

వార్త

అతిగా జాగ్రత్తపడడం దౌర్భాగ్యుని లక్షణమైతే, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం అవివేకి లక్షణం.

న- సెసిల్

# భారత్ ఓ వికసిత మంత్రం!

ఎనిమిది దశాబ్దాల క్రితం మౌలిక వనరులున్నా అభివృద్ధికి నోచని భారతదేశం మిశ్రమ ఆర్థిక వ్యవస్థతో వడివడిగా అడుగులు వేసుకుంటూ తాజాగా ప్రపంచ దేశాలకు అభివృద్ధి మంత్రాన్ని అందిస్తోంది. భారత్ అభివృద్ధి నమూనా ప్రపంచానికే ఆదర్శంగా నిలిచి గెలిచిందని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా నిర్వచించడం విశేషం. భారత్ సాధించిన అనుభవాలను క్రోడీకరించుకుని ప్రపంచంలోని ఇతర దేశాలు కూడా అభివృద్ధిలో ముందడుగు వేయగలిగే స్థాయికి చేరుకుంటాయని ఆయన విశ్లేషిస్తున్నారు. భారత్ 2047 నాటికి వికసిత్ భారత్‌గా ఎదగాలన్న లక్ష్యంతో ముందుకు కదలడాన్ని ఆయన ప్రశంసించారు. ఇటీవలనే అమెరికా అధ్యక్ష భవనం 'వైట్‌హౌస్' కూడా భారత్ ఆర్థిక వ్యవస్థ గణనీయమైన జిడిపి వృద్ధి 7.8 శాతంతో దూసుకువెళ్తున్న విషయంపై స్పందించింది. భారత్‌లో అత్యధిక పెట్టుబడులు పెట్టేందుకు అమెరికా కంపెనీలు ఉవ్విళ్లూరడానికి కారణం ఇదేనన్న విషయం చెప్పకనే చెప్తోంది. భారత్ ఆర్థిక వ్యవస్థ అత్యంత క్రియాశీలకంగా దృఢంగా స్థితిస్థాపకతతో ఉందని వైట్‌హౌస్ సీనియర్ డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ కుష్‌దేశాయ్ వ్యాఖ్యానించారు. చైనాలో కన్నా అమెరికా పెట్టుబడులు భారత్‌నే ఆకర్షించాయని గణాంకాలు చెబుతున్నాయి. నార్త్ కరోలినాలో జరిగిన జి20 ఆర్థికమంత్రుల సమావేశం సందర్భంగా పలు వార్తా సంస్థలతో ఆయన ఈ విషయాలను స్పష్టం చేశారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ మరింతగా వెలుగొందగలదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్నట్లు వివరిస్తున్నారు. అమెరికాలో భారత్ పెట్టుబడులకు ఆహ్వానించడం, అదే సమయంలో భారత్‌లో అమెరికా పెట్టుబడులను పెట్టడం అన్న రెండు సందర్భాలుభారత్‌కు ప్రోత్సాహకరమే. అందుకే ప్రపంచంలో ప్రధానంగా పశ్చిమాసియా యుద్ధ సంక్షోభంలోనూ భారత్ ఆర్థిక ప్రయాణానికి ఎటువంటి ఆటంకం ఏర్పడలేదు. అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక వృద్ధి మాత్రమే కాదు, సాంకేతికతను ప్రజల్లోకి బలంగా నాటుకునేటట్లు చేయడం ద్వారా పెట్టుబడులను ఆకర్షించుకోవాలని, ఉద్యోగ ఉపాధులకు బాటలు వేయడంలోనే భారత్ ఇతర దేశాలకు పెద్దగా నమ్మకం కలిగించింది. సామాన్యుడి జీవన ప్రమాణం పెంచడంలో కూడా భారత్ సమాంతర వృద్ధి సాధించింది. ఇవన్నీ ఇతర దేశాలు పరిగణనలోకి తీసుకున్న అంశాలు. ఈ విషయాలన్నిటిపై ప్రపంచ బ్యాంకు బాగా విశ్లేషించుకుని వ్యాఖ్యానించడం భారత్‌కు ఓ విధంగా చెప్పాలంటే ప్రశంసలే. ఎవరిమీద ఎవరికి ఎలాంటి అభిప్రాయాలున్నా కళ్లెదుట కాంక్షించే అభివృద్ధిని కాదనలేరు. భారత డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రపంచ బ్యాంకు తరపున బాగా ప్రశంసలు అందుకుంది. ఆధార్ నుంచి బ్యాంకు ఖాతాల వరకు రూపొందించిన డిజిటల్ వ్యవస్థ రూపురేఖలను ఇతర దేశాలు కూడా అందిపుచ్చుకుంటున్నాయి. వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగంలో భారత్ ముందడుగు వేసిందన్న విషయాన్ని ఇటీవల తాను ఉత్తరప్రదేశ్‌లోనూ పర్యటిస్తున్న సమయంలో చిన్నసన్నకారు రైతులకు వ్యవసాయఇన్‌పుట్స్ అందించేందుకు సహకార సంఘాలు, గూగుల్, ప్రపంచ బ్యాంకు రూపొందించుకున్న విధానం ఎంతో బేషుగ్గా ఉందని అభినందించారు. ప్రపంచ బ్యాంకు తాజా గణాంకాల మేరకు 2025లో భారత్ జిడిపి అభివృద్ధి 7.6 శాతంగా నమోదైంది. అదే సమయంలో జిడిపి వృద్ధి 3.96 ట్రిలియన డాలర్లకు చేరింది. వికసిత్ భారత్ లక్ష్యసాధనలో తమ భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు ప్రపంచ బ్యాంకు భరోసానిచ్చింది. వచ్చే ఐదేళ్లపాటు సాలీనా 8–10 బిలియన్ డాలర్లమేర ఆర్థిక సహాయం అందించేప్రణాళికకు లోబడి ఉంది. ప్రపంచ బ్యాంకు ఆర్థికవ్యూహంలో ప్రైవేట్ రంగంలో కూడా ఉద్యోగావకాశాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రయత్నం. అందుకు అనుకూలమైన కార్యక్రమాల రూపకల్పనలో భారత్ చోదకశక్తిగా పనిచేస్తోంది. ప్రతి భారతీయుడి జీవన ప్రమాణాల్లోనూ జీవన వృద్ధిలో కనిపించదగిన మార్పు, ఆశించిన ఆకాంక్షల తీరులో గ్రామీణ రైతాంగ ఆదాయ పెంపులో, మహిళా పారిశ్రామికవేత్తల రాణింపు వంటి అంశాల్లో భారతీయ సామర్థ్యానికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు లభిస్తోంది. వికసిత్ భారత వృద్ధికి, ప్రపంచబ్యాంకు భాగస్వామ్య ప్రణాళికకు తగిన సారూప్యత కనపడుతోంది. వ్యవసాయంలో సాంకేతికతను చొప్పించడం ద్వారా సహకార రంగంలో ఉద్యోగ సృష్టికి మార్గం చూపవచ్చునని బంగా అంచనా. 'జెన్‌జీ'కి ఉద్యోగాల కల్పనకు దారి చూపకపోతే యువత అసంతృప్తి చెలరేగుతుంది. కనుక ప్రపంచబ్యాంకు ప్రణాళికల్లో కూడా ఉద్యోగసృష్టి జరిగేఅంశాలపైనే దృష్టి సారిస్తున్నారు. భారత్ నమూనాను ప్రపంచ దేశాలకు మార్గదర్శకత్వం అయ్యే తరుణంలో ఇతర దేశాలు సులభంగా గ్రహించగల విధానాలను కలిగిఉండాలి. నిరంతర సంస్కరణలే భారత్ నమూ నాకు పునాది. ప్రస్తుతం ఆఫ్రికా,లాటిన్ అమెరికా దేశాలకు భారత్ నమూనా ప్రధాన ఆకర్షణగాఉంది. భారత్ అభివృద్ధిలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కీలకపాత్ర పోషించిందని ప్రపంచబ్యాంకు నమ్ముతోంది. అందువల్లనే మిగతా దేశాలు కూడా అటువైపుగా దారితీయగల అవకాశాలను అంచనా వేస్తోంది. ఆధార్ వ్యవస్థ ద్వారా కోట్లాది మంది పౌరులను బ్యాంకింగ్ వ్యవస్థకు అనుసంధించడం ఆర్థిక సమ్మిళితానికి మంచి ఉదాహరణ. ప్రపంచ ఆర్థిక ఒడిదొడు కుల్లోనూ భారత్ 7 నుండి 8శాతం వృద్ధి రేటును సాధించడం విశేషమని ప్రపంచబ్యాంకు ప్రకటించింది. ప్రాథమిక ఆరోగ్యసేవలు, విలువ ఆధారిత తయారీ రంగాల్లో ఉన్న ఉద్యోగ సామర్థ్యాన్ని పెంచుకోవడం ద్వారా మరింత ఆర్థిక వృద్ధి జతకూడగలదు.సాంకేతిక వినియోగంతో వ్యవసాయం లో అద్భుత ఫలాలు సాధించవచ్చునని ఆ దిశగా ఇతర దేశాలు భారత్ మార్గదర్శకత్వ స్ఫూర్తిని తీసుకోవాల్సి ఉంటుంది.

మనకున్న దురభిప్రాయాన్ని పట్టుకొని వ్రేళ్లాడేకంటే దాన్ని మార్చుకోవడమే మంచిది.



సోక్రటీస్

సద్వచనాలు విని ప్రయోజనం లేదు. వాటిని నిత్య జీవితంలో ఎంతవరకు ఆచరణలోకి తెస్తున్నామన్నదే ముఖ్యం.



స్వామి వివేకానంద

# ప్రజావాక్కు



### దొంగబాబాల ఆటకట్టించాలి

రౌతు మెత్తనైతే గుర్రం మూడు కాళ్లతో నడుస్తుందట.పిల్లి గుడ్డిదయితే ఎలుక ఏదో చూపిందట.అలాగ ఉంది దేశంలో రాష్ట్రంలో పాలకుల పరిస్థితి.నెహ్రూ కాలంలో బాబా అనేవాడు ఎక్కడ కనిపించేవాడు కాదు. కనిపిస్తే తంతారని భయం.ఇందిరాగాంధీ కాలంలో సగం నుండి బాబాలు బయలు దేరారు. మోడీ కాలంలో నేరుగా పార్లమెంటు భవనాన్ని ప్రారంభం చేసే స్థాయికి ఎదిగారు. మోడీనే నేరుగా కోయంబత్తూరు దగ్గర జగ్గీ వాసుదేవ్ బాబా ఆశ్రమాన్ని ప్రారంభించాడు. హత్యలు అత్యాచారాలు చేసిన డేరా బాబాకు 20 ఏళ్ల శిక్షపడితే 17 సార్లు పెరోల్ బెయిల్ వచ్చింది. ఇలాంటి వారిని జైల్లలో పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ప్రజలు ఇంకా మోసపోకముందే ప్రభుత్వం కళ్లుతెరవాలి.ఇప్పటికైన ప్రజలు ఇంకా మోసపోకుండాప్రభుత్వం ఇలాంటి దొంగల పని పట్టాలి.

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశంజిల్లా

### ఎల్‌నినో కారణంగా పోయిన పంటలెన్నో?

పసిఫిక్ మహాసముద్రం తూర్పు, మధ్య భూ మధ్య రేఖ ప్రాంతంలో సముద్రఉపరితల ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగడాన్ని ఎల్‌నినో అంటారు. దీనివల్ల గాలి వీచే దిశలు మారిపోయి ప్రపంచ వ్యాప్తంగా వాతావరణంలో తీవ్రఅవాంతరాలు ఏర్పడతాయి.కొన్నిప్రాంతాలలో కరవు తాండవిస్తే, మరికొన్నిచోట్ల భారీ వర్షాలు కురుస్తాయి. ఎల్‌నినో ప్రభావం భారతదేశంలో వర్షపాతానికి కీలకమైన నైరుతి రుతుపవనాలపై ఎక్కువగాఆధారపడి ఉండటం వలన ఆప్రభావంతో నైరుతి రుతుపవనాలు బలహీన పడటం కారణంగా కరవు పరిస్థితులు ఏర్పడి పంటలకు భారీ నష్టం వాటిల్లింది.

- డా.దన్నాన అప్పలనాయుడు,విజయనగరం

### ఆడవారిని గౌరవిద్దాం

ఆడపిల్లలను మన సోదరీమణులుగా భావించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఎక్కడైనా మహిళలను గౌరవంగా చూడాలి,వారికి అవసరమైనప్పుడు అండగా నిలిచి రక్షణగాఉండాలి. చిన్నప్పటినుంచే పిల్లలకు ఆడపిల్లలను, మహిళలను గౌరవించడం, వారితో మర్యాదగా, బాధ్యతగా మెలగడం తల్లిదండ్రులు నేర్పించాలి. ప్రతి తల్లిలో అమ్మను,ప్రతి సోదరిలో ఆత్మీయతను చూడగలిగే మంచి సంస్కారాన్ని పిల్లల్లో పెంపొందించాలి. స్త్రీకి ఇచ్చే గౌరవమే మన వ్యక్తిత్వానికి నిజమైన గుర్తింపు.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### విద్యార్థులే నిర్వాసితులు

విశాఖపట్నం, మారికవలసలో ఆంధ్రప్రదేశ్ గిరిజన బాలుర గురుకుల పాఠశాల 2004సంవత్సరం నుండి విజయవంతంగా నడుస్తోంది. ఏటేటా పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు నమోదు చేస్తోంది. అక్కడ చదువుకున్న విద్యార్థులు మంచి సంఖ్యలోనే ఉన్నత విద్యా సంస్థల్లో అవకాశాలు పొందారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో చక్కగా నడపబడుతూ ఉత్తరాంధ్రలోని గిరిజన బాలురకునాణ్యమైన విద్యనందిస్తూ పేరొందిన విద్యాలయం ఇది. ఈ విద్యాలయాన్ని ఉన్న ఫలంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా మార్చేయాలన్నది ప్రభుత్వ నిర్ణయం. అంటే ఇక్కడి విద్యార్థుల్ని ఖాళీ చేసి 600 మంది ఇంటర్మీడియట్ గిరిజన బాలబాలికలకు నీట్,ఐఐటీపరీక్షలకు ప్రైవేటు కోచింగ్ కూడా ఇప్పించి సిద్ధంచేస్తారట.కోచింగ్ ఉద్దేశ్యం మంచిదే.కానీ అందుకోసం విద్యాసంవత్సరం మొదలై మూడు మాసాల తర్వాత,కుదురుకొని చదువులో ఉన్నవారిని ఉన్నఫలంగాఖాళీ చేయించికొత్త కోచింగ్ సెంటర్ మొదలు పెట్టడమే బాగాలేదు.

- డా.డి.వి.జి.శంకర రావు, విజయనగరం

### విపత్తులను ముందుగానే అంచనా వేయాలి

ఒకే దేశంలో, ఒకే సమయంలో ఒక ప్రాంతం చుక్క నీటి కోసం ఎదురుచూస్తుంటే మరో ప్రాంతం వరద నీటిలో మునిగిపోవడం భారత భౌగోళిక వైవిధ్యానికి విషాదకరమైన ప్రతిబింబం. మరింత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఇదే విరుద్ధ దృశ్యం ఒక్కోసారి ఒకేరాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో కనిపిస్తుంది. ప్రకృతి వైవిధ్యం సహజమే అయినా, ప్రజల కష్టాలు మాత్రం ప్రతి ఏటా పునరావృతం కావడం సహజం కాదు. వర్షం తక్కువైతే కరువు, ఎక్కువైతే వరద అన్నట్టుగా పరిస్థితి మారింది. నగరాల్లోఅయితే సాధారణ వర్షానికే రహదారులు కాలువలుగా మారుతున్నాయి. ప్రతి ఏడాది ఉపశమన చర్యల కోసం ఎదురుచూసే దేశం నుంచి, విపత్తులను ముందుగానే అంచనా వేసి వాటి ప్రభావాన్ని తగ్గించే దేశంగా భారత్ మారాల్సిన సమయం వచ్చింది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పురాతన సాంప్రదాయాలు పాటించాలి

గ్రామాలలో జరిగే బోనాల పండుగలు భక్తి శ్రద్ధలతో అమ్మవారికిపూజలు నైవేద్యాలు సమర్పించాలి.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుజరగకుండా రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ సామరస్యబద్ధంగా వేడుకలు జరుపుకోవాలి. చిన్న పెద్దఅనే తేడా లేకుండా అందరిని గౌరవిస్తూ వేడుకలను జరుపుకోవాలి.సంప్రదాయాలను భవిష్యత్‌తరాలకు తెలపాలి.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్


మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# ఆస్పత్రుల్లో భద్రతకు భరోసా ఏది?

**ఆస్పత్రి అనుమతులు, పునరుద్ధరణలు, పరికరాల తనిఖీలు వంటి అంశాలను ఒక సమగ్ర డిజిటల్ వ్యవస్థతో అనుసంధానం చేస్తే జవాబుదారీతనం పెరుగుతుంది. ఆస్పత్రులు కూడా తమ భద్రతా ప్రమాణాలను ప్రజలకు పారదర్శకంగా తెలియజేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా, ఆరోగ్య సేవలను కేవలం వ్యాపార సేవగా చూడకూడదు. రోగిఆస్పత్రికి డబ్బు చెల్లించి చికిత్స కొనుగోలు చేస్తున్న వినియోగదారుడు మాత్రమే కాదు, అతని ప్రాణాన్ని ఆస్పత్రి తన బాధ్యతగా స్వీకరిస్తుంది. ఈ బాధ్యతకు భద్రతే పునాది. వైద్యం అందించే ప్రదేశంలోనే రోగి ప్రాణానికి ముప్పు ఏర్పడితే అది వైద్యవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. ఆరోగ్యమే మహాభాగ్యం అని చెప్పడం మాత్రమే సరిపోదు. ఆరోగ్య సేవలను అందించే సంస్థలు కూడా భద్రతే మొదటి ప్రాధాన్యం అనే సిద్ధాంతాన్ని ఆచరణలో చూపాలి.**

నందూరి రవిశంకర్

ఫ్లోరెన్స్ నైటింగేల్ చెప్పినట్లు, రోగికి హాని చేయకుండా ఉండటమే ఒక ఆస్పత్రికి ఉండాల్సిన ప్రాథమిక లక్షణం. వైద్యం కోసం ఆస్పత్రి గడప తొక్కిన వ్యక్తి అక్కడి నుంచి ఆరోగ్యంగా బయటకు వస్తాడనే నమ్మకంతోవస్తాడు. అయితే ఇటీవలి ఘటనలు ఆ నమ్మకాన్నే ప్రశ్నార్థకం చేస్తున్నాయి. అనారోగ్యంతో పోరాడుతున్న రోగులు, ముఖ్యంగా తమంతట తాము కదలలేని స్థితిలో ఉన్న శిశువులు, వృద్ధులు, అత్యవసర చికిత్స పొందుతున్న వారు ఆస్పత్రుల్లో అగ్ని ప్రమాదాలు, విద్యుత్ లోపాలు, పరికరాల పేలుళ్ల వంటి ఘటనలకు బలవుతున్న తీరు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మహారాష్ట్రలోని అమరావతి జిల్లా ఆస్పత్రిలో సోమవారం వేకువజామున నవజాత శిశు సంరక్షణ యూనిట్‌లో వెంటిలేటర్ పేలి ముగ్గురు నవజాత శిశువులు మృత్యువాతపడటం, మరో శిశువు ప్రాణాపాయస్థితిలో ఉండటం అత్యంత విషాదకరం. మూడు విభాగాల్లో ఉన్న ఆ యూనిట్‌లో 39 మంది శిశువులు చికిత్స పొందుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మిగిలిన శిశువులను సురక్షితంగా బయటకు తీసుకురావడం ఉపశమనకరమైన అంశమే అయినా, ముగ్గురు పసికందుల ప్రాణాలు తిరిగి రావు.వారి తల్లిదండ్రులకు మిగిలింది జీవితాంతం మానని గాయం మాత్రమే. ఇలాంటి ఘటనలను కేవలం ప్రమాదాలుగా పేర్కొని చేతులు దులుపుకోవడం సమంజసం కాదు. ప్రమా దం అనేది ఊహించని, నివారించలేని ఘటన అయితేనే ఆ పదానికి అర్థం ఉంటుంది. కానీ ముందస్తు జాగ్రత్తలతో, క్రమబద్ధమైన తనిఖీలతో, సక్రమమైన నిర్వహణతో నివారించగల ప్రమాదం జరిగితే దానిని కేవలం ప్రమాదంగా పరిగణించలేం. ముఖ్యంగా ఆస్పత్రుల విషయంలో ఈ ప్రశ్న మరింత తీవ్రంగా నిలుస్తుంది. నవజాత శిశు సంరక్షణ కేంద్రాల్లో చికిత్స పొందేవారు సాధారణ రోగులు కాదు. నెలలు నిండక ముందే పుట్టిన శిశువులు, తక్కువ బరువుతో జన్మించిన పిల్లలు, శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్నవారు, అత్యంత క్లిష్టమైన ఆరోగ్యపరిస్థితుల్లో ఉన్నవారే అక్కడ ఉంటారు. వారికి ప్రతి క్షణం వైద్య పరికరాల సహాయం అవసరం. అలాంటి ప్రాంతంలో విద్యుత్ వ్యవస్థ, వెంటిలేటర్లు, ఆక్సిజన్ సరఫరా, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు అన్నీ నిరంతరం పనిచేసే స్థితిలో ఉండాలి. ఏచిన్న లోపమైనా ప్రాణాంతకంగా మారే అవకాశం ఉంటుంది. అందుకే ఆస్పత్రుల్లో భద్రత అనేది అదనపు సౌకర్యం కాదు, అది చికిత్సలో అంతర్భాగం. వైద్యుడు ఎంత నైపుణ్యం కలిగి ఉన్నా, నర్సింగ్ సిబ్బంది ఎంత అప్రమత్తంగా ఉన్నా, ఆస్పత్రి భవనం, విద్యుత్ వ్యవస్థ, అగ్నిమాపక ఏర్పాట్లు, వైద్య పరికరాల నిర్వహణలో నిర్లక్ష్యం ఉంటే మొత్తం వైద్యవ్యవస్థే ప్రమాదంలో పడుతుంది. మన దేశంలో ఆస్పత్రుల నిర్వహణ, అగ్నిప్రమాదాల నివారణ, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణకు సంబంధించి పలు నిబంధనలు ఉన్నాయి. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌కు సంబంధించిన చట్టాలు, నేషనల్ బిల్డింగ్ కోడ్, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు, విద్యుత్ భద్రతా నియమాలు వంటి వ్యవస్థలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి.స్థానిక అగ్నిమాపక విభాగాల తనిఖీలు, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు, ఫైర్ అలారాలు,ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు వంటి



ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాల్సిందే. అయితే సమస్యనిబంధనలు లేకపోవడంలో మాత్రమే లేదు. నిబంధనలు అమలవుతున్నాయా? అన్నదే అసలు ప్రశ్న. చాలా సందర్భాల్లో భద్రతా ధృవపత్రాలు తీసుకోవడం ఒకసారి జరిగే అధికారిక ప్రక్రియగా మారిపోతోంది. ఆస్పత్రి ప్రారంభానికి ముందు తనిఖీజరిగినా, ఆతర్వాత పరికరాల నిర్వహణ ఎలాఉంది? విద్యుత్ వైర్ల పరిస్థితి ఏమిటి? ఫైర్ అలారంపనిచేస్తుందా? ఆక్సిజన్ లైన్లలో లీకేజీ ఉందా? వెంటిలేటర్లు, మానిటర్లు వంటి పరికరాలకు నిర్ణీత వ్యవధిలో సర్వీసింగ్ జరుగుతోందా? అత్యవసర పరిస్థితిలో రోగులను తరలించేందుకు సిబ్బందికి శిక్షణ ఉందా? వంటి ప్రశ్నలకు సమాధానాలు నిరంతరం పరిశీలించాలి. ముఖ్యంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పాత భవనాలు, అధిక రోగుల సంఖ్య, పరిమిత వనరులు, సిబ్బంది కొరత వంటి సమస్యలు ఉంటాయి. ప్రైవేటు ఆస్పత్రుల్లో మరో రకమైన సమస్యలు కనిపిస్తాయి. అధిక రద్దీ, వాణిజ్య ఒత్తిళ్లు, భవన సామర్థ్యానికి మించి సదుపాయాల ఏర్పాటు, నిర్వహణపై ఖర్చు తగ్గించే ప్రయత్నాలు వంటి అంశాలు భద్రతను ప్రభావితం చేసే అవకాశంఉంది. అందువల్ల ప్రభుత్వ, ప్రైవేటు అనే తేడా లేకుండా ప్రతి ఆస్పత్రికి ఒకే స్థాయి భద్రతా ప్రమాణాలు వర్తించాలి. ఆస్పత్రుల్లో జరిగే అగ్నిప్రమాదాలు ఈ సమస్య తీవ్రతను పదేపదే గుర్తు చేస్తున్నాయి. ఒక భవనంలో అగ్ని చెలరేగినప్పుడు సాధారణ కార్యాలయంలో ఉన్న వ్యక్తి పరుగెత్తి బయటకు రావచ్చు. కానీ ఐసీయూలోని రోగి, వెంటిలేటర్‌పై ఉన్న వ్యక్తి, ఆపరేషన్ థియేటర్‌లో ఉన్న రోగి లేదా ఇంక్యుబేటర్‌లో ఉన్న నవజాత శిశువు అలా చేయలేరు. వారి ప్రాణాలు పూర్తిగా ఆస్పత్రి వ్యవస్థపై ఆధారపడి ఉంటాయి. అందుకే ఆస్పత్రుల్లో భద్రతా ప్రమాణాలు ఇతర భవనాల కంటే మరింత కఠినంగా ఉండాలి. ఇంకో ముఖ్యమైన అంశం ఫైర్ ఆడిట్. ఫైర్ సేఫ్టీ పరికరాలు గోడలకు అమర్చినంత మాత్రాన భద్రత ఏర్పడదు. అవి పనిచేస్తున్నాయా లేదా అన్నది నిరంతరం పరీక్షించాలి. ఫైర్ డ్రిల్స్ నిర్వహించాలి. అత్యవసర నిష్క్రమణ మార్గాలు ఎలాంటి వస్తువులతోనూ మూసుకుపోకుండా చూడాలి. ఆస్పత్రి సిబ్బందికి అగ్నిప్రమా దం సంభవించినప్పుడు ఎవరు ఏ బాధ్యత తీసుకోవాలో ముందుగానే స్పష్టత ఉండాలి. ముఖ్యంగా ఎస్ఎన్‌సియు, ఎన్ఐసియు, ఐసియు ఆపరేషన్ థియేటర్, డయాలసిస్ కేంద్రాలు వంటి అత్యంత సున్నితమైన విభాగాలకు ప్రత్యేక భద్రతా ప్రోటోకాల్ ఉండాలి. వైద్య పరికరాల నిర్వహణ కూడా అంతే కీలకం. వెంటిలేటర్ వంటి ప్రాణాధార పరి కరాల్లో చిన్న సాంకేతిక లోపం కూడా తీవ్రమైన పరిణామా లకు దారితీయవచ్చు. పరికరాల కొనుగోలు సమయంలో నాణ్యతను పరిశీలించడంతో పాటు, వాటి కాలానుగుణ నిర్వహణ, సర్వీసింగ్, ఎలక్ట్రికల్ సేఫ్టీ టెస్టులు, తయారీదా రుల మార్గదర్శకాల అమలు వంటి అంశాలను కచ్చితంగా పర్యవేక్షించాలి. పరికరం పనిచేస్తోంది కాబట్టిసురక్షితంగానే ఉందని భావించడం ప్రమాదకరం. అయితే ప్రతి విషాదం తర్వాత విచారణ కమిటీ వేయడం, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించడం మాత్రమే పరిష్కారం కాదు. విషాదం జరగకముందే వ్యవస్థ మేల్కొనాలి. ఒక ఆస్పత్రిలో ప్రమాదం జరిగిన తర్వాత మాత్రమే తనిఖీలు చేయడం కంటే, దేశవ్యాప్తంగా ఆస్పత్రుల భద్రతపై నిరంతర ఆడిట్ వ్యవస్థను ఏర్పాటు చేయడం అవసరం. తనిఖీలను ముందస్తు సమాచారం లేకుండా నిర్వహించాలి. లోపాలు గుర్తిస్తే వాటిని సరిదిద్దేందుకు నిర్దిష్ట గడువు ఇవ్వాలి. తీవ్రమైన భద్రతా లోపాలున్న ఆస్పత్రులపై కఠినచర్యలు తీసుకోవాలి. అదే సమయంలో ఆస్పత్రులభద్రతను కేవలంయాజమాన్యాల బాధ్యతగా చూడటం కూడా సరైందికాదు. రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, అగ్నిమాపక శాఖలు, విద్యుత్ శాఖలు, ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేయాలి. ఆస్పత్రి అనుమతులు, పునరుద్ధరణలు, పరికరాల తనిఖీలు వంటి అంశాలను ఒక సమగ్ర డిజిటల్ వ్యవస్థతో అనుసంధానం చేస్తే జవాబుదారీతనం పెరుగుతుంది. ఆస్పత్రులు కూడా తమ భద్రతా ప్రమాణాలను ప్రజలకు పారదర్శకంగా తెలియజేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా, ఆరోగ్య సేవలను కేవలం వ్యాపార సేవగా చూడకూడదు. రోగిఆస్పత్రికి డబ్బు చెల్లించి చికిత్స కొనుగోలు చేస్తున్న వినియోగదారుడు మాత్రమే కాదు, అతని ప్రాణాన్ని ఆస్పత్రి తన బాధ్యతగా స్వీకరిస్తుంది. ఈబాధ్యతకు భద్రతే పునాది. వైద్యంఅందించే ప్రదేశంలోనే రోగి ప్రాణానికి ముప్పు ఏర్పడితే అది వైద్య వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. ఆరోగ్యమే

# గ్రామాలలో అదుపులేని మద్యం విక్రయాలు

కామిడి సతీష్ రెడ్డి


రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో, పట్టణాలలో పుట్టగొడుగుల్లా బెల్టు దుకాణాలు మద్యాన్ని విక్రయిస్తున్నాయి. మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతూవున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగు తున్నాయి. పల్లెలు, పట్టణాలనే తేడాలేకుండా ఏరులై పారుతున్న అన్నీతెలిసినా అటువైపు కన్నెత్తిచూడకుండా ఎక్సైజ్ అధికారులు వ్యవహరించడం జరుగుతుందని ఆరోపణలున్నాయి. అన్ని జిల్లాలలో బెల్టు షాపుల దందా జోరుగా సాగుతోంది. కిరాణాదుకాణం నుంచి మొదలుకొని నివాస గృహాలు, పాన్ షాపులు, కల్లు కాంపౌండ్‌ల సమీపంలో మద్యం ఏరులై పారుతోంది. భవననిర్మాణ కార్మికులు, కూలీలు, హోటల్‌లు, ఇసుక రవాణా కార్మికులకు తెల్లవారు జామునే మద్యం అందిస్తూ బెల్టు దందాను మూడు క్వార్టర్లు, ఆరు ఆఫ్‌లుగా సాగిస్తున్నారు. గతంలో వైన్ షాపుల పరిసరాలలో కొనసాగిన ఈ దందా ప్రస్తుతం గల్లీకొకటి ఏర్పాటు కావడంతో మద్యం ప్రియులు ఉదయం టీ, కాఫీలకు బదులుగా మద్యాన్ని తాగుతూ ఎక్కడపడితే అక్కడ పడిపోతూ గాయాలపాలవుతున్నారు. కొన్ని ప్రాంతాలలో ప్రత్యేకంగా ఉదయం పూట వాహనాలలో తీసుకువచ్చి, ఆ ప్రాంతంలోనే ఓ కల్లు కాంపౌండ్ పరిసరాలలో పలువురు పాన్‌షాపులు ఏర్పాటుచేసి అందులో బెల్టుదుకాణం నడిపిస్తున్నారు. ఈ విషయం ఎక్సైజ్ అధికారులకు తెలిసినా అటువైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు ఉన్నాయి. గుడుంబా విక్రయాలు మానేసిన వారికి ప్రభుత్వం ఒకవైపు స్వయం ఉపాధి మార్గాలతో జీవనోపాధి కల్పిస్తుంటే, మరోవైపు బెల్టు దుకాణాలు పల్లెలు, పట్టణ ప్రజలను మత్తులో ముంచుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో బెల్టు దుకాణాలు కొనసాగుతున్నా చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోందన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి.లిక్కర్ డాన్లు వివిధ జిల్లాల్లో కమీషన్లకు బెల్టు షాపుల వారికి మద్యం సరఫరా చేస్తున్నారు. రోజుకు ఎంతఅమ్మితే అంత కమీషన్లు అందిస్తుండడంతో బెల్టుషాపుల నిర్వాహకులు ఒకరిని చూసి మరొకరు ఈ దందాను జీవనోపాధిగా చేసుకుంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ దందాను బహిరంగంగా కొనసాగిస్తూ ప్రజలను మత్తులో ముంచుతున్నారు. ఆ మద్యం తాగిన వ్యక్తులు వాటికి బానిసలై తమ ఆరోగ్యాలను పాడుచేసుకుంటున్నారు. ఒకప్పుడు నగరాలు, పట్టణప్రాంతాలకే పరిమితమైన ఈదందా ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లోనూ విచ్చలవిడిగా కొనసాగుతోంది. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో బెల్టుదుకాణాలపై ఉక్కుపాదం మోపుతున్నామనిఅధికారులు ప్రకటిస్తుంటే మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో యథేచ్ఛగా బెల్టుదుకాణాలు కొనసాగుతున్నాయి. కొత్త మద్యం విధానం అమల్లోకి వచ్చిన ఈ కొద్ది రోజుల్లోనే గ్రామాల్లో బెల్టుదుకాణాలు జోరందుకున్నాయంటే పరిస్థితి ఏవిధంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఒక్కో గ్రామంలో పదులసంఖ్యలోనే మద్యం షాపులుకొనసాగుతున్నాయి. వివిధ మండలంలలోని కొన్ని గ్రామంలలో బెల్టు షాపులు నిర్వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని గ్రామస్థులు ఏకగ్రీవ తీర్మానం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రెండు లక్షల బెల్టుషాపులు నిర్వహిస్తున్నారని తెలుస్తుంది. అందులో బాటిళ్లను ఎంఆర్‌పీకంటే రూ.50నుంచిరూ.100 వరకు ఎక్కువకు విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టిసారిస్తేనే ఈబెల్టు దందాకు అడ్డుకట్టపడడమే కాకుండా ప్రజల ఆరోగ్యాలకు రక్షణ కల్పించిన వారవుతారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇకనయినా ప్రభుత్వం,సంబంధిత అధికారులు దృష్టి సారించాలి.బెల్ట్ షాప్ నిర్వాహకుల మీద ఉక్కు పాదం మోపాలి. ●

# విద్యార్థుల శ్రమకు చట్టబద్ధ రక్షణ కవచం!



ఆచార్య దారపురెడ్డి సూర్యచంద్రరావు

దేశంలో ప్రతి సంవత్సరం లక్షలాది మంది యువత ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత విద్య ప్రవేశాలు, వివిధ పోటీ పరీక్షల కోసం అపారమైన శ్రమతో సిద్ధమవుతుంటారు. వారి ఆశలు, ఆశయాలు, భవిష్యత్తు అంతా ఈ పరీక్షల ఫలితాలపైనే ఆధారపడి ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో ప్రశ్నపత్రాల లీకేజీలు, సంఘటిత పరీక్షా అక్రమాలు, డిజిటల్ మోసాలు తరచూ వెలుగుచూడడం వల్ల ప్రతిభకు బదులుగా అక్రమాలకు అవకాశం లభిస్తోందనే ఆందోళన దేశవ్యాప్తంగా వ్యక్తమైంది. ముఖ్యంగా నీట్ యూజీ వంటి జాతీయస్థాయి పరీక్షల చుట్టూ ఏర్పడిన వివాదాలు విద్యార్థులలోనే కాక సమాజంలో కూడా పరీక్షా వ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బతీశాయి. ఈనేపథ్యంలో విద్యార్థుల శ్రమను రక్షిస్తూ, పరీక్షల విశ్వసనీయతను పునరుద్ధ రించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పబ్లిక్ పరీక్షల (అక్రమాల నిరోధక) సవరణ చట్టం2026 ఒక కీలకమైన సంస్కరణగా చెప్పవచ్చు. వాస్తవానికి, 2024లో కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్ఫేర్ మీన్స్) యాక్టు అమల్లోకి తీసుకొచ్చింది. యూపీఎస్సీ ఎస్ఎస్సీ, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డులు, ఐబీపీఎస్, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వంటి కేంద్ర సంస్థలు నిర్వహించే పరీక్షల్లో అక్రమాలను అరికట్టడమే ఆ చట్టం లక్ష్యం. అయితే సాంకే తిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాలు, ప్రశ్నపత్రాల డిజిటల్ లీకేజీలు, అంతర్రాష్ట్ర స్థాయిలో పని చేసే ముఠాల కార్యకలాపాలు పెరగడంతో 2024 చట్టంలో ని నిబంధనలు సరిపోవని ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలోనే మరింత కఠినమైన నిబంధనలతో 2026సవరణ చట్టాన్ని పార్లమెంట్ ఆమోదించింది. ఈ సవరణ చట్టం పరిధి కూడా విస్తృతంగా ఉంది. కేంద్ర ప్రభుత్వ నియామక పరీక్షలతో పాటు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే నీట్, జేఈఈ వంటి ప్రవేశ పరీక్షలు, కేంద్ర మంత్రిత్వ శాఖలు వాటి అనుబంధ సంస్థలు నిర్వహించే అన్ని రకాల పబ్లిక్ పరీక్షలకు ఇది వర్తిస్తుంది. అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ చట్టాన్ని నమూనాగా స్వీకరించి తమ రాష్ట్రాల్లో అమలు చేసుకునే అవకాశాన్ని కల్పించారు. ముఖ్యంగా నిజాయితీగా పరీక్షలు రాసే సాధారణ విద్యార్థులను ఈ చట్టం నేరస్థులుగా పరిగణించదు. పరీక్షావ్యవస్థను దెబ్బతీసే లీకేజీ ముఠాలు,అక్రమాలకు పాల్పడే సంస్థలు,కోచింగ్ సిండికేట్లు, ఇతర వ్యవస్థీకృత నేరగాళ్లపైనే దీని దృష్టి కేంద్రీకృతమైంది. ఈ చట్టంలో అత్యంత ముఖ్యమైన అంశం శిక్షలను గణనీయంగా కఠినతరం చేయడం. గతచట్టంలో వ్యక్తిగత అక్రమాలకు 3నుండి 5సంవత్సరాల వరకు జైలు శిక్ష,



రూ.10 లక్షల వరకు జరిమానా ఉండగా,ఇప్పుడు 5 నుండి 10 సంవత్సరాల వరకు జైలు శిక్షతోపాటు రూ.50 లక్షల వరకు జరిమానా విధించేలా నిబంధనలు మార్చారు.సంఘటిత నేరాలకు పాల్పడే ముఠాలపై కనీసం 7 నుండి 10 సంవత్సరాల జైలుశిక్షతో పాటు రూ.10 కోట్ల వరకు భారీ జరిమానా విధించే అవకాశం కల్పించారు. పరీక్షల నిర్వహణలో భాగస్వాములైన థర్డ్ పార్టీ సర్వీస్ ప్రొవైడర్లు లేదా డిజిటల్ ఏజెన్సీలు అక్రమాలకు పాల్పడితే రూ.5కోట్లవరకు జరిమానా విధించడంతోపాటు ఎనిమిదేళ్లపాటు పరీక్షలనిర్వహణ నుంచి నిషేధించవచ్చు. పరీక్ష నిర్వహణకు అయిన మొత్తం వ్యయాన్ని కూడా వారి నుంచే వసూలు చేసే నిబంధనను చేర్చడం ఈచట్టం ప్రత్యేకత. శిక్షలను పెంచడమేకాకుండా, విచారణ ప్రక్రియను వేగవంతం చేయడంపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టింది. ప్రతి రాష్ట్రం,కేంద్రపాలిత ప్రాంతంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసే అవకాశం కల్పించారు. నేరం నమోదైన రెండు నెలల్లోపు దర్యాప్తు పూర్తిచేసి ఛార్జిషీట్ దాఖలు చేయాలి. అనంతరం మూడు నెలల్లో కోర్టు తీర్పు ఇవ్వాలని సమయపరిమితి నిర్ణయించారు. అంటే మొత్తం ఐదు నెలల్లోనే కేసు విచారణ పూర్తయ్యేలా చట్టం లక్ష్యంగా పెట్టుకుంది. అంతర్రాష్ట్ర స్థాయిలో పనిచేసే పేపర్ లీకేజీ ముఠాలను అణచివేయడా నికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసే అధికారం కూడా కేంద్ర ప్రభుత్వానికి కల్పించారు. అక్రమాలకు పాల్పడిన సంస్థలు లేదా వ్యక్తుల ఆస్తులను జప్తు చేసే అధికారాన్ని కూడా ఈచట్టం కల్పించడం గమనార్హం. ఈ నూతన చట్టం వల్లఎక్కువగా లాభపడేది నిజాయితీగా కష్టపడి చదివేవిద్యా ర్థులే. కఠినమైన శిక్షలు, భారీ జరిమానాలు అక్రమాలకు పాల్పడే ముఠాలకు గట్టి హెచ్చరికగా నిలుస్తాయి. వేగవంత మైన విచారణవల్ల పరీక్షల ఫలితాలు సంవత్సరాల తరబడి అనిశ్చితిలో ఉండే పరిస్థితి తగ్గుతుంది.పారదర్శకత పెరగ డంద్వారా విద్యా,ఉద్యోగ నియామక వ్యవస్థలపై యువత లో తిరిగి విశ్వాసం పెరుగుతుంది. పరీక్షల నిర్వహణలో భాగస్వాములైన డిజిటల్ సంస్థలు,సాంకేతిక సేవల సంస్థలు కూడా మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అయితే చట్టం తీసుకురావడం ఒక్కటే సమస్యకు సంపూర్ణ పరిష్కారంకాదు. దీని సమర్థవంతమైన అమలే విజయాన్ని నిర్ణయిస్తుంది. బ్లూటూత్ పరికరాలు, హ్యాకింగ్, ఎన్క్రిప్టెడ్ కమ్యూనికేషన్ వంటి అత్యాధునిక సైబర్ నేరాలను తక్కువ సమయంలో దర్యాప్తు చేయడం సవాలుతో కూడుకున్న అంశం. ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు సమర్థంగా పనిచేయాలంటే తగిన సంఖ్యలో న్యాయమూర్తులు, సిబ్బంది,మౌలిక వసతులు అందుబాటులో ఉండాలి. అంతేకాకుండా వివిధ రాష్ట్రాల పోలీసువ్యవస్థల మధ్య సమన్వయం బలపడాల్సిన అవసరం కూడాఉంది.ముందుచూపుతో వ్యవహరించాలంటే కేవలం శిక్షలను కఠినతరం చేయడం సరిపోదు. ప్రశ్నపత్రాల రూపకల్పన నుంచి మూల్యాంకనంవరకు అత్యున్నత స్థాయి సైబర్ భద్రతా ప్రమాణాలను అమలు చేయాలి. పరీక్షా కేంద్రాల్లో బయోమెట్రిక్ ధృవీకరణ, కృత్రిమమేధ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థలను విస్తృతంగా వినియోగించాలి.పరీక్షా అక్రమాలపై ముందస్తు సమాచారం అందించే విజిల్ బ్లోయర్లకు చట్టబద్ధ రక్షణ కల్పించడం కూడా అంతే అవసరం.మొత్తంగా చూస్తే, పబ్లిక్ పరీక్షల (అక్రమాల నిరోధక) సవరణ చట్టం 2026 కేవలం ఒకశిక్షా చట్టం మాత్రమే కాదు,దేశంలోని కోట్లాది మంది విద్యార్థుల శ్రమకు,ప్రతిభకు, భవిష్యత్తుకు ప్రభుత్వం ఇచ్చిన చట్టబద్ధమైన భరోసా. పరీక్షలలో పారదర్శకతను పెంపొందించడం,

## మాగుంట కుటుంబంపై విమర్శలు సరికావు: దామచర్ల

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాగుంట సుబ్బరామిరెడ్డి కుటుంబాలపై సోషల్ మీడియాలో వస్తున్న విమర్శలను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దనరావు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఒంగోలు టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న అనంతరం దామచర్ల జనార్దనరావు మీడియాతో మాట్లాడారు. ఒంగోలు ప్రజలతో మాగుంట కుటుంబానికి 30-35 ఏళ్లుగా సుదీర్ఘ అనుబంధం ఉందని, ఇంతకాలంలో వారు ఎవరిని పల్లెత్తు మాట అనలేదని తెలిపారు. పెద్దాయన వయసు, పరిస్థితుల నేపథ్యంలో బాధతో ఏదైనా మాట పొరపాటున మాట్లాడి ఉంటే దాన్ని పట్టుకుని సోషల్ మీడియాలో రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. ఎన్నికల సమయంలో మాగుంట కుటుంబం నుంచి ప్రయోజనం పొందిన వారే ఇప్పుడు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నాయకులు తీవ్ర పదజాలంతో మాట్లాడినప్పుడు విమర్శకులు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా అప్పటి ముఖ్యమంత్రిని వైసీపీ నేతలు ఏ విధంగా విమర్శించారో ప్రజలందరూ చూశారని గుర్తుచేశారు. మాగుంట కుటుంబం ఎప్పుడూ అందరిని గౌరవిస్తూ, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించిన కుటుంబమని పేర్కొన్నారు. ప్రాంతానికి జరిగిన అన్యాయం, సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రజల్లో ఉన్న ఆవేదనతోనే పెద్దాయన భావోద్వేగంతో మాట్లాడి ఉంటారని తెలిపారు. సోషల్ మీడియాను వేదికగా చేసుకుని అనవసరంగా విమర్శలు, ట్రోలింగ్ చేయడం మంచి సంస్కృతి కాదన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన ఘటనలు, నాయకులు చేసిన వ్యాఖ్యలను కూడా ప్రజలు గమనించారని చెప్పారు. ఒక సందర్భంలో చేసిన వ్యాఖ్యను మాత్రమే పట్టుకుని పెద్ద వివాదంగా మార్చడం సమంజసం కాదని అన్నారు. మాగుంట కుటుంబం మూడు దశాబ్దాలకు పైగా ఈ ప్రాంత ప్రజలతో మమేకమై ఉందని, వారి సేవలు, రాజకీయ ప్రస్థానం గురించి జిల్లా ప్రజలకు పూర్తి అవగాహన ఉందన్నారు. మాగుంట కుటుంబంపై జరుగుతున్న విమర్శలు, ట్రోలింగ్‌ను ప్రజలు ఖండించాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే అన్ని అంశాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటారని దామచర్ల జనార్దనరావు అన్నారు. అనవసర వివాదాలను తెరదించి ఈ అంశాన్ని ఇంతటితో ముగించాలని కోరారు. ప్రాంత అభివృద్ధి, ప్రజల సమస్యలు, సాగునీటి అవసరాలపై రాజకీయ పార్టీలు దృష్టి సారించాలని సూచించారు. సోషల్ మీడియాలో పరస్పర విమర్శలు బదులుగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ముఖ్యమని స్పష్టం చేశారు.

## టంగుటూరు వద్ద కంటైనర్‌ను ఢీకొన్న కారు.. డ్రైవర్ మృతి

**ఒంగోలు క్రైం, ప్రభాతవార్త**



టంగుటూరు మండలం సూరారెడ్డిపాలెం పెట్రోల్ బంక్ సమీపంలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఒంగోలు నుంచి కందుకూరు వైపు వెళ్తున్న కారు మార్గంలో ఆగి ఉన్న కంటైనర్ లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ప్రమాద ధాటికి కారు ముందు భాగం తీవ్రంగా దెబ్బతింది. ఈ ఘటనలో కారు నడుపుతున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ప్రయాణిస్తున్న మరో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని కారులో నుంచి బయటకు తీసేందుకు ప్రయత్నించారు. అనంతరం పోలీసులు, 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. క్షతగాత్రుల పరిస్థితిని పరిశీలించి వారిని మెరుగైన వైద్యం కోసం ఒంగోలులోని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఉమ్మడి జిల్లాల్లో నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి ఎస్పీ హర్షవర్ధన రాజు

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**



ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో ఆగస్టు 1 నుంచి 31వ తేదీ వరకు శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణతో పాటు చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు విస్తృతంగా చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. కోడిపందాలు, పేకాట వంటి జూద కార్యకలాపాలపై దాడులు నిర్వహించి 37 కేసులు నమోదు చేసి 200 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.7,24,750 నగదు, 7 కోళ్లు, 19 మోటార్ సైకిళ్లు, 42 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. రౌడీషీటర్లుగా ఉన్న 814 మందికి కౌన్సెలింగ్ నిర్వహించి సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై 926 కేసులు నమోదు చేయడంతో పాటు 935 ప్రదేశాల్లో ఇలాంటి కార్యకలాపాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టారు. రోడ్లను ఆక్రమించి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన 143 మందిపై టౌన్ న్యూసెన్స్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కోర్టుల ద్వారా జరిమానాలు, శిక్షలు విధింపజేశారు. గంజాయి అక్రమ రవాణాపై ఒక కేసు నమోదు చేసి సుమారు 2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మోటారు వాహన చట్టం కింద 8,539 ఈచలానా కేసులు నమోదు చేసి రూ.42,82,910 జరిమానా విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 366 మందిని పట్టుకుని కోర్టులో హాజరుపరచగా రూ.12 లక్షల జరిమానా విధించడంతో పాటు ఇద్దరికి జైలు శిక్ష విధించారు. రాత్రి, పగలు గస్తీ నిర్వహిస్తూ పాత నేరస్తులపై నిఘా కొనసాగిస్తున్నారు. చట్టాన్ని అతిక్రమించే వారిపై ఎలాంటి పరిస్థితుల్లోనూ ఉపేక్ష లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు.

## స్వరాజ్ ద్వీపంలో గృహపట్టణ పథకాలపై చర్చలు జరిపిన కమిటీ చైర్మన్ మాగుంట

**ఒంగోలు, ప్రభాతవార్త**




ఆధ్యయన సందర్శన కార్యక్రమంలో భాగంగా గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంటు కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి కమిటీ సభ్యులతో కలసి బుధవారం అండమాన్ నికోబార్ స్వరాజ్ ద్వీపంలో (హేవ్ లాక్ ద్వీపం) గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాలకు సంబందించిన పలు కేంద్ర పథకాల అమలుపై రాష్ట్ర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్రపాలిత ప్రాంతమైన అండమాన్ నికోబార్ దీవులు, గృహ-పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, శ్రీవిజయపురం మునిసిపల్ కౌన్సిల్, హడ్కో, యన్.బి.సి.సి, సి.పి.డబ్ల్యు.డి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బ్యాంకు ఆఫ్ బరోడా ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో కేంద్ర గృహ- పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారి పథకాలు, కార్యక్రమాల అమలు గురించి, మానవ వనరుల సామర్థ్యం - ఆదాయ వనరులు గురించి, అండమాన్ నికోబార్ దీవులలో హడ్కో, యన్.బి.సి.సి, సి.పి.డబ్ల్యు.డి, పథకాల అమలు గురించి చర్చలు జరిపారు. ఈ చర్చలలో ప్రతినిధులు కోరిన సదుపాయాలు, చేసిన సూచనలను కేంద్ర ప్రభుత్వానికి శిఫార్సు చేస్తానని వారికి మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు.

## వెలుగొండపై వైకాపా వాఖ్యలు విడ్డూరం: ఉగ్ర, సత్య

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



వెలుగొండ ప్రాజెక్టుని తామే పూర్తి చేశారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు చెప్పుకుంటూ కూటమి ప్రభుత్వం నీళ్లు మాత్రమే ఇచ్చారని చెప్పటం విడ్డూరంగా ఉందని, 900 కోట్ల రూపాయలు ప్యాకేజీతో పశ్చిమ ప్రాంత ప్రజలు కలను సహకారం చేసి మీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి దక్కుతుందని ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మానిటరింగ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ. నగరంలోని దామచర్ల సత్య క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. 1996వ సంవత్సరంలో ముఖ్య మంత్రిగా చంద్రబాబునాయుడు బాధ్యతలు నిర్వహిస్తూ వెలుగొండ ప్రాజెక్టుకి భూమి పూజ చేశారని ఆ తర్వాత 2026లో ప్రాజెక్టును పూర్తి చేసి నీటిని విడుదల చేసి జాతికి అంకితం చేశారని అన్నా రు. జాతికి అంకితం చేసిన సమయంలో ప్రజల్లో ఆనందాల వ్యక్తువయని ఆ సమయంలో జరిగిన సభలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి భాగోదేశానికి లోనై గత ప్రభుత్వం ఈ కార్యక్రమం చేసి ఉంటే ఈ ప్రాంత ప్రజలు ఇంకా ముందే బాగుపడు ఉండేవారని మాట మాట్లాడారని దానిని గొడ్డలి పార్టీ నేతలు అనేక రకాలుగా మాట్లాడుతున్నారని వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీలోనూ వైసీపీలోనూ ఉన్నప్పుడు లిక్కర్ వ్యాపారం ఉన్న సంగతి వారికి తెలియదా అని గుర్తు చేశారు. అజాతశత్రువులా ఉండే మా గుంట కుటుంబం పై ఇలాంటి విమర్శలు చేయటం మంచి పద్ధతి కాదని ఈ భాషను వెనుక తీసుకోవాలని అన్నారు. 45 రోజులలో 900 కోట్ల రూపాయలు ప్యాకేజీని ప్రకటించి నిర్వచతులకు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి దక్కిందని గుర్తు చేశారు. ప్రజల్లో విశ్వాసం కోల్పో యి మాట్లాడుతూ సమంజసం కాదని ఇప్పటికైనా మాగుంట కుటుంబం పై మాట్లాడే మాటలని వెనక్కు తీసుకోవాలని అన్నారు.

ప్రకాశం
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## పేదలకు దుప్పట్ల పంపిణీ

**చీమకుర్తి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



చీమకుర్తిలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా బర్త్ డే కేకు కట్ చేసి పవన్‌కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి 1000 మంది కి పేదలకుదుప్పట్లు పంపిణీ చేశారు. 5గురు కళాకారులూకు సన్మానం చేసి బహుమతులు అందజేశారు. కార్యక్రమం లో పవన్ అభిమాని అవిశినేని వెంగన్న, రాష్ట్ర జనసేన నాయకులు నాసా సైంటింస్ట్ చందు సాంబాశివరావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ జవహర్, ప్రముఖ పారిశ్రామికవేత్త చలువాది బదరీ నారాయణ, తెలుగుదేశం నాయకులు మన్నం ప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్మన్ కవర్తపు రాఘవరావు, మద్ది వెంకట్రావు, ఏ. మనోజ్ కుమార్, పి. నాగార్జున, పాల్గొన్నారు.

# దివ్యాంగుల కోసం కలెక్టరేట్‌లో ప్రత్యేక లిఫ్ట్ ప్రారంభించిన మంత్రి డోల

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**





దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమం, సౌకర్యాలకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. ప్రకాశం జిల్లా కలెక్టరేట్‌లో రూ.43 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక లిఫ్ట్ సౌకర్యాన్ని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్‌కుమార్, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారితో కలిసి మంత్రి ప్రారంభించారు. కలెక్టరేట్‌కు వివిధ పనుల నిమిత్తం వచ్చే దివ్యాంగులు, వయోవృద్ధులు పై అంతస్తులకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ లిఫ్ట్‌ను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ, సాధికారత మంత్రిత్వ శాఖకు చెందిన జిల్లా యంత్రాంగం ఈ చర్యలు చేపట్టిందన్నారు. ఈ ప్రాజెక్టుకు మొత్తం రూ.43 లక్షల అంచనా వ్యయం కాగా, తొలి విడతగా రూ.23.50 లక్షల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. లిఫ్ట్ నిర్మాణం, ఏర్పాటు పనులను తిశిలీళీ।దీది, ఒంగోలు పూర్తి చేసిందన్నారు. ఒకేసారి 13 మంది ప్రయాణించేలా లిఫ్ట్‌ను రూపొందించడంతో పాటు వీల్‌చైర్‌లో వచ్చే దివ్యాంగులు నేరుగా లిఫ్ట్ వద్దకు చేరుకునేలా ప్రత్యేక ర్యాంప్ సౌకర్యం కల్పించినట్లు వివరించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే దివ్యాంగులు, వయోవృద్ధులు తమ పనులను సులభంగా పూర్తి చేసుకునేలా ఈ సౌకర్యం ఉపయోగపడుతుందని మంత్రి పేర్కొన్నారు. కార్యాలయాల్లో అందుబాటులో ఉండే మౌలిక వసతులు అందరికీ సమానంగా ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో గుర్తించిన సుమారు 28,500 మంది దివ్యాంగుల్లో అత్యవసర సహాయం అవసరమైన 15 వేల మందికి విడతల వారీగా నాణ్యమైన సహాయ పరికరాలను అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి వెల్లడించారు. దివ్యాంగుల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన సహాయాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దివ్యాంగ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని, బాపట్లలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి వినికిడి లోపం ఉన్నవారి కోసం ఏఐ ఆధారిత ప్రత్యేక కోర్సును ప్రవేశపెట్టినట్లు తెలిపారు. దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేల పెన్షన్ అందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. దివ్యాంగులు, వయోవృద్ధుల హక్కులను పరిరక్షిస్తూ వారికి ప్రభుత్వ సేవలు సులభంగా అందేలా చర్యలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో జిల్లాలో మరిన్ని సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ, విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధికారి సువార్త, వివిధ శాఖల అధికారులు, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలు

### - జనసేన యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

**ఒంగోలు, ప్రభాతవార్త**



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా ఒంగోలు నగరంలో జనసేన యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి ఆధ్వర్యంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ద్విచక్ర వాహనాలతో ర్యాలీ చేపట్టారు. ఒంగోలు నగరంలో పెద్ద ఎత్తున తరలివచ్చిన జనసైనికులతో ప్రధాన వీధులన్నీ కోలాహలంగా మారాయి. జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ద్విచక్ర వాహనాలపై ర్యాలీ నిర్వహించారు. టాప్ లేని జీపులో ప్రజలకు అభివాదం చేస్తూ బాలినేని ప్రణీత్‌రెడ్డి ముందుకు పోతుండగా వెనుక భారీ సంఖ్యలో వాహనాలు తరలివెళాయి. ఈ ర్యాలీ బాలినేని శ్రీనివాసరెడ్డి నివాసం నుండి వీఐపీ, జయరామ్‌హాల్ సెంటర్, పీవీఆర్ గర్ల్స్ హైస్కూల్, రంగారాయుడు చెరువు, పీవీ నరసింహారావు విగ్రహం, అంజయ్య రోడ్డు, కర్నూలు రోడ్డు ఫ్లైఓవర్ జంక్షన్ మీదుగా మంగమూరు డొంక జంక్షన్, మంగమూరు రోడ్డు, లాయర్



పేట సాయిబాబా గుడి మీదుగా బాలినేని శ్రీనివాసరెడ్డి నివాసం వరకు మోటారు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాలినేని శ్రీనివాసరెడ్డి నివాసం నందు భారీ స్క్రీన్‌లో పవన్ కళ్యాణ్ స్పీచ్ ప్రత్యక్షప్రసారం అనంతరం కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు, పవన్ అభిమానులకు వీర మహిళలకు తినిపించారు. ఈ సందర్భంగా బాలినేని ప్రణీత్‌రెడ్డి మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించిన తరువాత రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం, తాగునీటి సదుపాయం కల్పిస్తున్నారని కొనియాడారు. మరో వైపు రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీ యువజన విభాగం ఏర్పాటు కార్యక్రమంలో భాగంగా పీఠాపురం నుంచి నిర్వహించిన ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమాన్ని జనసేన నాయకులు, జనసైనికులు, యువత, వీర మహిళలు కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా యువజన విభాగానికి సంబంధించిన లోగో, సాంగ్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా పలువురు జనసేన నాయకులు మాట్లాడుతూ పార్టీ కార్యక్రమంలో యువతను మరింత భాగస్వామ్యం చేసేందుకు యువజన విభాగం ఏర్పాటు దోహదపడుతుందని పేర్కొన్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ర్యాలీలో జనసేన రాష్ట్ర నాయకులు చీకటి వంశీదీప్, మలగ రమేష్, రాయపాటి అరుణ, గొర్రెపాటి శ్రీనివాసరావు, గోలి తిరుపతిరావు, నాగిశెట్టి బ్రహ్మయ్య, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు యరమల నాగరాజు, జడా వెంకటేష్ జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకాశంలో దుమ్మురేపిన జనసైనికులు

### - రియాజ్, కంది రవిశంకర్ ఆధ్వర్యంలో మెగా బైక్ ర్యాలీ

**ఒంగోలు, ప్రభాతవార్త**



జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఒంగోలు నగరంలో నుడా చైర్‌పర్సన్, జనసేన జిల్లా మాజీ అధ్యక్షులు షేక్ రియాజ్, జనసేన నాయకులు కంది రవిశంకర్ ఆధ్వర్యంలో మెగా బైక్ ర్యాలీ బుధవారం నిర్వహించారు. సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా ఒంగోలు నగరంతో పాటు వివిధ గ్రామాల నుంచి జనసేననాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, యువత, అభిమానులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీకి తరలివచ్చారు. ద్విచక్ర వాహనాలతో నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో బైక్‌ర్యాలీ నిర్వహిస్తూ పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ ర్యాలీ ఒంగోలులోని మినీ స్టేడియం నుంచి నెల్లూరు బస్టాండ్ మీదుగా చర్చి సెంటర్, మిరియాలపాలెం సెంటర్, మస్తాన్‌దర్గా, అద్దంకి బస్టాండ్ మీదుగా టీడీపీ ఆఫీసు నుంచి రవిప్రియామాల్ వరకు ఈ ర్యాలీ సాగింది. అనంతరం రవిప్రియమాల్ ఏర్పాటు చేసిన పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుక సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం భారీ స్క్రీన్ ఏర్పాటు చేసిన పిఠాపురం నుంచి నిర్వహించిన కార్యక్రమాన్ని జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు వీక్షించారు. యువజన విభాగానికి సంబంధించిన లోగ్ సాంగ్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని కూడా ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. నుడా చైర్‌పర్సన్ షేక్ రియాజ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీ



యువజన విభాగం ఏర్పాటు కార్యక్రమంలో భాగంగా పిఠాపురం నుంచి నిర్వహించిన కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించడం జరిగిందని, యువతను మరింత భాగస్వామ్యం చేసేందుకే యువజన విభాగం ఏర్పాటు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లాలో పార్టీ శ్రేణులు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు, జనసైనికులు, యువకులు, అభిమానులతో పాటు మెగా బైక్ ర్యాలీతో నగరంలో జనసేన శ్రేణుల సందడి నెలకొంది. ఈ కారక్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ చిట్టెం ప్రసాద్, జనసేన నాయకులు, వీర మహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన విజిలెన్స్ ఎస్పి

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లాలో నూతన బాధ్యతలు స్వీకరించిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ ఆర్. రమణ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు అధికారులు పరస్పరం అభినందనలు తెలియజేసుకున్నారు. జిల్లాలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం పనితీరు, వివిధ అంశాలపై చర్చించినట్లు సమాచారం. ప్రభుత్వ శాఖల్లో అక్రమాలు, అవినీతి, చట్టవ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా ఇరువురు అధికారుల మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని వారు ప్రస్తావించారు. నూతన బాధ్యతల్లో రమణ సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. పోలీసు, విజిలెన్స్ విభాగాల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయడం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ మర్యాదపూర్వక భేటీలో పోలీసు శాఖకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



## అభివృద్ధి ప్రదాత 'వైఎస్సార్'

### - వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఉమ్మడి రాష్ట్రంలో ప్రాజెక్ట్‌లన్న, వ్యవసాయం అన్న రైతులన్న గుర్తుకొచ్చే ఏకైక నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం ఒంగోలు జిల్లా పార్టీ ఆఫీస్ లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలయజ్ఞం ప్రదాతకి ఈరోజు జలాలతో అభిషేకం చేయడం జరిగింన్నారు. రాష్ట్రంలో ఎన్నో ప్రాజెక్టులు శంకుస్థాపన చేసి ప్రారంభించారు, ప్రకాశం జిల్లాలో కూడా రామతీర్థం, గుండ్లకమ్మ, పచ్ఛిమ ప్రకాశంలోని వెలిగొండ ప్రాజెక్ట్ కూడా ఆ మహానుభావుడి పుణ్యం వలనే వచ్చాయి అని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారన్నారు. 108, 104, ఆరోగ్యశ్రీ గాని విద్యార్థులకు ఫీజు రియింబర్స్ ద్వారా డాక్టర్‌లు అవుతున్నారన్నా, ఇంజనీర్‌లు అవుతున్నారన్నా ఆ మహానుభావుడి పుణ్యమే అన్నారు. రాజశేఖర్‌రెడ్డి మా దైవం, ఉమ్మడి రాష్ట్రంలో దేవుడు పటంతో పాటు రాజశేఖర్‌రెడ్డి పటం పెట్టుకుంటున్నారంటే ఉమ్మడి రాష్ట్రంలో ఆయన చేసిన మంచిపనులు అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ఆయన ఆశయాలు కొనసాగించడానికి మా నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో పని చేసి ప్రజలకు సేవ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మెన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి వర్యులు సంతనూతలపాడు ఇంచార్జీ మెరుగు నాగార్జున, జిల్లా పార్టీ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఒంగోలు ఇంచార్జీ చుండూరు రవి, మాజీ ఎమ్మెల్యే కె.ఆదెన్న, ఒంగోలు అసెంబ్లీ పరిశీలకులు వై.వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కఠారి శంకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

6:6.qxd 9/2/2026 11:53 PM Page 1



# ఆపదలో ఎమ్మెల్యే ఏలూరి ఆపన్నహస్తం

**- వృద్ధుడి అత్యవసర చికిత్సకు రూ.1.02 లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం**

**- బాధిత కుటుంబాన్ని ఆదుకున్న ఎమ్మెల్యే ఏలూరి**



**మార్టూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
పొలంలో జరిగిన అనుకోని ప్రమాదం..70 ఏళ్ల వృద్ధుడికి తీవ్ర గాయం.. కాలి పాదం వద్ద మూడు చోట్ల ఎముకలు విరగడంతో అత్యవసర శస్త్రచికిత్స అవసరం.. చేతిలో చిల్లిగవ్వ లేక చికిత్స ఎలా చేయించాలో తెలియక ఆ కుటుంబం ఆందోళన చెందుతున్న వేళ.. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అండగా నిలిచారు. బాధిత కుటుంబం తనను ఆశ్రయించిన వెంటనే స్పందించి.. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.1,02,258 ఆర్థిక సాయాన్ని ఎల్ఓసీ ద్వారా ఒక్కరోజులోనే మంజూరు చేయించి మానవీయత చాటుకున్నారు.మార్టూరు మండలం కోలలపూడి గ్రామానికి చెందిన 70 ఏళ్ల కొర్రపాటి సుబ్బారావు పొలంలో అనుకోకుండా ముందుకు పడిపోయారు. ఈ ఘటనలో కాలి పాదం వద్ద మూడు చోట్ల ఎముకలు విరిగాయి. కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను చిలకలూరిపేటలోని ఆర్కే మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అత్యవసరంగా శస్త్రచికిత్స చేయాల్సి ఉందని తెలిపారు.చికిత్సకు అయ్యే ఖర్చు కుటుంబానికి భారంగా మారడంతో దిక్కుతోచని పరిస్థితిలో కుటుంబ సభ్యులు స్థానిక నాయకులను ఆశ్రయించారు.దీంతో వారు సమస్యను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దృష్టికి తీసుకెళ్లారు. వారి ఇబ్బందిని తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.1,02,258 సాయం ఎల్ఓసీ రూపంలో ఒక్కరోజులోనే మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నారు.ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వైద్య చికిత్స విషయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. తమ కష్ట సమయంలో స్పందించి సకాలంలో ఆర్థిక సాయం అందేలా చేసిన ఎమ్మెల్యే ఏలూరికి సుబ్బారావు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆపదలో ఉన్న ప్రాణానికి సీఎంఆర్ఎఫ్ భరోసా

**- ఆర్థిక ఇబ్బందుల్లో కుటుంబానికి అండ ఒక్కరోజులోనే రూ.1.26 లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం**



**మార్టూరు(యద్దనపూడి), సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
రోడ్డు ప్రమాదం ఓ కుటుంబాన్ని ఒక్కసారిగా ఆందోళనలోకి నెట్టింది.. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చేరిన వ్యక్తికి ముఖానికి అత్యవసర శస్త్రచికిత్స చేయాలని వైద్యులు సూచించారు.. చికిత్స ఖర్చులు ఎలా భరించాలో తెలియక కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్న వేళ.. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆ కుటుంబానికి భరోసాగా నిలిచారు. బాధితుల విజ్ఞప్తిపై వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.1,26,946 సాయాన్ని ఎల్ఓసీ ద్వారా ఒక్కరోజులోనే మంజూరు చేయించారు.యద్దనపూడి మండలం తనుబోద్దివారిపాలెం గ్రామానికి చెందిన 42 ఏళ్ల మెరిగా ప్రకాష్ దగ్గుబాడు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను గుంటూరులోని కిమ్స్ శిఖర ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షి ంచి ప్రమాదం తీవ్రంగా ఉందని, ముఖానికి శస్త్రచికిత్స అవసరమని సూచించారు.అత్యవసర చికిత్స నేపథ్యంలో పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుందని తెలియడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఈ పరిస్థితుల్లో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును ఆశ్రయించారు. వారి పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ.1,26,946 ఆర్థిక సాయం ఎల్ఓసీ ద్వారా ఒక్కరోజులోనే అందేలా చర్యలు తీసుకున్నారు.ప్రమాదంతో కుదేలైన కుటుంబానికి అత్యవసర సమయంలో ఆర్థిక సాయం అందడంతో బాధితుడి కుటుంబ సభ్యులు ఊరట చెందారు. చికిత్స కొనసాగుతున్న సమయంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే ఏలూరికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# వైఎస్సార్ వర్ధంతి వేడుక



**నాగులుప్పలపాడు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన నాగులుప్పలపాడు శరభయ్య సొసైటీ ప్రాంగణంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ఎంపీపీ నల్లమలవు అంజమ్మ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అంజమ్మ మాట్లాడుతూ అపర భగీరథుడు,ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం, ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, పావలా వడ్డీ వంటి మరువలేని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన సంక్షేమ స్ఫూర్తిప్రదాత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# నాగులుప్పలపాడులో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**- పాల్గొన్న ఎమ్మెల్యే బీఎన్, జనసేన సమన్వయకర్త కందుకూరి**





**నాగులుప్పలపాడు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
నాగులుప్పలపాడు గ్రామ జనసేన పార్టీ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్,జనసేన పార్టీ సంతనూతలపాడు సమన్వయకర్త కందుకూరి బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగులుప్పలపాడు గ్రామ జనసేన, టీమ్ బీఎన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు పుస్తకాలు, స్వీట్లు పంపిణీచేశారు. పాఠశాల ఆవరణలో సరస్వతిదేవి విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు ఏఎంసీ డైరెక్టర్ కొనిజేటి ధనుష్, టీడీపీ మండలపార్టీ అధ్యక్షులు తేళ్ల మనోజ్, జనసేన యువనాయకులు పల్లపోతు సాయి చరణ్, యువ నాయకులు కొండిపి బ్రహ్మం, వడలవాడ ఎంపీటీసీ వి.శివకృష్ణ, సొసైటీ చైర్మన్ కేజేసేని నాగరాజు, జన సైనికులు కొణిజేటి సాయికిరణ్, గట్టుపల్లి శివ, రవితేజ, విశ్వనాథ్, మట్టుపల్లి నవీన్, ఉన్నం ఆదిత్య, నాగేశ్వరరావు, ఫణి, తదితరులు పాల్గొన్నారు.

# కొంగలవీడు రోడ్డులో విద్యుత్ సరఫరాలో అంతరాయం




**గిద్దలూరు, సెప్టెంబరు 2 ,ప్రభాతవార్త**
అత్యవసర మరమ్మతుల కారణంగా గిద్దలూరు పట్టణంలోని కొంగలవీడు రోడ్డులోని పలు చోట్ల నేడు గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ సరఫరా ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. కొంగలవీడు రోడ్డులోని పూసలబజార్, గాయత్రి నగర్, పాఖానగర్, మోహన్ నగర్, లాలప్ప బజార్, బిలాల్ మజిద్ రోడ్డు, విద్యానగర్, పలు ప్రాంతాలలో నేడు ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు, ప్రజలు విషయాన్ని గమనించి సహకరించవలసిందిగా కోరుతున్నారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**రాచర్ల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అనుములపల్లి, గౌతవరం కూడలిలో జనసైనికులు కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టి సంబరాలు జరిపారు. మండల జనసేన యువ నాయకుడు శంకర్‌నాయుడు ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. కార్యక్రమంలో టి సుబ్బారాయుడు, జె శ్రీను, ఎస్ రవి, ఎం ప్రసాద్, ఏ రమేష్, బి గంగాధర్, ఎం మహేష్, టి లోకేష్, కే రమణ, పి తిరుపాల్, ఎస్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సుంకేసుల నిర్వాసితుల త్యాగాలకు గౌరవం..కొత్త ఇళ్లకు శ్రీకారం..

**- ఆర్ఆర్ కాలనీలో నూతన గృహాలకు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి శంకుస్థాపన**





**మార్కాపురం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
సుంకేసుల నిర్వాసితుల త్యాగాలకు గౌరవం ఇస్తూ, వారికి మెరుగైన పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మార్కాపురం మండలం గోగులదిన్నె గ్రామ పరిధిలో నూతన కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేస్తున్న సుంకేసుల ఆర్ఆర్‌కాలనీలో నూతన గృహాల నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రామాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సుంకేసుల నిర్వాసితులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్వాసితుల కోసం నూతన గృహాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషకరమైన విషయమన్నారు. తమ భూములు, ఇళ్లను త్యాగం చేసిన నిర్వాసితులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఆర్ఆర్ కాలనీలో త్వరితగతిన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. నిర్వాసితుల జీవనానికి అవసరమైన తాగునీరు, రహదారులు, విద్యుత్ తదితర సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. కాలనీలో మిగిలి ఉన్న పాఠశాల భవన నిర్మాణ పనులకు త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. సుమారు ఆరు నెలల్లో పాఠశాల భవనాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.సుంకేసుల నిర్వాసితుల పునరావాసం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, నిర్వాసితులకు మెరుగైన జీవన వసతులు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, సుంకేసుల నిర్వాసితులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**- పుల్లలచెరువులో అభిమానుల సందడి..భారీ బైక్ ర్యాలీ..**





**పుల్లలచెరువు, సెప్టెంబరు 2, ప్రభాతవార్త**
జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన పుల్లలచెరువులో అభిమానులు, నాయకులు, కార్యకర్తలు బుధవారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా పుల్లలచెరువులోని స్థానిక ఆర్టీసి బస్టాండ్ నుండి గ్రామంలో జనసేన పార్టీ బైక్‌ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి, పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయంలో భారీ కేక్‌ను కట్ చేసి పవన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రజలకు విందు భోజనాలు ఏర్పాటు చేశారు. అభిమానులు, ప్రజలతో నాయకులు మమేకమై కేక్ కటింగ్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే పలుసామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పీల్డ్ అసిస్టెంట్లు బాధ్యతగా పనిచేయాలి

**- అందరికి పని కల్పించాలి - వలసలు నివారించాలి**

**- కందుకూరు సమావేశంలో జిల్లా పీడీ జోసెఫ్‌కుమార్**





**కందుకూరు సెప్టెంబరు 2,ప్రభాతవార్త**
గ్రామాలలో అర్హులందరకి పనికల్పించాలని ప్రకాశం జిల్లా నీటియాజమాన్యసంస్థ ప్రాజక్ట డైరక్టర్ జోసెప్‌కుమార్ సిబ్బందిని ఆదేశించారు.ఆయా గ్రామాలలో గ్రామాభివృద్ధికి అవసరమైన పనులు గుర్తించి ఆ పనుల నిర్వహణను అర్హులైన ఆ గ్రామస్తులచే చేయిండం ద్వారా వలసలు నివారించాలన్నారు.దీంతో ప్రభుత్వ ఆశయం నెరవేరడంతోపాటు కూలీలకు అందుబాటులో పనికలుగుతుందని ఆయన వివరించారు. బుధవారం కందుకూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉపాధిహామీపథకం సిబ్బందికి నియోజకవర్గస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఏపీడీ శ్రీనివాసరావు ఆధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. నియోజకవర్గంలోని కందుకూరు,లింగసముద్రం, వలేటివారి పాలెం,గుడ్లూరు,ఉలవపాడు మండలాల ఏపీవోలు,ఈసీలు,టీఏలు పీల్డ్ అసిస్టెంట్లుతోపాటు పలువురు పాల్గొన్నారు.వీరి పనితీరును ఆయా గ్రామపంచాయతీలవారీగా సమీక్షించారు.లక్ష్యసాధనలో వెనుకబడిన మండలాల బాధ్యతాయుత సిబ్బందిని మందలించారు. ఇందులో వలేటివారిపాలెం మండలం బాగా వెనుకబడపీల్డ్ అసిస్టెంట్లును ఈసీని మందలించారు.

### లక్ష్యసాధనలో వెనకబడిన పంచాయతీలు :

నియోజకవర్గంలో కూలీలకు పనికల్పిండంలో పలువురు పీల్డ్ అసిస్టెంట్లు విఫలమయ్యారు.టార్గెట్ పూర్తిచేయలేని సిబ్బందిని పీడీ జోసెప్ కుమార్ మందలించారు.ఇందులో వలేటివారిపాలెం మండలం పరిస్థితి మరీ అధ్వానంగా ఉంది.నూకవరం,పోకూరు,బడేవారిపాలెం,పోలినేనిపాలెం,పోలినేనిచెరువు, లింగపాలెం, కొండసముద్రం, అంకభూపాలపురం అయ్యవారిపల్లె తదితర గ్రామాలలో ఆశించిన లక్ష్యాలు రాకపోవడంతో సంబందిత పీల్డ్ అసిస్టెంట్లును వేదికపైకి పిలిచి మందలించారు.అదేవిధంగా కందుకూరు మండలంలో కందుకూరు,ఒగూరు,విక్కిరాలపేట,అనంతసాగరం, కొండికందుకూరు, శ్రీరంగరాజపురం తదితర గ్రామాలు, గుడ్లూరు మండలంలో గుడ్లూరు,రోళ్లపాడు బసిరెడ్డిపాలెం, దారకానిపాడు,దప్పలంపాడు,రావూరు,తదితర గ్రామాలులింగసముద్రం మండలంలో వీఆర్‌కోట, పెదపవని,చినపవని,అంగిరేకులపాడు,అన్నెబోయినపల్లె,వేమదరమెట్లపాలెం,యర్రారెడ్డిపాలెం, లింగసముద్రం గ్రామాలో నిర్దేశించిన మేరకు కూలీల చేత పనిచేయించడంలో విఫలమైనట్లు సమీక్షలో గమనించారు.ఇందుకు కారణాలేమిటని సంబందిత సిబ్బందిని వేదకివద్దకు పిలిచి ప్రశ్నించారు. కొందరు పీల్డ్‌అసిస్టెంట్లు లేకపోవడం,మరికొందరు గ్రామాల్లో తిరునాళ్ల సందర్భంగా జనం పనికిరావడంలేదని మరికొందరు పనులు దూరంగా ఉండడమని, ఇంకొందరు పనులు ఎంపిక జరగలేదని రకరకాల కారణాలును వివరించారు.వీటిపై ఆయన ఆయా గ్రామాల ఏపీవో,ఈసీలను వివరణ కోరారు.

### తొలగించేందుకు చర్యలు :

నిర్దేశిత లక్ష్యాలను పూర్తిచేయని పీల్డ్ అసిస్టెంట్లును తొలగించెందకు చట్టపర చర్యలు తీసుకుంటామని పీడీ తెలిపారు.వ్యక్తిగత కారణాల వలన ఫీల్డ్ అసిస్టెంట్ అందుబాటులో లేకపోతే వందలాదిమందికి పనికల్పించరా అని ఆయన ప్రశ్నించారు. టీఏలు,సీనియర్ మేట్‌లు తదితర ప్రత్యామ్నాయ సిబ్బందితో పనులు కొనసాగించాలి కదా అని ఏపీవోలనుద్దేశించి అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవోలు సమీర్‌బాషా,అబ్దుల్లా, వెంకటేశ్వర్లుతోపాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# కందుకూరులో వైఎస్ 17వ వర్ధంతి



**కందుకూరు సెప్టెంబరు 2,ప్రభాతవార్త**
దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని కందుకూరులో వైసీపీ ఇన్‌చార్జ్ బుర్రా మధుసూదన్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం వద్దగల వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహంకు ఆయనతోపాటు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత వైఎస్ ముఖ్యమంత్రిగా పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు,బలహీన వర్గాల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలకు అండగా నిలిచారని అన్నారు. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్తు, ఫీజు రీయింబర్స్మెంట్, జలయజ్ఞం వంటి అనేక కార్యక్రమాల ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత అని కొనియాడారు.ఆయన సేవలు మరువలేమన్నారు.ఆయన అడుగుజాడల్లో ముందుకు వెళ్తున్న మాజీ ముఖ్యమంత్రిజగనన్న ముందుకు వెళ్తున్నారని తెలిపారు. వెలుగొండ ప్రాజెక్టు సభలో మానుగుంట శ్రీనివాస రెడ్డి జగన్మోహన్ రెడ్డిని తిట్టడాన్ని కందుకూరు నియోజకవర్గం ప్రతి వైయస్సార్సీపి కార్యకర్త ఖండిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గంలో నాయకులు రఫి,తోకల కొండయ్య, గంగిరెడ్డి అడ్వకేట్ కిషోర్, డా॥బద్దిపూడి జయరవు, ఉప్పుటూరి నాగేశ్వరరావు ఈదర రమేష్‌లతోపాటు పలువురు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# రేపు లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో వరలక్ష్మీ వ్రతం పూజలు



**సింగరాయకొండ, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త**
మండలంలో దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధి గాంచిన పాత సింగరాయకొండ గ్రామంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శుక్రవారం వరలక్ష్మీవ్రత మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం చైర్మన్ సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు,ఈఓ రంగా రాజులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్రతంలో పాల్గొనే భక్తులకు దేవస్థానం తరపున అమ్మవారి ప్రతిమను ఉచితంగా అందజేస్తామని పేర్కొన్నారు. పూజకు అవసరమైన సామగ్రిని భక్తులే తీసుకురావాలని సూచించారు. వ్రతంలో పాల్గొనదలచిన వారు గురువారం సాయంత్రం లోపు దేవస్థాన కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి,అమ్మవారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలు పొందాలని కోరారు.

# ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



**సింగరాయకొండ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 17వవర్ధంతి వేడుకలను బుధవారం సింగరాయకొండ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ముందుగా మండలంలోని మూలగుంటపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని ఐటీఐ కళాశాల వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద నిర్వహించిన వైయస్ఆర్ వర్ధంతి వేడుకలకు మాజీ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తొలుత కందుకూరు రోడ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు మసనం వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ వైఎస్సార్ పేదలు, రైతులు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి విశేష కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరు సాయికోటి, సీహెచ్ సురేష్, సిరిమల్లె రమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నవోదయ హాస్టల్‌కు అనుమతులు లేవు!

**- నోటీసు గడువు ముగిసినా పూర్తిస్థాయి పత్రాలు సమర్పించలేదని ఎంఈఓ వెల్లడి**

**సింగరాయకొండ, సెప్టెంబర్ 2,ప్రభాతవార్త**
శ్రీచైతన్య నవోదయ పాఠశాల హాస్టల్‌కు అవసరమైన అనుమతులు లేవని, హాస్టల్ అనుమతులకు సంబంధించిన పత్రాలను యాజమాన్యం సమర్పించలేదని ఎంఈఓ కత్తి శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. మూలగుంటపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని ఈ పాఠశాలలో తౌశిక్ అనే విద్యార్థి మృతి చెందిన ఘటన తెలిసిందే. ఈ నేపథ్యంలో హాస్టల్‌కు అనుమతులు లేవంటూ తౌశిక్ తల్లి మోలాబీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మండల విద్యాశాఖ అధికారులు స్పందించారు. హాస్టల్ అనుమతులకు సంబంధించిన పత్రాలను ఏడు రోజుల్లో సమర్పించాలని ఎంఈఓ గత వారం యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు. ఆ గడువు గత సోమవారంతో ముగిసింది.అయితే హాస్టల్‌లో ఫైర్ సేఫ్టీకి సంబంధించిన వివరాలతో పాటు విద్యార్థులకు కల్పిస్తున్న వసతుల సంఖ్యను మాత్రమే యాజమాన్యం తెలియజేసిందని ఎంఈఓ చెప్పారు. హాస్టల్ అనుమతులకు సంబంధించిన మిగతా పత్రాలను సమర్పించలేదన్నారు.ఈ అంశంపై జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక అందించి, వారి ఆదేశాల మేరకు తదుపరి హాస్టల్ పై చర్యలు తీసుకుంటామని ఎంఈఓ కత్తి శ్రీనివాసరావు తెలిపారు.

# పొన్నలూరులో జనసేనాని జన్మదిన సంబరాలు



**పొన్నలూరు,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం పొన్నలూరు మండలంలో జనసేన పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల జనసేన పార్టీ నాయకులు యనమందల మాల్యాద్రి ఆధ్వర్యంలో చెరుకూరు అడ్డరోడ్డు సమీపంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో పవన్ కళ్యాణ్ పేరిట ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయం నుంచి జనసేన నాయకులు, వీరమహిళలు, కార్యకర్తలు, అభిమానులు ర్యాలీగా బయలుదేరి మండల జనసేన పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు.అక్కడ కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, వీరమహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మాగుంట వ్యాఖ్యలకు వైసీపీ నేతల ఖండన





**కందుకూరు సెప్టెంబరు 2,ప్రభాతవార్త**
వెలుగొండ ప్రాజక్టు ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను కందుకూరు నియోజకవర్గ వైసీపీ రైతు విభాగం అధ్యక్షులు నలమోతు చంద్రమౌళి,వైసీపీ సీనియర్ నేత చింతలపూడి రవీంద్రలు కందుకూరులో తీవ్రంగా ఖండించారుఈ సందర్భంగా ఆయన ఉపయోగించిన బాష అప్రజాస్వామికమన్నారు.మాజీ ముఖ్యమంత్రి,ఒకపార్టీ అధినేతను ఏకవచనంతో 'వాడు-మూర్ఖుడు' అనే పదాలతో వ్యాఖ్యానించడం మాగుంట తీవ్ర ఆక్షేపణీయమన్నారు. ప్రకాశం జిల్లాలో మాగుంట కుటుంబానికి గల మంచిపేరు ఆయన ఉపయోగించిన ఒక పదంతో పటాపంచలైందన్నారు. ఇక మాగుంటకు జిల్లాలో ఎదురీతనే అని తెలిపారు. అదేవిధంగా కులపోడు అని ఓట్లేసి గెలిపించారని వ్యాఖ్యానించడం ఎంపీ స్థాయిలో గల ఆయన అనడం అవివేకమన్నారు. తమ సామాజికవ వర్గమే ఓట్లేసి గెలిపిస్తే ఇతరత్రా సామాజికవర్గాలు వేసిన ఓట్లు ఎమైనాయన్నారు. మాగుంట నోట అలాంటి మాటరావడంతో ఆ కుటుంబం గౌరవమర్యాదలు మంటగలిశాయని వారు పేర్కొన్నారు.అదేవిధంగా వైఎస్సార్ కుటుంబ అండతో అందలమెక్కి వారినే పరుషపదజాలం వాడడం తిన్నఇంటి వాసాలు లెక్కించడమేని రవీంద్ర అన్నారు.

# శాసన సభ డిప్యూటీ చైర్మన్ తూమాటి మాధవరావు పరామర్శ



**గుడ్లూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
గుడ్లూరు మండలంలోని అమ్మవారిపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మల్లెబోయిన మాలకొండయ్య గారి దశదిన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ తూమాటి మాధవరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాలకొండయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాధవరావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు వైసీపీ ఇన్చార్జి కనిగిరి మాజీ ఎమ్మెల్యే శ్రీ బుర్రా మధుసూదన్ యాదవ్ కూడా హాజరై మాలకొండయ్య కు నివాళులు అర్పించారు.

## నేడు చెమిడిదపాడు గ్రామంలో కలెక్టం రాజాబాబు పల్లెనిద్ర కార్యక్రమం

**గుడ్లూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
గుడ్లూరు మండలం చెమిడిదపాడు గ్రామంలో గురువారం పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పాల్గొననున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మేరకు గ్రామంలో సమస్యల పరిష్కారం కోసం గ్రామస్థుల సమస్యలు తెలుసుకుని వారికి ప్రభుత్వ సేవలు చేరువ చేయడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తోంది. అందులో భాగంగా గురువారం సాయంత్రం గ్రామస్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. రాత్రికి గ్రామంలో బస చేస్తారు. అందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# వృద్ధాశ్రమానికి అరటిగెల అందజేత



**మార్టూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవర్ స్టార్ కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా వారి అభిమానులు పూనూరు గ్రామవాస్తవ్యులు గుర్రం శ్రీనివాస్, కోటగిరి రామకృష్ణ స్థానిక అమ్మ ఆశ్రమంలోని వృద్ధులకు అరటిగెలను అందజేశారు. వారికి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

7:7.qxd 9/2/2026 11:56 PM Page 1



## మాగుంట శ్రీనివాసులరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు..

### - వైసీపీ నేతల వ్యాఖ్యలను ఖండించిన డీవీ కృష్ణారెడ్డి..



**మార్కాపురం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణంలోని జవహర్‌నగర్‌లోని తన స్వగృహంలో డీవీ కృష్ణారెడ్డి బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాగుంట శ్రీనివాసులరెడ్డిపై వైసీపీ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు.వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ఆగస్టు 31న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన సందర్భంగా గత ప్రభుత్వంపై మాగుంట శ్రీనివాసులరెడ్డి చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి విమర్శలు చేయడం తగదన్నారు. గిద్దలూరు, ఎర్రగొండపాలెం, మార్కాపురం నియోజకవర్గాల ప్రజలు లక్షా 30 వేలకుపైగా మెజారిటీ ఓట్లతో గెలిపించినప్పటికీ ప్రాజెక్టు పూర్తికాకుండానే జాతికి అంకితం అని ప్రారంభించడం పట్ల బాధతోనే వయసులో పెద్దవారైన మాగుంట శ్రీనివాసులరెడ్డి ఆ సందర్భంలో జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారని తెలిపారు. అంతేతప్ప ఎవరి కుటుంబాన్ని కించపరిచే ఉద్దేశం ఆయనకు లేదన్నారు. కృష్ణమ్మ నీళ్లు కరువు ప్రాంతం వైపు పరవళ్లు తొక్కుతూ రావడం చూసిన ఆనందం, ఉద్వేగంలోనే ఆ వ్యాఖ్యలు వచ్చాయని డీవీ కృష్ణారెడ్డి పేర్కొన్నారు.అయితే వైసీపీ నేతలు సుధాకర్‌రావు, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాగుంట కుటుంబంపై, ముఖ్యంగా మాగుంట శ్రీనివాసులరెడ్డిపై వ్యక్తిగతంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని ఆయన ఖండించారు. రాజకీయ విమర్శలు విధానాలపై ఉండాలి తప్ప వ్యక్తిగత కుటుంబ ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉండకూడదని సూచించారు.మాగుంట కుటుంబం దశాబ్దాలుగా వ్యాపార,పారిశ్రామిక, సినీ తదితర రంగాల్లో కొనసాగుతూ ప్రజలకు సేవలు అందిస్తోందని తెలిపారు. మాగుంట సుబ్బారామిరెడ్డిని 1991లో నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి రాజకీయాల్లోకి తీసుకువచ్చారని, అనంతరం మాగుంట కుటుంబం రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకుందని వివరించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వల్లే మాగుంట కుటుంబం రాజకీయాల్లోకి వచ్చిందని వైసీపీ నేతలు చెప్పడం వాస్తవం కాదన్నారు. 35 సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో మాగుంట శ్రీనివాసులరెడ్డి ఏడుసార్లు ఎన్నికల్లో పోటీ చేసి ఐదుసార్లు విజయం సాధించారని గుర్తుచేశారు. ఒకే నియోజకవర్గం నుంచి సుదీర్ఘకాలం ఎంపీగా కొనసాగడం అరుదైన విషయమని అన్నారు.ప్రజా జీవితంలో సుదీర్ఘ అనుభవం ఉన్న మాగుంట శ్రీనివాసులరెడ్డిని వ్యక్తిగతంగా దూషించడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని డీవీ కృష్ణారెడ్డి అన్నారు. వైసీపీ నాయకులు ఇకనైనా వ్యక్తిగత విమర్శలకు స్వస్తి పలికి అభివృద్ధి, ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా మాట్లాడాలని ఆయన హితవు పలికారు.

# వైయస్సార్ సేవలు చిరస్మరణీయం

### - దోర్నాలలో వైకాపాశ్రేణుల ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి



**పెద్దదోర్నాల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతిని వైకాపా దోర్నాలమండల కన్వీనర్ ఘంటా వెంకటరమణారెడ్డి, వైకాపా శ్రేణులు ఆధ్వర్యంలో దోర్నాల నటరాజ్ సెంటర్లోని వైయస్సార్ విగ్రహానికి కృష్ణా జలాలతో జలాభిషేకం చేసి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదలు, రైతులు, మహిళలు,విద్యార్థులు,బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టారని, ఆయన సేవలు చిరస్మరణీయమని, దోర్నాల మండల వైకాపా కన్వీనర్ ఘంటా. వెంకటరమణారెడ్డి కొనియాడారు. అనంతరం దోర్నాల ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అభిమానులు పాల్గొని మహానేతకు ఘన నివాళులర్పించారు.

# పేదల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్సార్

### - ప్రజల కోసం నిరంతరం పరితపించిన మహానేత వైఎస్సార్

### - ఘన నివాళులర్పించిన అన్నా రాంబాబు



**మార్కాపురం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా మార్కాపురం పట్టణంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి అన్నా రాంబాబు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా పట్టణంలోని గడియార స్తంభం సెంటర్‌లో ఏర్పాటు చేసిన మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బైక్ ర్యాలీగా తూర్పు వీధిలోని వైఎస్సార్ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజల సంక్షేమం, పేద ప్రజల అభ్యున్నతికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు సహా సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆయన పాలన సాగించారని పేర్కొన్నారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చాయని అన్నారు. ముఖ్యంగా పేదలు, రైతులు, విద్యార్థులకు ఆయన అందించిన అండను ప్రజలు ఎప్పటికీ మరచిపోలేరని పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం పరితపించిన మహానేత వైఎస్సార్ అని పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నా రాంబాబు అన్నారు. ఆయన ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి కూడా ఆదర్శమని పేర్కొన్నారు. వైఎస్సార్ పేరు, ఆయన అందించిన సేవలు ప్రజల హృదయాల్లో కలకాలం నిలిచిపోతాయని అన్నారు. మహానేత 17వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నట్లు అన్నా రాంబాబు తెలిపారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

### - కక్షలు వీడి కేసులను రాజీ చేసుకుంటే పల్లెల్లో ప్రశాంత వాతావరణం

### - అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం బాలాజీ



**మార్కాపురం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
జాతీయలోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుని తమ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని మార్కాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం బాలాజీ సూచించారు. సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్న నేపథ్యంలో మార్కాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మార్కాపురం కోర్టుల పరిధిలోని ఆరు మండలాల పోలీసు అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి బాలాజీ మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు పరస్పర కక్షలు, విభేదాలను వీడి సామరస్యపూర్వకంగా కేసులను రాజీ చేసుకోవాలని సూచించారు. కేసుల పరిష్కారం ద్వారా పల్లెల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇరు వర్గాలు ఆవేశంలో ఒకరిపై మరొకరు నమోదు చేసుకున్న రాజీపడదగిన క్రిమినల్ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. ఎక్కువ సంఖ్యలో క్రిమినల్ కేసులు రాజీ కావడం వల్ల సమాజంలో శాంతి, సౌహార్ద వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. రాజీకి అవకాశం ఉన్న క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భరణం కేసులు, బ్యాంకులకు సంబంధించిన ప్రీలిటిగేషన్ కేసులు, బీఎస్ఎన్ఎల్ ప్రీలిటిగేషన్ కేసులను కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని పరిష్కరించుకోవాలని కోరారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా పోలీసు అధికారులు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జడ్జి బాలాజీ సూచించారు. ఈ సమావేశంలో మార్కాపురం పట్టణం, త్రిపురాంతకం, వైపాలెం పోలీసు ఇన్‌స్పెక్టర్లతో పాటు ఐదు మండలాల సబ్ ఇన్‌స్పెక్టర్లు, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# బైక్ అదుపు తప్పి ఒకరికి తీవ్ర గాయాలు

### - మానవత్వం చాటుకున్న ఎస్ఐ వెంకటేశ్వరరెడ్డి



**పామూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
బైక్ అదుపుతప్పి ఒకరికి తీవ్ర గాయాలు సంఘటన జరిగింది మండలంలోని సీఎస్‌పురం–కనిగిరి మార్గమధ్యంలోని పెదగోగులపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో బుధవారం సాయంత్రం బైక్ అదుపుతప్పి మార్కాపురం బేస్తవారిపేటకు చెందినవారు వెలిగండ్ల మండలం చోడవరం బంధువుల ఇంట్లో ఫంక్షన్ కి వెళ్లి తిరిగి వస్తుండగా బైక్ అదుపుతప్పి పక్కనే ఉన్న మట్టి కుప్ప పై బైకు పడిపోవడంతో బైక్ వెనుక వైపు కూర్చున్న వ్యక్తికి గాయమై కాలు విరిగిపోయింది ప్రమాదం జరిగిన సమయంలో అ మార్గమున వస్తున్న స్థానిక ఎస్సై పి వెంకటేశ్వర రెడ్డి స్పందించి గాయాలైన వ్యక్తిని 108 అంబులెన్స్‌లో తరలించారు.



మార్కాపురం వార్త

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

### - జడ్జి బి.రూపశ్రీ

**కనిగిరి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కనిగిరి కోర్టు ఆవరణలో కనిగిరి కోర్టు పరిధిలో ఉన్న పోలీస్ అధికారులకు సమావేశం ఏర్పాటు చేసినారు.ఈ సమావేశంలో కనిగిరి మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి బి. రూపశ్రీ మాట్లాడుతూ రాజీమార్గమే రాజమార్గమని అన్నారు. కక్షిదారులు రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించు కోనేటట్లు చూడాలని పోలీస్ వారిని ఆదేశించారు. వాది,ప్రతివాదులకు లోక్ అదాలత్ పైఅవగాహన కలిగించి ఈ జాతీయలోక్ అదాలత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోని కేసులను పరిష్కరించుకోనే విధంగా పోలీస్ వారు కృషి చేయాలని అన్నారు.



## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**పర్చూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
పర్చూరులో జనసేనపార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.అనంతరం పవన్ కళ్యాణ్‌కు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో పవన్ కళ్యాణ్ మరింత విజయాలు సాధించాలనినాయకులు ఆకాంక్షించారు. ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం ఆయనకు కలగాలని కోరుకున్నారు.వేడుకల్లో జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమం సందర్భంగా పార్టీ శ్రేణులు సందడి చేశారు.



## తక్కువ నీటితో పంటల సాగుపై అవగాహన



**పర్చూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
కారంచేడు మండలం కొడవలివారిపాలెంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఏవో నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.తక్కువ వర్షపాతంనమోదవుతున్న నేపథ్యంలో తక్కువ నీటితో సాగు చేసుకునే అపరాల పంటలను రైతులు ప్రోత్సహించాలని ఏవో సూచించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకోవాలని తెలిపారు.పెసర,మినుము తదితర అపరాల పంటల సాగు విధానాలు,విత్తన ఎంపిక,ఎరువుల వినియోగం,పంటల యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించే పంటలపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొని వ్యవసాయానికి సంబంధించిన పలు అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.


# మార్కాపురం అభివృద్ధికి మరో అడుగు

### - పలు వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైన్లకు శ్రీకారం





**మార్కాపురం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణ అభివృద్ధికి మరో ముందడుగు పడింది. పట్టణంలోని పలు వార్డుల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి బుధవారం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. పట్టణంలోని ప్రతి రోడ్డును సీసీ రోడ్డుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. వార్డు వారీగా చేపట్టిన పనులు 16వ వార్డుసీసీ డ్రైన్లు..40 లక్షలుప్రారంభం,11వ వార్డుసీసీ రోడ్డు.13 లక్షలుశంకుస్థాపన,2వ వార్డు,సీసీ రోడ్డు. 43 లక్షలు శంకుస్థాపన,3వ వార్డుసీసీ రోడ్డు.9 లక్షలు ప్రారంభం,35వ వార్డుసీసీ రోడ్డు..13 లక్షలుప్రారంభం,29వ వార్డుసీసీ రోడ్డు.20 లక్షలుప్రారంభం,30వ వార్డుసీసీ రోడ్డు..10.50 లక్షలు పనులను ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని పలు వార్డుల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ల పనులకు శ్రీకారం చుట్టామని, పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు.మార్కాపురం పట్టణంలోని ప్రతి రోడ్డును సీసీ రోడ్డుగా తయారు చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అవసరమైతే జనరల్ ఫండ్ నుంచి కూడా నిధులు కేటాయించి సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణంతో పాటు ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు. కార్యక్రమాల్లో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆయా వార్డుల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు




# రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ



**చీరాల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
రీసర్వే ప్రక్రియ పూర్తయిన అనంతరం అత్యాధునిక భద్రతా ప్రమాణాలు, ప్రభుత్వ రాజముద్ర, క్యూఆర్ కోడ్‌లతో రూపొందించిన నూతన పట్టాదారు పాస్‌పుస్తకాలను చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య రైతులకు పంపిణీ చేశారు. వేటపాలెం మండలం దేశాయిపేట గ్రామ పంచాయతీ పరిధిలో వేటపాలెం గ్రామ రైతులకు, చీరాల మండలం గవినివారిపాలెం గ్రామంలో రైతులు, భూయజమానులకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ.. గతంలో జారీ చేసిన పట్టాదారు పాస్‌పుస్తకాల్లోని తప్పిదాలను సరిచేసి, ప్రభుత్వ రాజముద్రతో కొత్త పాస్‌పుస్తకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసి, రైతులకు భూమిపై హక్కులు మరింత భద్రంగా ఉండేలా చర్యలు చేపట్టిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు.రీసర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ప్రతి రైతుకు తన భూమిపై పూర్తి హక్కులు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రెవెన్యూ అధికారులు రైతులకు నిరంతరం అందుబాటులో ఉండి, క్షేత్రస్థాయిలో ఉన్న చిన్న చిన్న సమస్యలను సైతం వెంటనే పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీవో, చీరాల, వేటపాలెం తహసీల్దార్లు, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, చీరాల నియోజకవర్గ టీడీపీ రైతు విభాగ అధ్యక్షులు పోలకం చంద్రశేఖర్,సీనియర్ నాయకులు నాసిక వీరభద్రయ్య,పందిళ్లపల్లి పీఏసీఎస్ అధ్యక్షులు పల్లపోలు శ్రీనివాసరావు, దేశాయిపేట గ్రామ అధ్యక్షుడు మాచర్ల సాంబశివరావు, గవినివారిపాలెం గ్రామ అధ్యక్షుడు నక్కల వెంకటేశ్వర్లు(పండు), గ్రామ ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాలుడిని తప్పించబోయి కింద పడిన ఉపాధ్యాయుడు



**పర్చూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
పర్చూరు వైఆర్ హైస్కూల్ వద్ద బుధవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పర్చూరు ఎంపీపీఎస్ పాఠశాలలో ఎస్‌జీటీగా పనిచేస్తున్న కట్టిపోయిన రవీంద్రబాబు పాఠశాల విధులకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు.పాఠశాల సమీపంలో ఓ బాలుడు అకస్మాత్తుగా ఎదురుగా రావడంతో అతడిని తప్పించేందుకు రవీంద్రబాబు సడన్‌గా బ్రేక్ వేశారు. దీంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడటంతో ఆయనకు గాయాలైనట్లు సమాచారం.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే రవీంద్రబాబును పర్చూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం పరిస్థితిని పరిశీలించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించినట్లు తెలిపారు.ఈ ఘటనపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలల సమీపంలో విద్యార్థులు రోడ్డు దాటే సమయంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు





**కనిగిరి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని కనిగిరి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలోపలు కార్యక్రమాలు నిర్వహించారు . కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని చెక్‌పోస్టు వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో చెక్‌పోస్టు వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ విభాగాల సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు దద్దాల నారాయణ యాదవ్ పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు పార్టీ నాయకులు తెలిపారు.అలాగే చింతలపాలెం, మాచవరం, కస్తూరిరెడ్డి పైపుల ఫ్యాక్టరీ వద్ద కూడా వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించి ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మీడియా మిత్రులపై పోలీసుల దురుసు ప్రవర్తన సరికాదు

### - వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్ దద్దాల నారాయణయాదవ్ ఖండన




**కనిగిరి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా బుధవారం కనిగిరి చెక్‌పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన టెంట్లను అనుమతి లేదంటూ పోలీసులు అన్నదానం కోసం ఏర్పాటు చేసిన టెంట్లు, కుర్చీలను పోలీసులు తొలగించే క్రమంలో అక్కడికి వెళ్లిన మీడియా ప్రతినిధుల పట్ల ఎస్ఐ సందీప్, ఏఎస్ఐ శ్రీనివాసరెడ్డి దుర్భాషలాడుతూ అనుచిత వ్యాఖ్యలు దద్దాల నారాయణ యాదవ్ బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకనిగిరిలో పోలీసులు కూటమి నాయకుల ఒత్తిళ్లకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారనే భావన ప్రజల్లో కలుగుతోందని నారాయణ యాదవ్ అన్నారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంగా ఉన్న మీడియా ప్రతినిధుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించడం, దుర్భాషలాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.మీడియా మిత్రులపై పోలీసులు ఎలాంటి దాడులకు పాల్పడకుండా, వారి విధులను గౌరవించాలని కోరారు. పోలీసులు రాజకీయాలకు అతీతంగా, చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వహించాలని నారాయణ యాదవ్ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## నిజమైన నాయకుడు వేగినాటి కోటయ్య - ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం అభివృద్ధి ప్రదాత, మాజీ సమితి అధ్యక్షులు స్వర్గీయ వేగినాటి కోటయ్య 37వ వర్ధంతి పట్టణంలోని వేగినాటి కోటయ్య ఇంటి వద్ద బుధవారం జరిగింది.ఈ వర్గంతి సభకు ముఖ్యఅతిథిగా యర్రగొండ పాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ముందుగా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బస్టాండ్ సెంటర్, కొలుకుల సెంటర్ లో ఉన్నటువంటి వేగినాటి కోటయ్య రెండు విగ్రహాలకు పూల మాలలు వేసారు. ఈసందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ యర్రగొండపాలెం ఏరియకు వేగినాటి కోటయ్య గొప్పనాయకుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వేగినాటి కోటయ్య కుమారుడు శ్రీనివాస్. మండలపార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగల్‌రెడ్డి. మండల నాయకులు పేరం రమణరెడ్డి, కొప్పర్తి వెంకటరెడ్డి, అర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్తమాసు సుబ్రమణ్యం, కాపునాయకులు తోటా మహేశ్ నాయుడు, కేశనపల్లి మల్లిఖార్జున, మాగులూరి వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టుల సాకార ప్రధాత, అభివృద్ధి ఫలాల ప్రజానేత డాక్టర్ వైఎస్సార్



**యర్రగొండపాలెం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
జలయజ్ఞంతో రాష్ట్రం సుభిక్షంగా సుజాలం సుఫాలం అనే ధృడసంకల్పంతో బలంగా మారాలని ఎకబికినా 47 ప్రాజెక్టులను శంఖుస్థాపన గావించి, నిధులను కేటాయించి ప్రాజెక్టులను పరుగులెత్తించిన నిజమైన నాయకుడు దివంగతనేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని యర్రగొండపాలెం మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏకులా ముసాలారెడ్డి అన్నారు. దివంగతనేత వైఎస్సార్ 17 వర్ధంతిని పురష్కరించుకొని యర్రగొండపాలెం పట్టణంలోని శాసన సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ క్యాంపు కార్యాలయం నుంచి వైఎస్సార్ విగ్రహం వరకు భారీర్యాలీ జరిగింది. ఈర్యాలీలో యర్రగొండపాలెం మండలంలోని పలుగ్రామాలనుంచి నాయకులు, పార్టీ శ్రేణులు కదలి వచ్చారు. జోహర్ వైఎస్సార్ నినాదాలతో బస్టాండ్ సెంటర్ మారుమ్రోగింది. వైఎస్సార్ సెంటర్ సెంటర్ లోని వైఎస్సార్ విగ్రహనికి పూలమాలలను వేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ చరిత్రను ఎవరు చెరపలేరని ఆయన జీవితం ఒక చరిత్ర, ఆయన రాజకీయ జీవితం మరో చరిత్ర అని చెరిపిస్తే చెరిగేవికావాని అవి శిలా శాసనాలుగా సజీవంగా ఉంటాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రతిధి ఆయన మొదలు పెట్టిందేనని, ఆకాల మరణంతో దేవుడు సన్నిదికి చేరి ఉండక పోతే ఈరాష్ట్రం ఇంకోరకంగా ఉండి ఉండేదని పెర్కోన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కందూరి కాశీవిశ్వనాద్, జిల్లా ఉపాధ్యక్షులు ఒంగోలు మూర్తిరెడ్డి, జడ్పిటిసి విజయ బాస్కర్, రైతునాయకులు వెంకటేశ్వరరెడ్డి, పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంట నమోదుతోనే పథకాల వర్తింపు

**రాచర్ల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**
వేసిన పంట నమోదు చేసుకుంటేనే ప్రభుత్వ పథకాలు ఇన్సూరెన్స్ (పంట నష్టపరిహారం) వర్తిస్తుందని వసాయ శాఖ అధికారి షేక్ మహబూబ్ బాషా అన్నారు. మండలంలోని చోళ్ళవీడు చినగానిపల్లి గ్రామాల్లో బుధవారం ఆయన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పంటల నమోదు,నమోదు వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. స్వీయ పంట నమోదు ఏపీఏఐఎంఎస్ 2.0 ద్వారా ఎలా చేసుకోవాలో, ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోకపోతే భవిష్యత్తులో పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ వర్తించవు అనే విషయాలను రైతులకు తెలిపారు. ఎరువులు కొనుగోలుకు కూడా ఫార్మర్ మినిస్ట్రీ అవసరం అన్నారు. పంట నమోదు చేసుకొని వారు త్వరగా చేసుకోవాలన్నారు.

ong-8_ong-8.qxd 9/3/2026 12:26 AM Page 1



## ఘనంగా డాక్టర్ వైయస్సార్ వర్ధంతి వేడుకలు

**బల్లికురవ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు మండలంలోని కొప్పెరపాడు గ్రామంలో, బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహానేత విగ్రహానికి అద్దంకి వైకాపా ఇంచార్జ్ డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల సృష్టికర్త మహానేత పేద ప్రజల గుండెల్లో గూడుకట్టుకున్నారని. ఫీజు రియింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ, 108,104, సేవలు, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం, ఇలా చెప్పుకుంటూ పోతే రాష్ట్రంలోని ప్రతి సంక్షేమ కార్యక్రమం మహానేత వైయస్సార్ రూపొందించినవేనన్నారు. ఈ సందర్భంగా అన్న సంతర్పణ కొనసాగింది. మండలంలోని వివిధ గ్రామాల పార్టీ నేతలు, అభిమానులు, కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఫిజియోథెరపీ వైద్య శిబిరం

**బల్లికురవ, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



ప్రత్యేక అవసరాల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరిచేందుకు ఫిజియోథెరపీ వైద్యం ఎంతగానో సహకరిస్తుందని ఫిజియోథెరపిస్ట్ ఇందిరా ప్రియదర్శిని అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో బుధవారం ఆరుగురు ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఫిజియోథెరపీ వైద్య శిబిరం నిర్వహించారు. మాటలు సరిగా పలకలేని వారికి, ఆటిజం ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి, శారీరక కదలికలు మరింత మెరుగుపడేందుకు ఫిజియోథెరపీ వైద్యం ఎంతగానో ఉపకరిస్తుందని ఆమె తల్లిదండ్రులకు వివరించారు. శిబిరం నిర్వహించిన ప్రతిసారి తమ పిల్లలను తీసుకురావాలని వారికి సూచించారు. స్థానిక ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## కంది పంటను పరిశీలించిన ఏడిఏ

**కొండేపి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



మండలంలోని ఇలవర, కట్టవారి పాలెం గ్రామాల్లో సాగుచేసిన కంది పంటను సింగరాయకొండ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు నిర్మలా కుమారి పరిశీలించారు. బుధవారం కట్టవారిపాలెం, నేతివారిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి మాల్యాద్రి ఆధ్వర్యంలో జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏడిఏ గ్రామంలో సాగుచేసిన పలు పంటలను ఆమె స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆమె రైతులతో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఎలాంటి విపరీతంగా ఉన్నందువలన పంటలు దెబ్బతిని అవకాశాలు ఉన్నాయని రైతులు పంట నష్టపరిహారం పొందేందుకు పంటల భీమా చేసుకోవాలని ఆమె రైతులకుసూచించారు. పంటల భీమా చేసుకున్న రైతులకు నష్టపోయిన పంటలకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం లభిస్తుందని ఆమె రైతులకు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంటలు సాగు చేసుకున్న రైతులు తమ పంటను పీఎం ఏఏ ఎంఎస్ యాప్ ద్వారా రైతులు స్వయంగా తామే నమోదు చేసుకొనే వెసులుబాటు ప్రభుత్వం వారు అవకాశం కలిపించారు అని తెలిపా. పరిచారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ కుమార్ పి.కుమార్,తేజస్వి, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు

## ఘనంగా పవన్‌కల్యాణ్ పుట్టిన రోజు వేడుకలు

**ఉలవపాడు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 55వ పుట్టిన రోజు పురస్కరించుకుని జనసేన నాయకులు కరుకూరు ఎయంసి డైరెక్టర్ పక్కలగడ్డ మణికంఠ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ దేవళ్ళ భాస్కర్ రావు చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ఆయు ఆరోగ్యాలు బాగుండాలని రాష్ట్ర అభివృద్ధి తో పాటు దేశ అభివృద్ధి కొరకు కూడా ఆయన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు కేసారపు లక్ష్మణ్ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

**ఉలవపాడు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉలవపాడు లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అన్ని వర్గాల పేద ప్రజలకు, రైతాంగానికి చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు, రాష్ట్ర నాయకులు వెలిచెర్ల ధనకోటి, ఉలవపాడు టౌన్ అధ్యక్షుడు సయ్యద్ సుల్తాన్ షరీఫ్,జిల్లా నాయకులు అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, వేమూరి వెంకటేశ్వర్లు (వెంకన్న),అల్లూరి రవీంద్ర రెడ్డి, తోట రమేష్,వెలిచర్ల చంద్రశేఖర్, షేక్ ఖాదర్ భాషా,( కొఅప్పన్) కట్టా శ్రీనివాసులు,షెక్ సంధాని భాషా, నియోజకవర్గ నాయకులు పాలవెల్లి అమర్నాథ్ రెడ్డి, మర్లపాటి అధాం, సయ్యద్ ఫజల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఘన విజయానికి జనసేన నేత పవన్ కళ్యాణ్ పాత్ర విశేషం

**- ఎమ్మెల్యే విజయ్‌కుమార్**

**సంతనూతలపాడు, ప్రభాతవార్త**



రాష్ట్రంలో గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఘన విజయానికి జనసేన అధినేత నేటి డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాత్ర విశేషంగా ఉన్నట్టు సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయకుమార్ పేర్కొన్నారు. సంతనూతలపాడు మండలం పేర్నమిట్టలో బుధవారం రాత్రి జరిగిన డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మరొక ముఖ్యఅతిథిగా జనసేన జిల్లా యువ నాయకులు బాలినేని ప్రణీత్ రెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నియోజకవర్గ మాజీ సమన్వయకర్త కందుకూరి వెంకటేశ్వరరావు అలియాస్ బాబు అధ్యక్షత వహించారు. రాష్ట్రంలో నేటి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ బాబులు ప్రధాన ముఖ్య నాయకులు యని ఎమ్మెల్యే విజయ్ కుమార్ పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేన, టిడిపి, బిజెపి,నేతలు మనస్పర్థలు విడనాడి ఐక్యంగా ముందుకు కొనసాగుదామంటూ ఆయన పేర్కొన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంచి నటుడే కాకుండా , మంచి పరిపాలన దక్షులని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో జనసేన పార్టీ రాబోయే ఎన్నికల్లో మరింతగా బలోపేతం కానున్నట్టు జిల్లా జనసేన పార్టీ యువ నాయకులు బాలినేని ప్రణీత్ రెడ్డి తన ప్రసంగంలో పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ బలోపేతం కానున్నట్లు నియోజవర్గ జనసేన పార్టీ మాజీ సమన్వయకర్త కందుకూరి వెంకటేశ్వరరావు అలియాస్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును ఎమ్మెల్యే విజయ్ కుమార్, జనసేన జిల్లా యువ నాయకులు బాలినేని ప్రణీత్ రెడ్డి కట్ చేశారు. మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కామేపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు కందుకూరి వాసు, పెర్ణమిట్ట శ్రీనివాస్ పవన్‌లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్, జనసేన పార్టీ జిల్లా యువ నాయకులు బాలినేని ప్రణీత రెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ మాజీ సమన్వయకర్త కందుకూరి వెంకటేశ్వరరావు అలియాస్ బాబు లను సత్కరించారు. పెర్ణమిట్ట లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, మాజీ కార్పొరేటర్ మలగా రమేష్, జనసేన పార్టీ జిల్లా నాయకులు నాగిశెట్టి బ్రహ్మయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు కామేపల్లి శ్రీనివాసరావు, కొంజేటి ధనుష్ లు, జనసేన పార్టీ నాయకులు కందుకూరి ఆంజనేయులు, చల్లా కృష్ణ, ఇ. మధు, మేకల పూర్ణ, ఆకుల శివ,, సిహెచ్. వెంకటేశ్వర్లు, శిరీష,, పి. సాయి చరణ్, మాజీ ఎంపీపీ. వివరం గోవిందు, టిడిపి నాయకులు ప్రత్తిపాటి శ్రీనివాసరావు, నల్లూరి రవి, నూక తోటి శ్రీనివాసరావు, ప్రత్తిపాటి వెంకటేశ్వర్లు, పెసలి శ్రీనివాసరావు, మాదాల లక్ష్మణరావు, కె. హరీష్ చక్రవర్తి, తన్నీరు వెంకట్రావు, రామారావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ జన్మదిన లో భాగంగా ఎల్ఈడి. స్క్రీన్ ను ఏర్పాటు చేశారు. బాణసంచా దద్దరించారు.

## పొదుపు గ్రూపు సభ్యుల పథకాలను పరిశీలించిన సెర్ఫ్ బృందం

**సంతనూతలపాడు(మద్దిపాడు), సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



మద్దిపాడు మండలంలోని బూరెపల్లి, ఇనమనమేళ్లూరు గ్రామాల్లో పొదుపు సంఘాలకు సంబంధించి పలు పథకాలను సెర్ఫ్ బృందం పర్యటించి పరిశీలించారు. ఈ పర్యటనలో ప్రభుత్వం ద్వారా మహిళా పొదుపు సంఘాలు డిఆర్డిఏ సెర్ఫ్ సంస్థ ద్వారా చేస్తున్నటువంటి కార్యక్రమాల అభివృద్ధి ప్రణాళికని పరిశీలించడంలో భాగంగా రాష్ట్రం నుంచి సెర్ఫ్ సంస్థ డైరెక్టర్ శివ కుమార్, జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి.నారాయణ సెర్ఫ్ అడిషనల్ డైరెక్టర్ చిరంజీవి మద్దిపాడు మండలంలోని ఎంపిక చేయబడినటువంటి సంఘాల వద్దకు వచ్చి మహిళా సంఘా లు బ్యాంకు లింకేజీ,స్త్రీ నిధి ఉన్నతి, సి. ఐ.ఎఫ్. ద్వారా తీసుకున్నటువంటి రుణాలు ఆర్థిక పరిపుష్టత తో చేస్తున్నటువంటి జీవనోపాదులపై పరిశీలించారు. గ్రామీణ పేదరిక నిర్మూలానా సంస్థ ద్వారా చేస్తున్నటువంటి అన్ని కార్యక్రమాలను పరిశీలించడానికి మండలంలోని బూరెపల్లి, ఇనమనమెల్లూరు లోని వ్యాపార జోనోపాదులు చేసుకునేటటువంటి సంఘాల తో కలిసి మాట్లాడి వారి ఆర్థిక ప్రణాళిక గురించి వారు చేయుచున్నటువంటి కార్యక్రమాలు గురించి తెలుసుకొని సెర్ఫ్ సంస్థ ద్వారా చేస్తున్నటువంటి కృషిని అలాగే మన డబ్బులు మన లెక్కలు అనే యాప్ ద్వారా సంఘాల్లో ఉన్నటువంటి లావాదేవీల గురించి సంఘ ఆర్థిక పరమైనటువంటి అన్ని కూడా తెలుసుకుంటున్నారా అనే కార్యక్రమాన్ని వివరించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్లు అంబేద్కర్, సుభాషిని,రాంబాబు, స్త్రీనిధి డీజీఎం, ఏజీఎం, ఐబీ ఏపీఎం ఆదిశేషు, ఏపీఎం జె. నారాయణరావు, మద్దిపాడు మండల వెలుగు ఇంచార్జి ఏపీఎం బత్తుల నరేంద్ర కుమార్, సీసీలు. లక్ష్మి వెంకటసుబ్బయ్య, అరుణ, ప్రేమానందం, మోహన రావు, అకౌంటెంట్ వెంకట రత్నం, సందీప్ పాల్గొన్నారు.

## వ్యవసాయ పద్ధతులతో భూసారము పెరుగుతుంది: ఎఓ

**జె. పంగులూరు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**



మండలంలోని రేణింగవరం, కశ్యపురము గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి డి. సుబ్బారెడ్డి పొలం పిలుస్తుంది కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం గురించి రైతులకు వివరించి ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించడం వల్ల భూసారము పెరుగునని, దీనివల్ల రసాయన ఎరువులు వాడకం తగ్గించవచ్చని తెలియజేశారు. ఎల్ నినో ప్రభావం వలన వర్షాభావ పరిస్థితుల్లో సాగుచేసిన పంటల యాజమాన్యం గురించి, స్వల్పకాలిక పంటల సాగు మరియు రైతు రిజిస్ట్రేషన్, పిఎం కిసాన్ ఈ కేవైసీ, పంట నమోదు కార్యక్రమం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయకులు సాయి కృష్ణ , డి. నారాయణ స్వామి గరు మరియు ఆయా గ్రామాల్లోని రైతులు పాల్గొన్నారు.

## నిరుపేదల హృదయాలలో చెరగనిముద్ర డాక్టర్ వైయస్

**- వైకాపా సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్**

**జె.పంగులూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



నిరుపేదలకు సంక్షేమ ఫలాలతోను, వారి ఆరోగ్యలకు సంజీవినిల ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు పరచి, గృహ నిర్మాణాలతో వారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయి చెరగని ముద్ర వేసుకున్న తిరుగులేని మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని అద్దంకి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అన్నారు. మండలం ముప్పవరం గ్రామంలో రాష్ట్ర వైఎస్ఆర్సిపి బూత్ కమిటీ జాయింట్ సెక్రెటరీ పులికం కోటిరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథి అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ నేతృతంలో మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ మాట్లాడుతూ సంక్షేమానికి ఆద్యుడిగా నిలిచిన మహానేత డాక్టర్ వైఎస్సార్ అని, పేదల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నిరంతరం ప్రజల గుండెల్లో నిలిచిపోతాయని కొనియాడారు. వైఎస్సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు జంపాని రవిబాబు, అడ్డగడ్డ ఆంజనేయులు, గాదె. బ్రహ్మారెడ్డి, స్వయంపు సురేష్, షేక్ కలేషావలి, వెంకటరామిరెడ్డి, కాశం, చిలుకూరి సాంబశివరావు, గొల్లపూడి నాగేశ్వరరావు, బీభనాదం సుబ్బారెడ్డి, రంగారావు, ముప్పినేని శ్రీను, బాచిన ఆంజనేయులు, ముప్పవరం మాజీ డీలర్ రామాంజనేయులు, నాగబోయినా తిరుపతయ్య, గోపాల్ రెడ్డి, వివిధ హోదాల్లో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు, పలు గ్రామాల పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు, వైఎస్సార్ అభిమానులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో సంఖ్యలో పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడులు

**చీమకుర్తి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



చీమకుర్తి పోలీస్ స్టేషన్ చిన్న రావిపాడు గ్రామం శివారులో పేకాట శిబిరంపై పోలీసులు మెరుపుదాడి నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం ఈ పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ సీఐ కమలాకర్ ఆధ్వర్యంలో, ఎస్ఐ బి. వినోద్ బాబు, ఏఎస్ఐ షేక్ మహబూబ్ బాషా మరియు వారి సిబ్బంది ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ.45,200/ నగదు, 3 మొబైల్ ఫోన్లను రెండు మోటర్ సైకిల్లు స్వాధీనం చేసుకున్నారు. వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు నిమిత్తం చీమకుర్తి పోలీస్ స్టేషన్లో టాస్క్ ఫోర్స్ పోలీసులు అప్పగించడం అయినది

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**చీమకుర్తి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



చీమకుర్తి పట్టణంలోని దిన్నెపురంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో జనసైనికులు, పార్టీ అభిమానులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. సమాజ సేవలో భాగంగా రక్తదానం చేయడం అభినందనీయమని పార్టీ నాయకులు పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి చీమకుర్తి పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు రాము మాట్లాడుతూ కొంతమంది జనసేన పార్టీలో అధికారికంగా చేరకుండానే తాము పార్టీ నాయకులమంటూ చెప్పుకుంటున్నారన్నారు. చీమకుర్తి పట్టణంలో జనసేన పార్టీకి అధికారిక కార్యాలయం దిన్నెపురంలోనే ఉందని, దిన్నెపురం మినహా మరెక్కడా పార్టీ అధికారిక కార్యాలయం లేదని ఆయన మీడియా ద్వారా స్పష్టం చేశారు. జనసేన పార్టీ పేరుతో ఎవరైనా కార్యాలయం నిర్వహిస్తున్నా, పార్టీ కార్యక్రమాలు చేపడుతున్నా వాటి విషయాన్ని పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లాలని రాము కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లపు శివ ప్రసాద్, పట్టణ అధ్యక్షులు తాతినేని శ్రీరామ్‌తో పాటు పార్టీ నాయకులు సురేష్, అనిల్, బద్దల వెంకటరావు, చందు, ప్రసాద్, రామకృష్ణ, కోటేశ్వరరావు, బాలయ్య ఆంజనేయులు, మురళి,సింగరాజు నాయుడు, శ్రీకాంత్, గౌతం తదితర పట్టణ, మండల నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## వైయస్సార్‌కు ఘన నివాళులు

**చీమకుర్తి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ డా వై.యస్. రాజశేఖర రెడ్డి 17వ వర్ధంతి చీమకుర్తిలో బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి, సంతనూతలపాడు ఇంచార్జ్ డాక్టర్ మేరుగు నాగార్జునలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. బూచేపల్లి కళ్యాణ మండపం వద్ద ఉన్న డాక్టర్ వైఎస్ఆర్, విగ్రహానికి పక్కనే ఉన్న మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి విగ్రహాలకు పూలమాలవేసి జోహార్లు అర్పించారు. పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి కూడా పూలమాలలు వేసి, పూలు చల్లి అంజలి ఘటించారు. చీమకుర్తి జడ్పిటిసి సభ్యులు వేమా శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు క్రిష్టిపాటి శేఖర్ రెడ్డి, పట్టణ పార్టీ నాయకులు భీమన వెంకట్రావు, మొగిలి శెట్టి వెంకటేశ్వర్లు, సోమా శేషాద్రి, తెల్ల మేకల గాంధీ, షేక్ కాజా తదితరులు పాల్గొన్నారు.

## వేటపాలెంలో పాస్ పుస్తకాల పంపిణీ

**వేటపాలెం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



వేటపాలెం రెవిన్యూ గ్రామ రీ సర్వే పట్టాదారు పాసు పుస్తకముల పంపిణీ కార్యక్రమాన్ని వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయితీ కార్యాలయము నందు బుధవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో మద్దులూరి మాట్లాడుతూ మీ సొంత భూములపై అధికారం మీకే ఉంటుందని, ఆ భూమికి ఇచ్చే పుస్తకాలపై గత ప్రభుత్వం వారి నాయకుని ఫోటోను ముద్రించిందని దానికి భిన్నంగా ప్రస్తుత ప్రభుత్వం ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి రీ సర్వే కార్యక్రమం ద్వారా వ్యవసాయదారుని భూమిని కచ్చితంగా కొలతలు వేసి, ప్రతి వ్యవసాయదారునికి ప్రభుత్వ రాజముద్రిక ముద్రించిన పాసుపుస్తకంను పంపిణీ చేస్తుందని తెలియజేశారు. అనంతరం పాసు పుస్తకములను పరిశీలించిన ఆయన తన చేతులు మీదుగా భూ యజమానులకు పట్టాదారు పాసు పుస్తకములను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటుగా చీరాల ఆర్టీవో నరసింహం, వేటపాలెం మండల తహసిల్దార్ గీతారాణి పార్టీ నాయకులు, వీఆర్వోలు, వీఆర్ఏలు, పంచాయితీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ వారోత్సవాల్లో మెడికల్ కిట్ అందజేత

**వేటపాలెం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కె సి గుప్తా జన్మ దినం పురస్కరించుకొని వాసవి క్లబ్ వారోత్సవాలు లో భాగంగా రెండవ రోజు వనిత వైష్ణవి, లెజెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును నిర్వహించారు. మండలం లోని పందిళ్ళపల్లి గ్రామంలో పమిడాల చెంచయ్య మరియు రాఘవమ్మ ట్రస్టు సహాయం తో ఈ క్యాంపు నిర్వహించారు. గత 30 సంవత్సరాల నుండి పేద రోగులకు ఉచితంగా వైద్య సేవలు చేస్తున్న ట్రస్టు నిర్వాహకులు పమిడాల సుబ్బారావు (ఎం యన్ ఓ) ను చిన్నగంజాం శాలువాతో సత్కరించి , మెడికల్ డ్రెస్సింగ్ కిట్ ను వారికి అందించినారు. ఈ కార్యక్రమంలో వనితా వైష్ణవి క్లబ్ ప్రెసిడెంట్ మాలేపాటి లక్ష్మీ తులసి, లెజెండ్స్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీరాం గోవర్ధన రావు, సెక్రెటరీ బి.ఆంజనేయులు, వాసవి క్లబ్ ఇంటర్ నేషనల్ డైరెక్టర్ చుండూరు గాయత్రి, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షుడు చుండూరు శ్రీనివాస్ రావు, పేషంట్లు, గ్రామస్తులు పాల్గొన్నారు. దాతలు , క్లబ్ లు, ఇతరుల సహాయ సహకారాల వల్ల ట్రస్టు ను సుబ్బా రావు నిర్వహిస్తున్నామన్నారు.వారి దాతృత్వ గుణమునకు ట్రస్టు వారు ప్రత్యేక ధన్యవాదములు తెలిపినారు.

## ఇకే వైసీ తప్పనిసరి కె.వి శేషారెడ్డి

**వలేటివారిపాలెం,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



మండలంలో పోలినేనిపాలెం మరియు వలేటివారిపాలెం గ్రామాల్లో "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి కె.వి. శేషారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు అవగాహన కల్పిస్తూ తక్కువ నీటితో పండే కూరగాయలు, పెసర, ఉలవలు, బొబ్బర్లు, మినుము, సజ్జతో పాటు కరువు తట్టుకునే విత్తనాలు ఎంపిక చేసుకోవాలని సాంకేతిక సూచనలు అందించారు. పీఎం కిసాన్ పథకం కింద ప్రతి విడత రూ.2,000 పొందుతున్న రైతులందరూ ఎటువంటి ఆటంకం లేకుండా ప్రయోజనాలు అందుకోవడానికి ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి స్థానిక సీ.స్. సి మీసేవ లేదా రైతు సేవా కేంద్రాలకు వెళ్లి తప్పనిసరిగా మళ్లీ ఇ.కే.వై సీ పూర్తి చేసుకోవాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు బాలకృష్ణ, సంతోష్, రైతులు తదితరులుపాల్గొన్నారు

## గ్రామాల్లో మౌలిక వసతులకు ప్రాధాన్యం: ఎమ్మెల్యే ఇంటూరి

**- 21 లక్షలతో స్మశానం అభివృద్ధి పనులు పూర్తి**

**వలేటివారిపాలెం,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త**



గ్రామాల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రాధాన్యమిస్తున్నట్లు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఎమ్మెల్యే స్వగ్రామం వలేటివారిపాలెం మండలం బడేవారిపాలెంలో 21 లక్షలతో హిందూ స్మశాన వాటికను ఆధునికరించగా బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ, జడ్పీ సీఈవో చిరంజీవి, డ్వామా పీడి జోసెఫ్ కుమార్ పాల్గొన్నారు. స్మశానం అభివృద్ధికి ఖర్చు చేసిన నిధులలో 15 లక్షలు ప్రభుత్వం నుంచి మంజూరు కాగా, ఎమ్మెల్యే 6 లక్షల రూపాయలు సొంతగా సమకూర్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోవివిధ సామాజిక వర్గాలకు చెందిన స్మశానాలను అభివృద్ధి చేయిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్మశానాల్లో జంగిల్ క్లియరెన్స్, మట్టితోలి చదును చేయడం, ప్రహరీ, షెడ్ల నిర్మాణాలు లాంటి వసతులు ఏర్పాటు చేశ్నాగత ప్రభుత్వం పంచాయతీల్లో నిధులను దారి మళ్లించడం వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోయాయని. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిందన్నారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే సబ్ కలెక్టర్ హిమవంశీ తదితరులు పెద్దసంఖ్యలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో తాసిల్దార్ లావణ్య, ఎంపీడీవో శంకరరావు, మండల టిడిపి అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహ, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికొండ సింహాద్రి, నాయకులు కొమ్మి కృష్ణ, సొసైటీ అధ్యక్షులు ఉన్నం రంగారావు, మాజీ అధ్యక్షులు ఉన్నం కోటయ్య, ఇంటూరి శంకరయ్య, పొడపాటి నరసింహం పాల్గొన్నారు.

## దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే

**వలేటివారిపాలెం,సెప్టెంబర్ 2,ప్రభాతవార్త**



మండలంలోని నలదలపూరు గ్రామంలో బత్తిన మాలకొండయ్య దశదినకర్మకు శాసనసభ్యుడు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై చిత్రపటానికి నివాళులర్పించారు. మాలకొండయ్య కుమారుడు మోహన్‌ను కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మనం కృష్ణ, బత్తిన నరేష్, మన్నం మహేశ్వరరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో అధిక సాంద్రత కలిగిన మొక్కల పెంపకానికి స్థల పరిశీలన

**వలేటివారిపాలెం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



మండలంలోని పోలినేనిపాలెం గ్రామ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, అలాగే చుండి (కేజీబీవీ), ఆదర్శ పాఠశాలలో అధిక సాంద్రత కలిగిన మొక్కల పెంపకం చేపట్టేందుకు అనువైన స్థలాలను జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రెండు పాఠశాలల్లో సుమారు 2,000 మొక్కల చొప్పున పెంచేందుకు అవసరమైన ప్రతిపాదనలు త్వరలో సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రాజెక్టు డైరెక్టర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పంచాయతీ అభివృద్ధి అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వీవీజీ-రామ్‌జీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### దావా సమన్లు

అండర్ ఆర్డర్ 5 రూల్ 1 & 5 ఆఫ్ సి.పి.సి
కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం.135/2023

చట్టా రత్తయ్య ... వాది
వర్సెస్
చట్టా తిరుపతినాయుడు
మరియు వగైరాలు.. ప్రతివాదులు
టు
డి3: చట్టా తిరుపతినాయుడు
తండ్రి చిన్న వెంకటరామయ్య
రేగులచిలక గ్రామం, సిఎస్‌పురం మండలం
మార్కాపురం జిల్లా,

పై నెంబరున వాది దావా పరిహారము కోరి మీపైన దావా దాఖలు వేసియున్నారు. గనుక మీకు ఆక్షేపణ లున్నచో తేది:09-09-2026న పగలు 10.30 గంటలకు మీరు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పైకోర్టువారి ఎదుట హాజరై తెల్పుకొనేది. లేనిచో మిమ్ములను ఎక్స్ పార్టీగా తీర్మానించబడునని తెలుసుకొనేది.

(By Order of the Court)

వాయిదా తేది: 09-09-2026

కనిగిరి
తేది:01-09-2026

ఇట్లు
అబ్దుల్ గఫార్ షేక్
పిటిషినర్ తరపు న్యాయవాది
కనిగిరి, మార్కాపురం జిల్లా.

### నోటీసు

అండర్ ఆర్డర్ 39 రూల్సు 1 & 2 అండ్ సెక్షన్ 151 ఆఫ్ సి.పి.సి
కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం.438/2023
ఓ.ఎస్.నెం.135/2023

చట్టా రత్తయ్య ... పిటీషనర్
వర్సెస్
చట్టా తిరుపతినాయుడు
మరియు వగైరాలు.. రెస్పాండెంట్స్
టు
ఆర్3: చట్టా తిరుపతినాయుడు
తండ్రి చిన్న వెంకటరామయ్య
రేగులచిలక గ్రామం, సిఎస్‌పురం మండలం
మార్కాపురం జిల్లా,

పై నెంబరున పిటిషినర్ అండర్ ఆర్డర్ 39 రూల్సు 1 & 2 అండ్ సెక్షన్ 151 ఆఫ్ సి.పి.సి మీపైన పిటిషన్ దాఖలు వేసియున్నారు. గనుక మీకు ఆక్షేపణలున్నచో తేది:09-09-2026న పగలు 10.30 గంటలకు మీరు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పైకోర్టువారి ఎదుట హాజరై తెల్పుకొనేది. లేనిచో మిమ్ములను ఎక్స్ పార్టీగా తీర్మానించబడునని తెలుసుకొనేది.

(By Order of the Court)

వాయిదా తేది: 09-09-2026

కనిగిరి
తేది:01-09-2026

ఇట్లు
అబ్దుల్ గఫార్ షేక్
పిటిషినర్ తరపు న్యాయవాది
కనిగిరి, మార్కాపురం జిల్లా.

# ఇరాన్‌పై దాడులు భద్రతకు పెనుముప్పు



## - ఎన్‌సిఒ కీలక ప్రకటన - షాంఘై సహకార సదస్సులో
## 'బిష్కెక్ డిక్లరేషన్'కు ఆమోదం - రాజకీయ దౌత్యమే పరిష్కార మార్గం :భారత్

**బిష్కెక్, సెప్టెంబరు 2:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలపై షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇరాన్‌పై జరిగిన సైనిక దాడులను ఖండిస్తూ 'బిష్కెక్ డిక్లరేషన్'ను సభ్య దేశాలు ఆమోదించాయి. ఈ చర్యలు అంతర్జాతీయ చట్టాలు, ఐక్యరాజ్యసమితి చార్టర్‌కు విరుద్ధంగా ఉన్నాయని, అంతర్జాతీయ శాంతి, భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగిస్తున్నాయని ప్రకటన పేర్కొంది. అయితే భారత్ ఈ సంయుక్త ప్రకటనకు మద్దతు తెలిపింది. అయితే భారత్ తన ద్వైపాక్షిక ప్రకటనల్లో అమెరికా, ఇజ్రాయెల్ పేర్లను నేరుగా ప్రస్తావించకుండా ఇరాన్ సార్వభౌమత్వానికి మద్దతు, సమస్యలకు రాజకీయదౌత్య పరిష్కారమే మార్గమని తన వైఖరిని కొనసాగించింది. కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరిగిన 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) శిఖరాగ్ర సమావేశంలో భారత్‌కు అనూహ్య ప్రశంసలు లభించాయి. బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో భారత్‌ను ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన దేశాల సరసన నిలిపారు. చైనా, రష్యాతో పాటు భారత్‌ను మూడు కీలక శక్తులుగా అభివర్ణించారు. ఎస్‌సిఒ వేదికపై లుకాషెంకో మాట్లాడుతూ సభ్య దేశాలన్నీ సమానమే అయినప్పటికీ, చైనా, భారత్, రష్యా మూడు అత్యంత శక్తివంతమైన దేశాలని గుర్తించాల్సి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మూడు దేశాలు ఆర్థికంగా బలమైనవి, వనరులు కలిగినవి, అణ్వస్త్ర సామర్థ్యం ఉన్న దేశాలని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యల్లో అమెరికాను ఆ మూడు దేశాల జాబితాలో ప్రస్తావించకపోవడం అంతర్జాతీయంగా ఆసక్తిని రేకెత్తించింది. ఎస్‌సిఒ సదస్సులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భద్రత, కనెక్టివిటీ, అవకాశాలపై భారత్ ప్రాధాన్యతలను వివరించారు. ఉగ్రవాదం, తీవ్రవాదం, వేర్పాటువాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలకు తావు ఉండకూడదని భారత్ మరోసారి స్పష్టం చేశారు. పాకిస్థాన్ ప్రధాని షెహ్‌బాజ్ షరీఫ్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తదితర నేతల సమక్షంలో మోడీ, ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంగా ఉపయోగించే శక్తులను ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. యుద్ధాలకు ముగింపు పలికి చర్చలు, దౌత్యం ద్వారా సమస్యలను పరిష్కరించాల్సిన అవసరాన్ని మోడీ పునరుద్ఘాటించారు. మొత్తంగా బిష్కెక్ ఎస్‌సిఒ సదస్సు.. భారత్‌ను కీలక ప్రపంచ శక్తిగా లుకాషెంకో అభివర్ణించడం, ఇరాన్ అంశంపై సంయుక్త ప్రకటన, ఉగ్రవాదంపై మోడీ స్పష్టమైన వైఖరి, రష్యాచైనాలతో భారత్ దౌత్య చర్చలు వంటి పరిణామాలతో అంతర్జాతీయంగా

## భారత్‌ను హిందూదేశంగా ప్రకటించాలి
### పద్మభూషణ్ గ్రహీత సాధ్వి రితంబర

**పూరీ, సెప్టెంబరు 2:** భారత్ సాంస్కృతిక విలువలు, సంప్రదాయాలు, జీవన విధానం పరంగా ఇప్పటికే హిందూ దేశంగా ఉందని పద్మభూషణ్ అవార్డు గ్రహీత సాధ్వి రితంభర అన్నారు. రాజకీయంగానూ భారత్‌ను హిందూ దేశంగా ప్రకటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పూరీలో బుధవారం శ్రీ జగన్నాథుడిని దర్శించుకున్న అనంతరం ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. పూరీలోని బాలియాపండాలోని సెవెన్ హిల్స్‌లో ఏడు రోజుల పాటు భాగవత కథ నిర్వహించేందుకు సాధ్వి రితంభర వచ్చారు. ఈ సందర్భంగా హిందూ రాష్ట్రం డిమాండ్‌పై జరుగుతున్న రాజకీయ చర్చపై ఆమె స్పందించారు. భారతదేశ మెజారిటీ ప్రజల ఆలోచనల్లో 'వసుధైవ కుటుంబకం' భావన ఉందన్నారు. ప్రపంచమంతా ఒకే కుటుంబమనే ఈ సిద్ధాంతాన్ని రాజకీయ పార్టీలు ప్రపంచానికి పరిచయం చేయాలని చెప్పారు. సనాతన ధర్మంలోని ప్రాథమిక సిద్ధాంతాలను ప్రోత్సహించడం ద్వారా 'వసుధైవ కుటుంబకం సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించవచ్చని సాధ్వి రితంభర అన్నారు. భారతీయ సంప్రదాయాలు, ఆచారాలు, సామూహిక చైతన్యంలో హిందూ దేశ భావన ఇప్పటికే ఉందని చెప్పారు. భారత రాజ్యాంగంలో శ్రీరామచంద్రుడి ప్రస్తావన నుంచి 'సత్యమేవ జయతే వరకు దేశ సాంస్కృతిక భావజాలం కనిపిస్తోందని ఆమె అన్నారు. హిందువుల సంక్షేమమే భారత సంక్షేమమని వ్యాఖ్యానించారు. భావాలు, ప్రవర్తన, జీవన విధానం పరంగా భారత్ హిందూ దేశంగానే ఉందని.. రాజకీయంగా కూడా హిందూ దేశంగా ప్రకటించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆవుల సంరక్షణపైనా ఆమె మాట్లాడారు. గోవధ, మహిళలపై హింస, గర్భంలోని ఆడ శిశువుల హత్య జరిగే చోట శాంతి, సంతోషం ఉండవని అన్నారు. ప్రభుత్వాలు ఇతర మార్గాల్లో ఆదాయం పొందవచ్చని.. గోమాంసం విక్రయాల ద్వారా ఆదాయం పొందడం తీవ్రమైన పాపమని వ్యాఖ్యానించారు. జగన్నాథుడి దర్శనం తనకు ఎంతో భావోద్వేగ అనుభూతిని ఇచ్చిందని సాధ్వి రితంభర తెలిపారు. పూరీ సమన్వయానికి ప్రతీకగా నిలిచే పవిత్ర క్షేత్రమని ఆమె పేర్కొన్నారు.

## బర్త్‌రైట్ సిటిజెన్‌షిప్‌కు ట్రంప్ చెక్
# నిబంధనలు మరింత కఠినం

**వాషింగ్టన్, సెప్టెంబరు 2:** అమెరికాలో పుట్టే పిల్లలకు లభించే ఆటోమేటిక్ పౌరసత్వం విషయంలో అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ యంత్రాంగం మరో సంచలన నిర్ణయానికి తెరదీస్తోంది. అమెరికాలో జన్మించిన చిన్నారులకు పాస్‌పోర్ట్ కావాలంటే ఇకపై కేవలం వారి బర్త్ సర్టిఫికేట్ మాత్రమే సరి పోదు. దరఖాస్తు చేసుకునే సమయంలో తల్లి దండ్రులు కూడా తమ పౌరసత్వాన్ని లేదా అధికారిక ఇమ్మిగ్రేషన్ హోదాను కచ్చితంగా నిరూపించుకోవాల్సి ఉంటుందనే ప్రతిపాదన వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన ముసాయిదా మార్గదర్శకాలను యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ సిద్ధం చేస్తోంది. కేవలం పిల్లలకు అమెరికా పౌరసత్వం సంపాదించడం కోసమే చాలామంది విదేశీయులు గర్భవతిగా ఉన్న సమయంలో పర్యాటక వీసాలపై యూఎస్ వస్తుంటారు.



## రామ్ మందిర్ సిఇఒగా మాజీ ఐఎఎఫ్ అధికారి జితేంద్ర మిశ్రా

**అయోధ్య, సెప్టెంబరు 2:** అయోధ్యలోని రామ్ మందిర్‌కు తొలి పూర్తికాల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా మాజీ భారత వైమానిక దళ (ఐఎఎఫ్) అధికారి జితేంద్ర మిశ్రా నియమితులయ్యారు. మొత్తం 5,585 దరఖాస్తుల నుంచి ఎంపిక చేసిన ముగ్గురు అభ్యర్థుల షార్ట్‌లిస్ట్‌లో మిశ్రాను సీఈఓగా ఎంపిక చేశారు. ఆలయ విరాళాల నిధుల దుర్వినియోగం జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఎనిమిది మంది అరెస్టు కావడం, రామ్ మందిర్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ రాజీనామా చేయడం వంటి పరిణామాల అనంతరం అయోధ్యలో ట్రస్ట్ సమావేశమైంది. ఈ సమావేశంలోనే సీఈఓ నియామకంపై నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఖాళీగా ఉన్న మూడు ట్రస్టీ పదవులను భర్తీ చేసే అంశంపైనా చర్చించారు. ట్రస్ట్ అధ్యక్షుడు మహంత్ నృత్య గోపాల్ దాస్, స్వామి కమలనయన్ దాస్, తాత్కాలిక ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ మోహన్, ట్రస్టీ మహంత్ దినేంద్ర దాస్, కోశాధికారి స్వామి గోవింద్ దేవ్ గిరి తదితరులు సమావేశానికి హాజరయ్యారు. ట్రస్ట్ మత వ్యవహారాల కమిటీలో సభ్యుడైన స్వామి కమలనయన్ దాస్ సమావేశానికి ముందు మాట్లాడుతూ ఆలయ కార్యకలాపాలు సజావుగా కొనసాగడమే తన ప్రధాన ప్రాధాన్యత అని తెలిపారు. ట్రస్ట్ డీడ్‌లో సవరణలు చేయడం, మీడియా ప్రతినిధిని నియమించడం, ఇతర పరిపాలనా అంశాలపై కూడా సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. ట్రస్ట్ అధ్యక్షుడి నివాసంలో ఈ సమావేశం జరిగింది.

## భారత్ అభివృద్ధి ఇతర దేశాలకు పాఠం!
### ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్‌బంగా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** భారత్ అభివృద్ధి ప్రయాణం ఇప్పుడు మరో దేశానికి పాఠంగా మారే స్థాయికి చేరుకుందని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా అన్నారు. భారత్ సాధించిన అనుభవాలను ఇతర దేశాలతో పంచుకునే అవకాశాలు పెరిగాయని చెప్పారు. జీ20 ఆర్థిక మంత్రుల సమావేశం సందర్భంగా ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ 2047 నాటికి వికసిత్ భారత్‌గా ఎదగాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ ప్రయాణంలో దేశ ఆర్థిక వృద్ధి మాత్రమే కాకుండా ప్రపంచ ఆర్థిక, రాజకీయ వ్యవహారాల్లో భారత్ పొందే స్థానం కూడా కీలకమని బంగా చెప్పారు. పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో ప్రభావాన్ని పెంచుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భారత్ డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ను బంగా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆధార్ నుంచి బ్యాంకు ఖాతాల వరకు ఏర్పడిన డిజిటల్ వ్యవస్థను ఇతర దేశాలు అధ్యయనం చేయవచ్చని చెప్పారు. వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగం కూడా ప్రపంచానికి ఉపయోగపడే మరో నమూనా అని అన్నారు. తాను ఇటీవల ఉత్తరప్రదేశ్లో పర్యటించినప్పుడు చిన్న రైతులకు అవసరమైన వ్యవసాయ ఇన్పుట్స్ అందించేందుకు సహకార సంఘాలు, గూగుల్, ప్రపంచ బ్యాంకు కలిసి పనిచేస్తున్న విధానాన్ని చూశానని బంగా తెలిపారు. టెక్నాలజీ సాయంతో ఈ సేవలను పెద్ద సంఖ్యలో రైతులకు చేరువ చేయడం మంచి ప్రయత్నమని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను డిజిటల్ వ్యవస్థలతో ప్రాంతీయ ఆసుపత్రులు, వైద్యులతో అనుసంధానించవచ్చని ఆయన వివరించారు. మౌలిక వసతులు, విద్య, నైపుణ్యాలు, ఆరోగ్యం, నియంత్రణ సంస్కరణలు, ప్రైవేటు పెట్టుబడుల సమీకరణ వంటి రంగాల్లో భారత్తో ప్రపంచ బ్యాంకు కలిసి పనిచేస్తోందన్నారు.

## అమెరికాలో శాశ్వత నివాసానికి 179 యేళ్ల నిరీక్షణ



**వాషింగ్టన్, సెప్టెంబరు 2:** అమెరికాలో ఉద్యోగం చేస్తూ శాశ్వత నివాసం పొందాలనుకునే భారతీయ నిపుణులకు ఎదురుచూపులు మరింత పెరిగాయి. గ్రీన్‌కార్డ్ కోసం దరఖాస్తు చేసే కొందరు భారతీయులు 179 ఏళ్ల వరకు వేచి చూడాల్సి రావచ్చని 'నేషనల్ ఫౌండేషన్ ఫర్ అమెరికన్ పాలసీ తాజా అంచనా వెల్లడించింది. అమెరికా ఇమ్మిగ్రేషన్ వ్యవస్థలో ఇతర దేశాల వారితో పోలిస్తే భారతీయులకే అత్యంత సుదీర్ఘ నిరీక్షణ ఉంటోందని తెలిపింది. డిసెంబరు 2025 నాటికి ఉద్యోగ ఆధారిత ఇమ్మిగ్రేషన్ పెండింగ్ దరఖాస్తులు 12 లక్షలు దాటాయి. వీటిలో దాదాపు 10 లక్షల మంది భారతీయులే ఉన్నారు. అంటే మొత్తం పెండింగ్ దరఖాస్తుల్లో భారతీయుల వాటా 79 శాతంగా ఉంది. జనవరి 2026 లేదా ఆ తర్వాత లేబర్ సర్టిఫికేషన్ దరఖాస్తు లేదా ఉద్యోగ ఆధారిత ఇమ్మిగ్రెంట్ పిటిషన్ దాఖలు చేసిన భారతీయులకు ఈబీ2 కేటగిరీలో గ్రీన్‌కార్డ్ రావడానికి 179 ఏళ్లు, ఈబీ3లో 38 ఏళ్లు, ఈబీ1లో 5 ఏళ్లు పట్టే అవకాశం ఉందని ఎన్ఎఫ్ఏపీ పేర్కొంది. అమెరికా చట్టాల ప్రకారం ప్రతి ఏడాది ఉద్యోగ ఆధారిత గ్రీన్‌కార్డులకు సుమారు 1.40 లక్షల పరిమితి ఉంది. ఇందులో ఉద్యోగితో పాటు అతడి కుటుంబ సభ్యులకూ గ్రీన్ కార్డులు ఉంటాయి. మరోవైపు దేశాల వారీగా కూడా కోటా పరిమితులు ఉన్నాయి. జనాభా భారీగా ఉన్న భారత్ వంటి దేశాలకు చిన్న దేశాలతో సమానంగా పరిమిత సంఖ్యలో గ్రీన్‌కార్డులు లభిస్తుండటంతో సమస్య మరింత తీవ్రమవుతోంది. చైనాకు చెందిన ఈబీ2 దరఖాస్తుదారులకు సుమారు 25 ఏళ్ల నిరీక్షణ ఉండొచ్చని ఎన్ఎఫ్ఏపీ అంచనా వేసింది. చైనా ఈబీ3 దరఖాస్తుదారులకు దాదాపు 7 ఏళ్ల సమయం పడొచ్చని తెలిపింది. భారతీయుల ఈబీ2 క్యూ ఎలా పెరిగిందో గత గణాంకాలు కూడా చెబుతున్నాయి.

2016లో 47,601 మంది భారతీయుల ఈబీ2 పిటిషన్లను యూఎస్‌సీఐఎస్ క్లియర్ చేసింది. కుటుంబ సభ్యులతో కలిపి ఇది దాదాపు 98,594 మందికి సమానం. అయితే ఆ ఏడాది కేవలం 4,407 మంది భారతీయులకే ఈబీ2 శాశ్వత నివాసం లభించింది.



## నేపాల్‌లో వరద బాధితులకు సోనూసూద్ సాయం
### వరద ఉపద్రవాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన బాలీవుడ్ నటుడు


**ముంబయి, సెప్టెంబరు 2:** బాలీవుడ్ నటుడు సోనూ సూద్ నేపాల్ వరద బాధితలకు సహాయక సామగ్రి అందిస్తున్నారు. నేపాల్‌లో ఆయన సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. నేపాల్ వెళ్లిన నటుడు సోనూ సూద్ బుధవారం ఉదయం త్రిశూలీ బజార్‌ను సందర్శించారు. సోనూసూద్ ఛారిటీ క్లబ్ తరపున ఆయన సాయం చేస్తున్నారు. ఆగస్టు 26వ తేదీన సంభవించిన వరదల్లో త్రిశూలీ నది పరివాహక ప్రాంతంలో ఉన్న త్రిశూలీ గ్రామం, బజార్ పూర్తిగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. కళ్లముందు చాలా విధ్వంసం జరిగిందని, దాని తీవ్రత మరీ అధికంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. త్రిశూలీ నదిలో బురద, బండరాళ్లతో కూడిన వరద పోటెత్తుతున్నా ఓ ఇల్లు మాత్రం చెక్కుచెదరకుండా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఆ లైట్ గ్రీన్ హౌజ్‌ను ఇప్పుడు మిరాకిల్ హౌజ్‌గా పిలుస్తున్నారు. ఆ ఇంటి సమీపానికి నటుడు సోనూ సూద్ చేరుకున్నారు. వరదల సమయంలో ఆ మిరాకిల్ ఇల్లు ఎలా సజీవంగా నిలిచిందో చూడవచ్చు అని ఆయన అన్నారు. ఆ ఇంట్లో ఆరుగురు పైకప్పుపై నిలుచుని ప్రాణాలు కాపాడుకున్నారు. సుమారు 9 గంటలు శ్రమించిన తర్వాత తాము త్రిశూలీ ప్రాంతానికి చేరుకున్నట్లు సోనూ సూద్ చెప్పాడు. ఇక్కడ చాలా మంది ఇండ్లు , కుటుంబాలు కోల్పోయారని, వారిని చూస్తుంటే బాధేస్తుందన్నారు. చాలా కఠినమైన ప్రదేశాలకు చేరుకుని, వీలైనంత సహాయం చేయనున్నట్లు సోనూ సూద్ చెప్పాడు.

## రష్యాపై అతిపెద్ద డ్రోన్లదాడి చేసి తీరుతాం: జెలెన్‌స్కీ

**కీవ్, సెప్టెంబరు 2:** రష్యాఉక్రెయిన్ యుద్ధం మరోసారి అత్యంత ఉద్రిక్త రూపం దాల్చింది. రష్యాపై మునుపెన్నడూ లేని రీతిలో అతిపెద్ద డ్రోన్ దాడులు చేయడానికి సిద్ధమైనట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించడం అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది. ఏ క్షణంలోనైనా ఈ దాడులు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున రష్యా గగనతలం పౌర విమానయానానికి ఎంతమాత్రం సురక్షితం కాదని, మాస్కోలోని విమానాశ్రయాలు కూడా తమ లక్ష్యాలలో భాగమేనని ఆయన స్పష్టం చేశారు. పౌర విమానాలు తమ టార్గెట్ కాదనే ఉద్దేశంతోనే ముందస్తుగా ఈ బహిరంగ హెచ్చరిక జారీ చేశామని, అంతర్జాతీయ విమానయాన సంస్థలు, విదేశీ ప్రభుత్వాలు ఈ పరిస్థితిని తీవ్రంగా పరిగణించి ఆ ప్రాంతంలో ప్రయాణాలను తక్షణమే నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. రష్యా స్వయంగా ప్రారంభించిన యుదత్థం వల్లే నేడు ఆ దేశానికి ఈ దుస్థితి ఎదురైందని ఆయన వ్యాఖ్యానించారు. జెలెన్‌స్కీ చేసిన ఈ బహిరంగ హెచ్చరికలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

## పిఎఫ్ ట్రస్టులకు మరోసారి కార్మికశాఖ వెసులుబాటు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ పరిధిలోని ప్రావిడెంట్ ఫండ్ ట్రస్టులకు కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ భారీ ఊరట కల్పించింది. ఆదాయపు పన్ను చట్టం కింద గుర్తింపు పొంది, ఈపీఎఫ్ చట్టం ప్రకారం అధికారిక మినహాయింపు ఉత్తర్వులు లేని పీఎఫ్ ట్రస్టుల కోసం వన్ టైమ్ పరిష్కార పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద అర్హులైన ట్రస్టులు తమ మినహాయింపు హోదాను క్రమబద్ధీకరించుకునేందుకు డిసెంబర్ 28వ తేదీ వరకు గడువు విధించింది. ఈ మేరకు 2026 జూన్ 29న కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆదాయపు పన్ను చట్టం1961 కింద గుర్తింపు ఉండి, ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్స్ అండ్ మిసిలేనియస్ ప్రొవిజన్స్ (ఈపీఎఫ్ ఎంపీ) యాక్ట్ 1952లోని సెక్షన్ 17 లేదా కోడ్ ఆన్ సోషల్ సెక్యూరిటీ (సీఓఎస్ఎస్), 2020లోని సెక్షన్ 143 కింద అధికారిక మినహాయింపు లేని పీఎఫ్ ట్రస్టులకు ఈ అమ్నెస్టీ పథకం వర్తిస్తుంది. ఇది ఒక పరివర్తన చర్యగా, ఆరు నెలల పాటు అందుబాటులో ఉంటుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. పథకం అమలుకు సంబంధించిన పూర్తి కార్యాచరణ మార్గదర్శకాలతో ఈపీఎఫ్ఓ 2026 జులై 11న ఒక సర్క్యులర్ జారీ చేసింది. ఈ పథకం ద్వారా ట్రస్టులు తమ హోదాను గడిచిన కాలానికి కూడా వర్తించేలా క్రమ బద్ధీకరించుకోవచ్చు. దీంతో పాటు కోడ్ ఆన్ సోషల్ సెక్యూరిటీ, 2020లో నిర్దేశించిన పలు నిబంధనల నుంచి కూడా మినహాయింపు లభిస్తుంది. ముఖ్యంగా కనీస ఉద్యోగుల సంఖ్య, కనీస కార్పస్ పరిమాణం, మూడేళ్ల పాటు నిబంధనలు పాటించాలనే షరతుల నుంచి ఉపశమనం కలుగుతుంది. క్రమబద్ధీకరణ తర్వాత సంబంధిత సంస్థలు మిన హాయింపు పొందిన సంస్థగా లేదా మినహాయింపు లేని సంస్థగా కొనసాగేందుకు అవకాశం ఉంటుంది. ఈ అమ్నెస్టీ పథకంపై అర్హులైన పీఎఫ్ ట్రస్టులకు అవగాహన కల్పించేందుకు ఈపీఎఫ్ఓ విస్తృత ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) వంటి వృత్తిపరమైన సంస్థల సహకారాన్ని తీసుకుంటోంది. సంస్థల చట్టబద్ధమైన, ఆడిట్‌లు చార్టర్డ్ అకౌంటెంట్లు ట్రస్టులను గుర్తించగలరన్నారు.



## మేధస్సుతోనే ఐదునిమిషాల్లో 120 దేశాల టైమ్ లెక్కింపు!
### ప్రపంచ రికార్డుసాధించిన అహ్మదాబాద్ యువకుడు

**అహ్మదాబాద్, సెప్టెంబరు 2:** నగరానికి చెందిన 21 ఏళ్ల విద్యార్థి యశ్ హేమంగ్ బక్సీ అసాధారణ మేధోసంపత్తితో ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరం, చార్ట్ లేదా ఇతర సహాయం లేకుండా కేవలం తన మెదడుతోనే 120 దేశాల స్థానిక సమయాన్ని కేవలం 5 నిమిషాల 14 సెకన్లలో లెక్కించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. అరగంట, 45 నిమిషాల తేడాలున్న సంక్లిష్టమైన టైమ్ జోన్‌లను సైతం పరిగణనలోకి తీసుకుని ఈ ఘనత సాధించడం విశేషం. ఆహ్వానితులు, రికార్డు అధికారుల సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వరల్డ్ రికార్డ్ యూనియన్ ప్రతినిధి షరీఫా హనీఫా ఈ రికార్డును అధికారికంగా ప్రకటించారు. ఇంతకుముందు కూడా యశ్ తన పేరు మీద రికార్డులు నెలకొల్పాడు. భారత కాలమానం ఆధారంగా 101 దేశాల స్థానిక సమయాన్ని 14 నిమిషాల 42 సెకన్లలో లెక్కించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించాడు. ఇప్పుడు ఆ రికార్డును తానే అధిగమించి 120 దేశాల సమయాన్ని కేవలం 5.14 నిమిషాల్లో లెక్కించి సరికొత్త బెంచ్‌మార్క్‌ను సృష్టించాడు. యశ్ ఈ ఘనత సాధించడం వెనుక అతని గురువు కమలేష్ సుర్తి మార్గదర్శకత్వం ఎంతగానో ఉంది. విద్యార్థులలోని సహజ ప్రతిభను గుర్తించి, బట్టీ పద్ధతులపై కాకుండా దానికే పదునుపెట్టడంపై ఆయన దృష్టి సారిస్తారు.


Ref B1/105/2026 dt.02.09.2026

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

**ఫారం నెం -VII**

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్ట పరిహారం పొందే హక్కు , పారదర్శకత చట్టం లో సెక్షన్ -19(1) మరియు ఆంధ్ర ప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25, సబ్ రూల్ 1 ని అనుసరించి.

**రూఢి ప్రకటన**

ఈ క్రింది సేడ్యూల్ లో నిర్దిష్ట పరచిన భూములను మరియు వాటి విస్తీర్ణం ఎ.121.16 సెంట్లు భూమిని ప్రజా ప్రయోజనముకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే నిమ్మితం ఏలూరు జిల్లా, బుట్టాయిగూడెం మండలం, అంతర్వేదిగూడెం గ్రామమునకు సంబంధించిన భూములు అవసరంయానవి స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు, రాజమహేంద్ర వరం, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు భావించి నందున 2013 వ సంవత్సరం 30 వ చట్టం లో 15 వ విభాగమునుసరించి సంబధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు, రాజమహేంద్ర వరం, వారు సంతృప్తి చెంది ఈ దిగువ సేడ్యుల్ దాఖల భూములను ప్రజా ప్రయోజనాల నిమ్మితం భూసేకరణ గావించుటకు నిర్ణయించారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ లను సమకుర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013 వ సంవత్సరం 30 వ చట్టం లో 19(1) వ విభాగమునుసరించి చేయబడినది.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు, రాజమహేంద్ర వరం, 30 వ చట్టం లో 19(1) వ విభాగమునుసరించి ఈ దిగువనుదహరించిన సేడ్యుల్ దాకలు భూములు మరియు వాటి విస్తీర్ణం ఎ.121.16సెంట్లు భూమిని ప్రజా ప్రయోజనముకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమ్మితం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

**షెడ్యూల్**

జిల్లా: ఏలూరు | మండలం : బుట్టాయిగూడెం | గ్రామం: అంతర్వేదిగూడెం

| క్రమ సంఖ్య | సర్వే నంబరు | భూసేకరణ క్రింది విస్తీర్ణం (య.సెంట్లు) | భూమి తరగతి | సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామా | భూమితో సంబంధం ఉన్న వ్యక్తి పేరు / ఆసక్తి గల వారు మరియు చిరునామా | సరిహద్దులు: తూర్పు | పడమర | ఉత్తరము | దక్షిణం | చెట్లు కట్టడములు ఇతరముల వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 485-1 | 0.87 | మెరక | దేవర మాధురి రుతు | దేవర మాధురి రుతు | 482, 483 | 493 | 489, 484 | 480, 481 | జామాయిల్ తోట, తాడి-12, వేప -10 |
| | 485-4 | 11.62 | | | | 482, 483 | 493 | 489, 484 | 480, 481 | |
| 2 | 487 | 5.68 | మెరక | దేవర సరస్వతి (లేటు) | 1.దేవర రాజారావు, 2.దేవర మాధురి రుతు, 3.దేవర ప్రేమ ప్రసాద్, 4.దేవర రజిత గ్రాసిల్ల | 448 | 448 | 448 | 486 | జామాయిల్ తోట, తాడి -5, మారుజాతి -2 |
| 3 | 509-5 | 5.12 | మెరక | దేవర రాజారావు | దేవర రాజారావు | 509-3 | 510 | 508 | 509-4 | జామాయిల్ తోట |
| 4 | 510-3 | 5.31 | మెరక | దేవర రాజారావు | దేవర రాజారావు | 509-3 | 512 | 511 | 510-2 | జామాయిల్ తోట |
| 5 | 511 | 4.67 | మెరక | దేవర రజిత గ్రాసిల్ల | దేవర రజిత గ్రాసిల్ల | 508 | 512 | 513 | 510-3 | జామాయిల్ తోట, వెదురు పొదలు -10 |
| 6 | 512-2B | 6.72 | మెరక | దేవర రజిత గ్రాసిల్ల | దేవర రజిత గ్రాసిల్ల | 510-3, 511 | 520 | 513 | R.F | జామాయిల్ తోట, టేకు -20 |
| 7 | 513-2 | 5.44 | మెరక | దేవర రజిత గ్రాసిల్ల | దేవర రజిత గ్రాసిల్ల | 507, 511 | 520 | 520 | 512 | జామాయిల్ తోట, మారుజాతి -10, టేకు -10 |
| 8 | 545-1 | 4.14 | మెరక | దేవర రాజారావు | దేవర రాజారావు | 348 | 546 | 347 | 550, 544 | జామాయిల్ తోట, మారుజాతి -18, తాడి -160, చింత -6, బోరు -1 |
| 9 | 593-2 | 5.00 | మెరక | గుగ్గులోతు ఉదయ్ లక్ష్మి | గుగ్గులోతు ఉదయ్ లక్ష్మి | 520 | 582 | 581 | 595 | బోరు-2, పామాయిల్ తోట, ఇనుప గేటు -1, విద్యు -1, ఇనుప సిమెంట్ పోల్స్ -350, PVC పైప్ లైన్, డ్రిప్ |
| 10 | 651-1 | 3.71 | మెరక | దేవర రజిత గ్రాసిల్ల | దేవర రజిత గ్రాసిల్ల | 654 | 651-3 | 651-2 | 648 | జామాయిల్ తోట, టేకు-64, కొబ్బరి-10, మామిడి-1, ఈత -2, బర్బెడ్ ఫెన్సింగ్ సిమెంట్ పోల్స్ |
| 11 | 651-2 | 2.12 | మెరక | దేవర సరస్వతి (లేటు) | 1.దేవర రాజారావు, 2.దేవర మాధురి రుతు, 3.దేవర ప్రేమ ప్రసాద్, 4.దేవర రజిత గ్రాసిల్ల | 653 | 652 | 653 | 651-1 | జామాయిల్ తోట, టేకు-53, కొబ్బరి-9, మామిడి -2, ఈత -3, బర్బెడ్ ఫెన్సింగ్ సిమెంట్ పోల్స్ |
| 12 | 653-1 | 11.14 | మెరక | దేవర మాధురి రుతు | దేవర మాధురి రుతు | 661 | 651, 652 | 662, 648 | 654 | టేకు-12, కొబ్బరి-2, తాడి-10, జామాయిల్ తోట, మామిడి -1, నుయ్యి-2 |
| 13 | 654 | 13.18 | మెరక | దేవర ప్రేమ్ ప్రసాద్ | దేవర ప్రేమ్ ప్రసాద్ | 657 | 651 | 661, 653 | 655, 656 | జామాయిల్ తోట, టేకు-65, కొబ్బరి-1, మామిడి-1, వేప-2, మారుజాతి-10, బోరు-1, షెడ్ -1, నుయ్యి -1, బర్బెడ్ ఫెన్సింగ్ సిమెంట్ |
| 14 | 658-1 | 2.74 | మెరక | దేవర రాజారావు | దేవర రాజారావు | 565 | 660 | 658-2 | 658/3 | టేకు-30, జామాయిల్ తోట, బర్బెడ్ ఫెన్సింగ్ సిమెంట్ |
| 15 | 658-2 | 4.84 | మెరక | దేవర రాజారావు | దేవర రాజారావు | 564, 648 | 660 | 659 | 658-1 | టేకు-47, జామాయిల్ తోట, వేప -2 |
| 16 | 659 | 11.27 | మెరక | దేవర సరస్వతి (లేటు) | 1.దేవర రాజారావు, 2.దేవర మాధురి రుతు, 3.దేవర ప్రేమ ప్రసాద్, 4.దేవర రజిత గ్రాసిల్ల | 648 | 662, 663, 664 | 648 | 660, 658 | టేకు-12, కొబ్బరి-12, వేప-2, తాడి-5, బర్బెడ్ ఫెన్సింగ్ సిమెంట్ పోల్స్, జామాయిల్ తోట, లిఫ్ట్ |
| 17 | 660 | 6.96 | మెరక | దేవర సరస్వతి (లేటు) | 1.దేవర రాజారావు, 2.దేవర మాధురి రుతు, 3.దేవర ప్రేమ ప్రసాద్, 4.దేవర రజిత గ్రాసిల్ల | 658 | 661 | 659 | 657 | టేకు-25, వేప-1, మారుజాతి-10, బర్బెడ్ ఫెన్సింగ్ సిమెంట్ పోల్స్, జామాయిల్ తోట, బోరు -1, తాడి -15 |
| 18 | 661-1 | 6.33 | మెరక | దేవర ప్రేమ్ ప్రసాద్ | దేవర ప్రేమ్ ప్రసాద్ | 660 | 661-2, 661 | 662 | 657, 661 | టేకు-16, బర్బెడ్ ఫెన్సింగ్ సిమెంట్ పోల్స్, జామాయిల్ తోట |
| 19 | 661-2 | 4.30 | మెరక | దేవర ప్రేమ్ ప్రసాద్ | దేవర ప్రేమ్ ప్రసాద్ | 661-1 | 653 | 662 | 654 | టేకు-6, బర్బెడ్ ఫెన్సింగ్ సిమెంట్ పోల్స్, జామాయిల్ తోట |
| మొత్తం : | | 121.16 | | | | | | | | |

ఈ భూములు ప్లాన్లు స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ వి.ఆర్ పురం యూనిట్-II, చింతూరు నందు ఉంచబడినది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో తనిఖీ చేసుకోవచ్చును.ఈ భూసేకరణ వలన నిర్వాసితులయిన ఎవ్వరును లేరు.

బొగ్గు గనులు, ఇనుప రాయి, పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరుభూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటె అటువంటి భూములలో ప్రాజెక్ట్ నిర్మాణమునకు అవసరమైన భుబాగములను మాత్రమే త్రవ్వట గాని తలగించుట గాని చేయవలెను.

Place: వి.ఆర్.పురం యూనిట్ - 2
Date : 02-09-2026

కె.ఆంజనేయులు
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు,
వి.ఆర్.పురం యూనిట్ - 2, చింతూరు.

వి.అభిషేక్ ఐ.ఎ.ఎస్
స్పెషల్ కలెక్టర్ (భూ.సే) (ఎఫ్.ఎ.సి),
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు,
రాజమహేంద్రవరం

10:10.qxd 9/2/2026 11:58 PM Page 1



# ఘనంగా వైయస్సార్ 17వ వర్ధంతి వేడుకలు



**హనుమంతునిపాడు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకుమండల అధ్యక్షుడు యక్కంటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన మండల కేంద్రంలో దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మాజీ ఎంపీపి గాయం బలరామిరెడ్డి, మండల నాయకులు పాల్గొని వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్థులు పాల్గొని మహానేత వైయస్సార్‌కి ఘన నివాళులు అర్పించారు.

# వైఎస్సార్‌కు ఘన నివాళి



**పీసీపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

పెద్దచెర్లోపల్లి మండలంలోని పెద్ద ఇర్లపాడు గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను పార్టీ శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత పార్టీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇంటలెక్చువల్ కార్యదర్శి పెద్దిరెడ్డి ఒకే రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మైలా రవణమ్మ, మండల పార్టీ ఉపాధ్యక్షుడు భూమిరెడ్డి కొండారెడ్డి, పరిమి వెంకట్రావు చౌదరి, సూరా మాల్యాద్రి, మచ్చా మాలకొండయ్య, పెరికల వెంకటేశ్వర్లు, పాతకొట్టు పిచ్చిరెడ్డి, గోపిరెడ్డి రోశిరెడ్డి, నాలి వెంకటరమణయ్య ,భోగాల బాలనరసింహారెడ్డి, కరణం మహాలక్ష్మయ్య, అద్దంకి ఆనందరావు, పెద్దిరెడ్డి పెద్దన్న, ఓబుల్ రెడ్డి, చిరిపిరెడ్డి సరస్వతి, ఉప్పుగుండ్ల శివరాం, మణ్ణం రాంబాబు, మాధవ, సానాగోవిందమ్మ, లింగాలదిన్నె జ్యోతి, మైల కొండయ్య, కోడూరి కొండారెడ్డి, చెన్నుపల్లి మహేష్, ఓంకారం, పెద నర్సా రెడ్డి, గుంటగాని గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపికైన ఇనస్ట్రక్టర్లకు నియామక పత్రాలు అందజేత



**పీసీపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పీసీపల్లి లో అకడమిక్ ఇనస్ట్రక్టర్లగా ఎంపికైన వారికి నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. స్థానిక ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ శ్రీనివాసులు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసిన విధినిర్వహణలో బాధ్యతగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపికైన ఇనస్ట్రక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మర్ ఐడీ ఉపయోగాలపై రైతులకు అవగాహన



**పీసీపల్లి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

మండలంలోని నేరేడుపల్లి, మురుగుమ్మి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి ఎన్.రంగకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ వ్యవసాయశాఖ ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం ప్రతి రైతు ఫార్మర్ ఐడిని నమోదు చేసుకోవాలని వివరించారు ..ఫార్మర్ మొబైల్ ద్వారా సులభంగా నమోదు చేసుకోవచ్చు. ఫార్మర్ ఐడి రిజిస్ట్రేషన్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయ ఆర్థిక రాయితీ పథకాలను కొనుగోలు కేంద్రాల్లో వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకోవడానికి మరియు వివిధ వ్యవసాయ పథకాలకు ఈ ఫార్మర్ ఐడి ఉపయోగపడుతుందన్నారు. ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా లభించే ఎరువుల బస్తాల గురించి మీకు ఎటువంటి సందేహాలు ఉన్న వెంటనే మన రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించినచో రైతులకు కావలసిన మేర ఎరువులను అందించుటకు అవకాశం కలదని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఆయేషా, రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# డిప్యూటీ ఎంపీడీవో పదవీ విరమణ



**వెలిగండ్ల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

వెలిగండ్ల మండల పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న బెల్లం వెంకట జనార్ధనరాజు పదవీ విరమణ కార్యక్రమం బుధవారం ఎంపీడీవో కార్యాలయంలోఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, జడ్పిటిసి సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ జనార్దన్ రాజు సేవలను కొనియాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడం అభినందనీయమన్నారు. పదవీ విరమణ అనంతరం జనార్దన్ రాజు కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని కాశిరెడ్డి, గుంటక ఆకాంక్షించారు. అనంతరం జనార్దన్ రాజు దంపతులను శాలువాతో సత్కరించారు. మండల పరిషత్ అధ్యక్షురాలు రామన మహాలక్ష్మీ, రామన తిరుపతి రెడ్డి ఇద్దరు కలిసి జనార్దన్ రాజు దంపతులను ఘనంగా సన్మానించారు. ఎంపీడీవో రెడ్డిగారి గంగాధర్, మండల పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారి షేక్ మహబూబ్ బాషా, డిప్యూటీ ఎంపీడీవో రాంప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ ఖాదర్ బాషా, జనార్దన్ రాజు తోటి ఉద్యోగస్తులు జనార్దన్ రాజు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు రామన మహాలక్ష్మమ్మ, మాజీ జెడ్పిటిసి రామన తిరుపతిరెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, ఎంపీడీవో రెడ్డిగారి గంగాధర్, డిప్యూటీ ఎంపీడీవో రాంప్రసాద్, విద్యాశాఖ అధికారులు దాస్ ప్రసాద్, దేవిరెడ్డి రామిరెడ్డి, మండల పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారి షేక్ మహబూబ్ బాషా, సీనియర్ అసిస్టెంట్ షేక్ ఖాదర్ బాషా, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది స్వర్ణ గ్రామ పంచాయతీ సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

# వైయస్సార్ అంటే ఒక చరిత్ర

**- ప్రతి సంక్షేమ పథకంలో వైయస్సార్ గుండెచప్పుడు వినిపిస్తుంది**

**- జడ్పిటిసి సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి**



**వెలిగండ్ల, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన వెలిగండ్లలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి 17 వర్ధంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ వర్ధంతి సందర్భంగా ప్రకాశం జిల్లా వైయస్సార్ పార్టీ ఉపాధ్యక్షుడు వెలిగండ్ల జడ్పిటిసి సభ్యులు మండల వైయస్సార్ పార్టీ నాయకులతో కలిసి వైయస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వెలిగండ్ల బస్టాండ్ సెంటర్లో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. 108, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు ప్రజలకు అందించిన మహానుభావుడని చనిపోయి 17 సంవత్సరాలు గడుస్తున్న ప్రజల గుండెల్లో ఇప్పటికీ జీవించే ఉన్నారని వైయస్సార్ అంటే ఒక చరిత్రని ఆయన గుర్తు చేసుకున్నారు. అనంతరం వృద్ధులకు, వికలాంగులకు, హాస్పటల్లో ఉన్న రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ పార్టీ ఉపాధ్యక్షుడు వెలిగండ్ల జడ్పిటిసి సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి, వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్లు కాకర్ల వెంకటేశ్వర్లు, పోలా సుబ్రహ్మణ్యం, ఏలికా నారాయణ, ఆవుల నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, గంజి రవీంద్రారెడ్డి, బొబ్బ వెంకటరెడ్డి, గజ్జల నాగిరెడ్డి, అద్దంకి వెంకటేశ్వర్లు, తాతపూడి నాని, గోన జేమ్స్, రమణయ్య, మరియు మండలంలోని వైఎస్ఆర్ పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు, వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు, వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమానికి హాజరై ఘనంగా నివాళులర్పించారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు



**కురిచేడు, ఆగష్టు 2, ప్రభాతవార్త**

మండలంలోని కురిచేడు, పడమరగంగవరం తదితర గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఆ పార్టీ శ్రేణులు బుధవారం నాడు ఘనంగా జరిపారు. జనసైనికులు భారీ కేక్‌లను కోసి తమ అభిమాన నాయకుడికి శుభాకాంక్షలు తెలిపారు. కురిచేడులో బరి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పడమర గంగవరంలో ఆ పార్టీ శ్రేణులు కేక్ కోసి అనంతరం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భోజన వసతికి ఉపయోగపడే కంచాలు, గ్లాసులను పంపిణీ చేశారు. గ్రామస్తులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి చిరంజీవి, పసుమర్తి గురుబాబు, పసుపులేటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వెలిగొండపై వైసీపీకి మాట్లాడే అర్హత లేదు

**- నిర్వాసితులకు ఒక్కపైసా ఇవ్వలేదు - ఎమ్మెల్యే ఉగ్ర**

**- వైసీపీ మట్టి పనులకే పరిమితమై.. ప్రాజెక్టు పూర్తయిందన్నారు**

**- కుర్చీలు సర్దుకునే మీరు.. వెలిగొండపై నీతులు చెబుతారా..?**

**- ఎంపీ మాగుంటపై చౌకబారు విమర్శలు తగవు**

**- విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి**



**కనిగిరి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

దశాబ్దాలుగా పశ్చిమ ప్రకాశం ప్రజలు ఎదురుచూస్తున్న వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి కృష్ణా జలాలను అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. వెలుగొండ ప్రాజెక్టుపై వైసీపీ నాయకులు మాట్లాడే ముందు గత ప్రభుత్వ హయాంలో నిర్వాసితులకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. బుధవారం కనిగిరి అమరావతి మైదానంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడారు.

**11 గ్రామాల ప్రజల త్యాగాలు మరువలేనివి :**

వెలుగొండ ప్రాజెక్టు కోసం 11 గ్రామాల ప్రజలు తమ భూములు, ఇళ్లు, పుట్టి పెరిగిన గ్రామాలను త్యాగం చేశారని ఉగ్ర అన్నారు. ఎన్నో ఏళ్లుగా నివసించిన ఇంటిని ఖాళీ చేయడం ఎంతటి మానసిక వేదనకు గురిచేస్తుందో ప్రతి ఒక్కరికీ తెలుసని, అలాంటిది తరతరాలుగా పుట్టి పెరిగిన ఊళ్లను వదిలి వెళ్లడం నిర్వాసితులకు మరింత బాధాకరమన్నారు. అయినప్పటికీ ప్రాజెక్టు కోసం వారు చేసిన త్యాగం గొప్పదని, వారి త్యాగాలను ఎప్పటికీ మరువబోమని చెప్పారు. నిర్వాసితుల సమస్యలను గుర్తించి వారికి రావాల్సిన పరిహారాన్ని అందించడంతో పాటు గ్రామాలను ఖాళీ చేయించడంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిందన్నారు. కేవలం 48 రోజుల్లో 626 నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్ల పరిహారం అందించడం జరిగిందని తెలిపారు. నిర్వాసితుల అవసరాలు, ఇబ్బందులను గుర్తించి అదనంగా మరో రూ.169 కోట్లు అందించామని చెప్పారు. మొత్తంగా నిర్వాసితులకు రూ.937 కోట్ల మేర ప్రయోజనం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిదేనన్నారు.

**1996లో శంకుస్థాపన.. ఇప్పుడు జలాల విడుదల :**

1996లో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వెలుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన చంద్రబాబు నాయుడు, ఇప్పుడు మళ్లీ ముఖ్యమంత్రిగా ఉండి ప్రాజెక్టు నుంచి కృష్ణా జలాలను విడుదల చేసి జాతికి అంకితం చేయడం చరిత్రలో నిలిచిపోయే ఘట్టమని ఉగ్ర అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తవడంతో పశ్చిమ ప్రకాశం ప్రజల దశాబ్దాల కల సాకారమైందన్నారు. వెలుగొండ ద్వారా కనిగిరి నియోజకవర్గంలో సుమారు 1.10 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజలకు తాగునీటి సౌకర్యం కలుగుతుందని తెలిపారు. పీసీపల్లి మండలానికి కూడా సాగు, తాగునీరు అందుతుందని చెప్పారు.

**ఫ్లోరైడ్ కష్టాలకు ముగింపు :**

కనిగిరి ప్రాంత ప్రజలను దశాబ్దాలుగా వేధిస్తున్న ఫ్లోరైడ్ సమస్యకు వెలుగొండ ప్రాజెక్టు శాశ్వత పరిష్కారం చూపనుందని ఉగ్ర అన్నారు. ఫ్లోరైడ్ నీటితో అనేక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని, ఫ్లోరోసిస్ కారణంగా ప్రజలు అనారోగ్య సమస్యలు, వైకల్యాలను ఎదుర్కొన్నారని తెలిపారు. స్వచ్ఛమైన కృష్ణా జలాలు అందుబాటులోకి రావడంతో ప్రజల ఆరోగ్య పరిస్థితులు మెరుగుపడతాయని అన్నారు. నీటి వనరులు లేక గతంలో వేలాది ఎకరాలు బీళ్లుగా మారాయని, ఉపాధి అవకాశాలు లేక ప్రజలు వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని చెప్పారు. వెలుగొండ జలాలతో ఆ పరిస్థితికి ముగింపు పలకడంతో పాటు వ్యవసాయం అభివృద్ధి చెంది స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కరువు నేలపై కృష్ణమ్మ రాసిన కొత్త చరిత్ర వెలుగొండ అని అభివర్ణించారు. మట్టి పనులు చేసి.. ప్రాజెక్టు పూర్తయిందని ప్రచారంగత వైసీపీ ప్రభుత్వ హయాంలో వెలుగొండ ప్రాజెక్టులో మట్టి పనులు చేసి, ప్రాజెక్టు పూర్తయినట్లు ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారని ఉగ్ర విమర్శించారు. జాతికి నీటిని అందించకుండానే ప్రాజెక్టును ప్రారంభించినట్లు ప్రచారం చేసుకోవడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. వైసీపీ హయాంలో నిర్వాసితులకు ఒక్క పైసా కూడా చెల్లించలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వెలుగొండ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి, అవసరమైన నిధులు కేటాయించి పనులను పూర్తి చేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 18 నెలల కాలంలో సుమారు రూ.2,025 కోట్లు కేటాయించి పనులను వేగవంతం చేశారని తెలిపారు. ప్రాజెక్టును పూర్తి చేసి కృష్ణా జలాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుందన్నారు.

**కుర్చీలు సర్దుకునే మీరు.. నీతులు చెబుతారా? :**

వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందు గత ఐదేళ్లలో కనిగిరి నియోజకవర్గానికి ఏం చేశారో ప్రజలకు చెప్పాలని ఉగ్ర ప్రశ్నించారు. వైసీపీ సమావేశాలు పూర్తయిన తరువాత కుర్చీలు సర్దుకుని వెళ్లిపోయే వారు తమకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదని ఎద్దేవా చేశారు. వెలుగొండ ప్రాజెక్టును మొదటి దశలో ప్రారంభించి జాతికి అంకితం చేసిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెలికాప్టర్‌లో వెళ్తుండగా ప్రజలు ఆనందంతో హెలికాప్టర్ వైపు చూస్తూ నమస్కరించారని చెప్పారు. ప్రజల ఆకాంక్షలు, ఆనందం ఏమిటో ఆ దృశ్యమే చాటిచెప్పిందన్నారు.

**మాగుంటపై చౌకబారు విమర్శలు తగవు :**

ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి వెలుగొండ జలాలను చూసి భావోద్వేగానికి గురై మాట్లాడిన మాటలను వైసీపీ నాయకులు రాజకీయం చేయడం సరికాదని ఎమ్మెల్యే ఉగ్ర అన్నారు. 2024లోనే కృష్ణా జలాలు వచ్చి ఉంటే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెంది ఉండేదనే ఆవేదనతో మాగుంట మాట్లాడారని చెప్పారు. ఆ సందర్భంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఉద్దేశించి ఉపయోగించిన పదం ఉద్దేశపూర్వకంగా చేసిన వ్యాఖ్య కాదన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వంలో ఎంపీలు, ఎమ్మెల్యేలుగా ఉన్నవారు టీడీపీ నాయకులను ఏకవచనంతో సంబోధించిన సందర్భాలు ఉన్నాయని, అప్పుడు వారికి మర్యాదలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. మాగుంట శ్రీనివాసులురెడ్డిపై కనిగిరిలో వైసీపీ నాయకులు చేస్తున్న చౌకబారు విమర్శలను ఖండించారు. మాగుంట నీడలో ఉండాలని భావించినవారే ఇప్పుడు ఆయనపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

**అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం :**

కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తోందని ఉగ్ర తెలిపారు. కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, కనిగిరికి రైల్వే లైన్, ఇంటింటికీ కొళాయి ద్వారా తాగునీరు, ట్రిపుల్ ఐటీతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ఆగస్టు 31న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేయడం తన జీవితంలో మరువలేని రోజని ఎమ్మెల్యే అన్నారు. వెలుగొండ జలాలతో కనిగిరి ప్రాంత రూపురేఖలు మారనున్నాయని తెలిపారు.

**వైసీపీ తప్పుడు ప్రచారాలు మానుకోవాలి :**

వెలుగొండపై వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని ఉగ్ర సూచించారు. పక్కవారిని దూషించకుండా నిర్మాణాత్మక రాజకీయాలు చేయాలని, ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఉంటే స్వాగతిస్తామని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా రాజకీయాలు చేస్తే ప్రజలు కూడా హర్షిస్తారని అన్నారు. మార్కాపురం జిల్లాకు కృష్ణా జలాలు రావడం కొందరు వైసీపీ నాయకులకు ఇష్టం లేకనే వెలుగొండ ప్రాజెక్టుపై విషప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇకనైనా వాస్తవాలను గుర్తించి ప్రజల ప్రయోజనాల కోసం మాట్లాడాలని సూచించారు. వెలుగొండ జలజాతరను విజయవంతం చేసేందుకు కనిగిరి నియోజకవర్గం నుంచి స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ఉగ్ర కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మండల అధ్యక్షుడు కొండ కృష్ణారెడ్డి, కనిగిరి పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, రాచమల్ల శ్రీనివాసరెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు అచ్చాల రవి, షేక్ రెహమాన్, రీటా ఫయాజ్ ,పాతూరు నాగ గుడిపాటి ఖాదర్, ముకుంద, బుల్ల బాల బాబు, కనుమల్ల కృష్ణారెడ్డి, బ్రహ్మం గౌడ్, గండికోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ బ్రాహ్మణ విగ్రహాల ఏర్పాటు చేసిన దామచర్ల జనార్ధన్‌ను అభినందించిన బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు

**- ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సత్కరించిన బ్రాహ్మణ ప్రముఖులు...**





**ఒంగోలు కల్చరల్ సెప్టెంబర్ 2,ప్రభాతవార్త**

ఛరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహనీయుల సేవలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఒంగోలు ఉత్తర బైపాస్ రోడ్డు కూడలి నందు ఏర్పాటుచేసిన ప్రముఖుల బ్రాహ్మణ విగ్రహాలను ఏర్పాటుచేసి జిల్లా ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి ప్రతినిధులు అభినందనలు తెలిపారు. ఒంగోలు ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటిన బహుముఖ ప్రజ్ఞాశాలి, సినీ చరిత్రలో మకుటం లేని మహారాణిగా వెలుగొందిన డాక్టర్ భానుమతి రామకృష్ణ, మహానటి గరికిపాటి వరలక్ష్మి, విద్యారంగంలో విశేష సేవలందించి బ్రాహ్మణ సమాజానికి ఉన్నత కీర్తిని తీసుకువచ్చిన బద్దిరాజు కృష్ణమూర్తి , నాట్యావధానం ద్వారా దేశవిదేశాల్లో విశేష ఆదరణ పొందిన నాట్యావధాన డాక్టర్ ధారా రామనాథశాస్త్రి పత్రికారంగంలో తన కలం ద్వారా సమాజానికి విలువైన సేవలందించిన నీలంరాజు వెంకట శేషయ్య వంటి మహనీయుల జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలిపేలా వారివిగ్రహాల ను ఏర్పాటుచేసిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొని వారి విగ్రహాలను ఆవిష్కరించడం పట్ల బ్రాహ్మణ సేవాసమితి సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం ఉదయం దామచర్ల జనార్దన్ కార్యాలయంలో దామచర్ల జనార్ధన్ కలిసి మహనీయుల విగ్రహాల ఆవిష్కరణకు విశేష కృషి చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ని బ్రాహ్మణ సేవాసమితి సభ్యులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపి ఆయనను ఘనంగా సన్మానించారు. ఇటువంటి మహనీయుల సేవలను గుర్తించి, వారి జ్ఞాపకాలను ప్రజల ముందుకు తీసుకురావడంలో చేసిన కృషిని అభినందిస్తూ దామచర్ల జనార్దన్ ను జిల్లా అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బ్రాహ్మణసేవాసమితిసభ్యులు, బ్రాహ్మణల సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే జనార్దన్ వారి సమస్యలకు సానుకూలంగా స్పందించి బ్రాహ్మణుల సమస్యలు ఏమైనా ఉన్న నా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు సి. వి .ల్ సుబ్రమణ్యం ఉపాధ్యక్షులు మద్దులూరి హరినాథ్ ప్రేమ్ నాథ్, కామరాజు గడ్డ కాశి బాబు, జాయింట్ సెక్రెటరీ ఆదిపూడి గిరిజ శంకర్ శాండిల్య , సముద్రాల భీమశంకర శాస్త్రికార్యవర్గ సభ్యులు గంజాం రంగనాథ్ మైనంపాటి సాయికుమార్ ముక్తినూతల పాటి శ్రీనివాస్, వాడ్రేవు రామ్మోహన్‌రావు, కొండపాటూరి అప్పారావు, కాళహస్తి దేవస్థానం కార్యవర్గ సభ్యురాలు కుసుమకుమారి ,పాల్గొని ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు.

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు



**పామూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కుమార్ పుట్టినరోజు వేడుకలు పామూరులోని పొట్టి శ్రీరాములు వీధిలో అభిమానులు బుధవారం ఘనంగా నిర్వహించారు. అభిమానులు పవన్ కళ్యాణ్ అభిమానులు గుత్తి సురేష్. ఓగురు ఏడుకొండలు జాతీయ బీసీ చైతన్య సమితి అధ్యక్షులు మార్కాపురం జిల్లా. గుత్తి సాయి, పవన్ టైలర్స్ యేసు రత్నం, గుత్తి అనిల్, పిక్కిలి ప్రసాదు, నర్సింగ్ బ్రహ్మయ్య, నర్సింగ్ భాను, రవి, హరి, భాష, రామారావు, గుత్తి పవన్ తదితరులు కేక్‌ను ఏర్పాటు చేసి కట్ చేశారు. పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# యూనిట్ ఇంచార్జీస్ సమావేశం



**పామూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, శాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు పట్టణ యూనిట్ ఇంచార్జి ఇరి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో యూనిట్ ఇంచార్జీస్ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో క్లస్టర్ ఇంచార్జి ఆడుసుమల్లి ప్రభాకర్ రావు మాట్లాడుతూ శాసన సభ్యులు ముక్కు ఉగ్రన్న ఆదేశాల మేరకు త్వరగా ప్రతి బూత్ పరిధిలో కుటుంబ సాధికారిక సభ్యులను, మార్పు, చేర్పులతో నియమించాలని కోరారు. ఈ సమావేశంలో మండల టిడిపి నాయకులు, పామూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, బూత్ కమిటీ ఇంచార్జీస్, టిడిపి అనుబంధ సంఘాల నాయకులు, కుటుంబ సాధికారిక సభ్యులు హాజరయ్యారు.

# అద్దంకిలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**- సింగరకొండలో ప్రత్యేక పూజలు - భారీ బైక్ ర్యాలీ**

**- నూతన పార్టీ కార్యాలయం ప్రారంభం - 1,500 మందికి అన్నదానం**









**అద్దంకి , సెప్టెంబరు, 2,ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను అద్దంకిలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కోలాహలంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. జనసేన శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, అభిమానులు భారీ సంఖ్యలో ఆయా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా బైక్‌ర్యాలీతో సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలునిర్వహించి, పార్టీ అధినేతకు ఆయురారోగ్యాలు, ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని ప్రసాదించాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం సింగరకొండ నుంచి అద్దంకి రాంనగర్ లోని నూతన జనసేన పార్టీ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జనసేన జెండాలతో, పార్టీ నినాదాలతో ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. యువత, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జనసేన పార్టీపై తమకున్న అభిమానాన్ని, అధినేత పవన్ కళ్యాణ్‌పై ఉన్న విశ్వాసాన్ని చాటుకున్నారు. రాంనగర్‌లోని నూతన జనసేన పార్టీ కార్యాలయాన్ని పార్టీ నాయకులు గనిమిశెట్టి శ్రీనివాస నరహరి కృష్ణ ప్రారంభించి, కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 1,500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు నియోజకవర్గ ఐటి కోఆర్డినేటర్ నల్లపునేని కాళేశ్వరరావు (కాళీ చరణ్), గోరంట్ల సాయి, బత్తుల చందు, సాదు వెంకటేష్,, మూరగొండి రామ కోటేశ్వరరావు, పల్లపోతుల పూర్ణ చంద్రరావు, వీరమహిళ అన్నపూర్ణ , జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు



**తాళ్లూరు, సెప్టెంబర్2,ప్రభాతవార్త**

ప్రజా ప్రయోజన పథకాల రూపకల్పనతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ నాయకులు కొనియాడారు. బుధవారం మండలం లో అన్ని గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తాళ్లూరులో ఉన్న మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి లేని లోటు తీరనిదన్నారు. పేదల కష్టాలు తెలిసిన వైఎస్సార్ వారి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. మహానేత భౌతికంగా మనకు దూరమైనా ప్రతి పేద వాడి చిరునవ్వులో సజీవంగా ఉన్నారని కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు తూము వెంకట సుబ్బారెడ్డి , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి ఐవీ సుబ్బారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మారం ఇంద్రసేనారెడ్డి, మండల ఉపాధ్యక్షులు, పులి ప్రసాద్ రెడ్డి, రైతు విభాగం అధ్యక్షులు గువ్వల వెంకట శ్రీనివాసులు రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షులు కైపు అశోక్ రెడ్డి, జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి గోపు శ్రీనివాసులురెడ్డి, జిల్లా రైతు విభాగం కార్యదర్శి సంగు కొండారెడ్డి, నియోజకవర్గం సంస్కృతి విభాగం అధ్యక్షులు జక్కుల రామకృష్ణ, తూర్పు గంగవరం గ్రామ పార్టీ అధ్యక్షులు గుజ్జుల వెంకటేశ్వరరెడ్డి, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు యత్తపు మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచులు కోట శివ లక్ష్మి, చిమాట సుబ్బారావు, చార్లస్, వెంకటరామిరెడ్డి, యూత్ వింగ్ అధ్యక్షులు కొర్రపాటి విష్ణు, మాజీ జడ్పీటీసీ లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నాయకులు కోట కృష్ణారెడ్డి, గుజ్జుల యోగిరెడ్డి, కె. శ్రీనివాసరావు, దుద్దుకూరి శ్రీనివాస్ రెడ్డి, పి. దేవదానం, అభిమానులు, పాల్గొన్నారు.

# పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి డాక్టర్ వైఎస్సార్

- దర్శి ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

**దర్శి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**





పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని దర్శి ఎమ్మెల్యే వైసీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలు అన్నారు. మాజీ సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా దర్శిలో బూచేపల్లి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా దర్శి గడియార స్తంభం సెంటర్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన దర్శి ఎమ్మెల్యే వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి. జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ. అనంతరం కురిచేడు రోడ్డు లోని కొత మిషన్ బజార్ దగ్గర ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొని పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అద్దంకి రోడ్డులో ఉన్న రెడ్డి కాంప్లెక్స్ దగ్గర వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వైసీపీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకి పేద ప్రజలకి అన్నదానం చేసిన డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి. బూచేపల్లి వెంకాయమ్మ. ఈ సందర్భంగా డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి. బూచేపల్లి వెంకాయమ్మ లు మాట్లాడుతూ పార్టీలకి అతీతంగా స్వార్థం లేని రాజకీయ నాయకుడు డాక్టర్ వైఎస్ఆర్ అని పేద ప్రజలకి ప్రతి ఒక్కరికి న్యాయం చేసిన వ్యక్తి డాక్టర్ వైఎస్ఆర్ అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి చిరస్థాయిగా పేదల గుండెల్లో నిలిచిన వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన అడుగుజాడల్లో మన ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నడుస్తున్నారని వైయస్సార్ ఆశయాల కోసం జగనన్న ఆయన అడుగుజాడల్లో నడుస్తూ పేద ప్రజలకు పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్న వ్యక్తి జగనన్న అని మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని అందరం కలిసి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు. కార్యకర్తలు, అభిమానులు, బూచేపల్లి అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# సమన్వయంతో ముందుకు వెళ్దాం - గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం దర్శి పట్టణం, క్లాక్ టవర్ సెంటర్ నందు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, కూటమి నాయకులు భారీ కేక్ కట్ చేసి అభిమానులకు, నాయకులకు పంచిపెట్టారు. బాణసంచాలు కాల్చి, క్లాక్ టవర్ సెంటర్లో పండుగ వాతావరణాన్ని నింపారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ కూటమి సఖ్యతను ఎవరు విచ్చిన్నం చేయలేరు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువ నేత నారా లోకేష్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో అభివృద్ధి ఎజెండాగా ఆంధ్ర రాష్ట్రం దశ దిశ మార్చేందుకు ఏకతాటిపై ముందుకు వెళ్తున్నారు. స్థానిక సంస్థ ఎన్నికలలో కూటమి సత్తా చాటుదాం. కూటమిని టచ్ చేసే దమ్ము ధైర్యం వైసీపీకి లేదని నిరూపిద్దాం. తదుపరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వీబి టీమ్ ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి వీబి టీమ్ అందరికీ కేక్ పంచిపెట్టిన దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, కూటమి శ్రేణులు. ఈ కార్యక్రమంలో దర్శి ఏఎంసి చైర్మన్ దారం సుబ్బారావు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు కాట్రాజు నాగరాజు, రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్ట్ మండపాకుల శ్రీనివాసరావు, దర్శి, కురిచేడు, తాళ్లూరు మండలాల టిడిపి పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, పిడతల నేమిలయ్య, మేడగం వెంకటేశ్వర రెడ్డి, దర్శి టౌన్ టిడిపి, బిజెపి, జనసేన అధ్యక్షులు చిన్నా, అమర్, కొండయ్య, దేవతి మహానంది, కోట హనుమంత రావు, ఎరువ సుబ్బారెడ్డి, గడ్డం బాలయ్య, బెల్లా శ్రీను, శ్రీనాథ్, నక్క రంగ, రాంగిరి, దత్తత్రేయ, కనకం శ్రీను, క్లస్టర్లు రాచకొండ వెంకట్రావు, నానబలా అంకయ్య, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, మహిళలు, కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# కౌలు కార్డులు పొందాలి

**ముండ్లమూరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండలంలోని మారెళ్ళ మరియు జమ్మలమడక గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శి సబ్ డివిజన్ టెక్నికల్ ఏవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులందరూ వేసిన ప్రతి పంటను ఈ క్రాప్ బుకింగ్ (పంట నమోదు )చేసుకోవాలన్నారు. అదేవిధంగా పీఎం కిసాన్ పథకానికి అర్హులైన ప్రతి రైతు కూడా ప్రతి సంవత్సరము ఈ కేవైసీ చేయించుకోవాలని రైతు ఈ కేవైసీ కొరకు దిళీది సెంటర్ లేదా రైతు సేవా కేంద్ర సిబ్బంది సంప్రదించాలన్నారు. మండల వ్యవసాయాధికారి తిరుమలరావు మాట్లాడుతూ అర్హులైన కౌలు రైతులందరూ సంబంధిత విఆర్వోని కలిసి కౌలు కార్డులు పొందాలన్నారు. ప్రతి రైతు కూడా ఫార్మర్ ఐడి కలిగి ఉండాలని ఫార్మర్ ఐడి ఉంటేనే అన్ని వ్యవసాయ పథకాలకు అర్హులవుతున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీ కీర్తి ,గ్రామ వ్యవసాయ సహాయకులు రాదామణి, బాల వెంకటయ్య మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు

# నారా లోకేష్‌కి స్వాగతం పలికిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, లలిత్ సాగర్

**దర్శి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



నరసరావుపేట లోని ఉప్పులపాడులో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం పర్యటించారు. ముందుగా నారా లోకేష్‌కి ఘనంగా స్వాగతం పలికిన దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్. పలు సంక్షేమ పథకాలను ప్రారంభించడానికి విచ్చేసిన నారా లోకేష్‌కి అంగరంగ వైభవంగా స్వాగతం పలికారు. అనంతరం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో దర్శి టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్. మరియు టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడియాల వెంకటేశ్వరరావు లు నారా లోకేష్ తోటి పలు అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# టీడీపీ బూత్ ఇన్‌చార్జిని పరామర్శించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



దర్శి పట్టణం సందువారిపాలెంలోని టిడిపి బూత్ ఇంచార్జి చిమ్మా ఆదినారాయణ ఇటీవల భుజానికి ఆపరేషన్ చేయించుకొని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా.. విషయం తెలుసుకున్న దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సందువారిపాలెంలోని వారి నివాసమునకు వెళ్లి నారాయణని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని... తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు తెలియజేశారు. లక్ష్మీతో పాటు దర్శి ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు కాట్రాజు నాగరాజు, కనకం శ్రీను, చెన్నంశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# నేడు అద్దంకి పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**అద్దంకి , సెప్టెంబరు, 2, ప్రభాతవార్త :**

అద్దంకి పట్టణంలో గురువారం విద్యుత్ అభివృద్ధి పనుల్లో భాగంగా శ్రీనగర్, చైతన్య నగర్, చిన్నగానుగుపాలెం, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం దామోదర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అద్దంకిలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

- వైఎస్ఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులు
- పల్నాడు హాస్పటల్ వద్ద ఉచితంగా నిత్యావసరాల పంపిణీ

**అద్దంకి, సెప్టెంబరు, 2, ప్రభాతవార్త :**





పేదల పక్షపాతి, రైతు బాంధవుడు, సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా వెలుగులు నింపిన మహనీయులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి డా. వై.యస్. రాజశేఖర రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు అద్దంకి నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. ఆయా కార్యక్రమాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ అశోక్ కుమార్ చింతలపూడి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఎన్‌టిఆర్ నగర్‌లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి, అనంతరం పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డాక్టర్ అశోక్ కుమార్ చింతలపూడి మాట్లాడుతూ పుట్టుక ఎంత ముఖ్యమో, మరణించిన తర్వాత మన పేరు చిరస్థాయిగా నిలుపుకోవడం కూడా అంతే ముఖ్యం. ఈ రాష్ట్రంలో ఏ గడప తొక్కినా ఒకే ఒక పేరు మారుమోగుతుంది. అదే విధంగా పల్నాడు వైద్యశాల వద్ద వైఎస్ఆర్ చిత్రపటానికి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్, ఆయన సతీమణి డాక్టర్ రమ్య హారికలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు పేద మహిళలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పేర్లు మారగలవేమో కానీ, ఆ పథకాలను పూర్తిగా తీసివేసే దమ్ము, ధైర్యం ఎవరికైనా ఉందా అని చింతలపూడి సవాల్ విసిరారు. ఎంతో మంది డాక్టర్లు, ఇంజనీర్లు బాగుపడాలంటే ముందు దేశానికి అన్నం పెట్టే రైతు బాగుండాలని భావించి, జలయజ్ఞం పేరుతో గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మహానుభావుడు వైయస్సార్ అని గుర్తుచేశారు. ప్రతి పౌరుడు బ్రతకడానికి విద్యా, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ఆరోగ్యశ్రీ అనే గొప్ప పథకాన్ని ప్రవేశపెట్టి ఎంతో మంది ప్రాణాలు కాపాడిన మహనీయుడని ప్రశంసించారు. అటువంటి మహోన్నత వ్యక్తి కడుపున పుట్టి, తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న గొప్ప నాయకుడు వైయస్ జగన్మోహన్‌రెడ్డి అని అశోక్ కుమార్ పేర్కొన్నారు. తండ్రి తీసుకువచ్చిన ఆరోగ్యశ్రీని రూ. 25 లక్షలకు పెంచారని, ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు అమ్మఒడి పథకాన్ని తీసుకొచ్చారని తెలిపారు. పిల్లల చదువులు బాగుపడాలని నాడు నేడు ద్వారా పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దారని, గ్రామాల్లోనే పాలన అందించేందుకు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి లంచ గొండితనాన్ని రూపుమాపిన ఘనత జగన్‌దేనని అన్నారు. అటువంటి జననేతపై వ్యక్తిగత విమర్శలు, దుష్ప్రచారాలు చేస్తే పార్టీ ఆధ్వర్యంలో సహించేది లేదన్నారు.

# వరిలో జింక్ ధాతు లోప నివారణ చర్యలు తీసుకోవాలి-ఎఒ

**అద్దంకి, సెప్టెంబరు, 2, ప్రభాతవార్త :**



వరిలో జింక్ ధాతు లోప నివారణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. మైలవరం, ఉప్పలపాడు గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ వరిలో జింక్ ధాతు లోపం అక్కడక్కడ గమనించడం జరిగిందని నివారణ కొరకు చిలేటెడ్ జింక్ 120 గ్రా ఎకరాకు పిచికారీ చేయాలని సూచించారు. పంట సాగు చేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ఎల్ నినో ప్రభావం వలన వర్షపాతం తక్కువ నమోదు అవుతుంది అని అపరాల పంటలు సాగు చేసుకోవాలని సూచించారు విత్తన గుళికలు అవశ్యకత గురించి తెలియజేశారు కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, ప్రకృతి వ్యవసాయ కో ఆర్డినేటర్ అశోక్ , గ్రామ వ్యవసాయ సహాయకులు పవన్ సాయి, గోవాడ సొసైటీ అధ్యక్షులు భైరపునేని వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సింగరకొండలో రాతి ముఖమండపానికి విరాళం

**అద్దంకి, సెప్టెంబరు, 2, ప్రభాతవార్త :**



సింగరకొండలోని శ్రీ పసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో బుధవారం స్వామి వారి రాతిముఖ మండపం కట్టుబడి నిమిత్తం, మార్కాపురం జిల్లాకు చెందిన పీసీ పల్లి మండలం, మారెళ్ళ గ్రామానికి చెందిన నల్లూరి తిరుపతి నాయుడు, కుమారుడు శ్రీనివాసరావు వారి మిత్రుడు వేదాల రవికుమార్ ఇరువురు పాలకమండలి సభ్యులైన నూతిప్రసాదు, గొర్రెపాటి పద్మజకి 1,01,116 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఆకుల కోటేశ్వరరావు, ఏల్చూరి గోపికృష్ణ , తమ్మన శ్రీనివాసరావు, వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చెక్కా వెంకట కేశవ, ముండ్లమూరి సురేష్, ముళ్ళమూరు రమేష్, చెరుకూరి శ్రావణే,పాల్గొన్నారు. దాతలకు అర్చకులు స్వామివారిచిత్రపటం, శేష వస్త్రము, ప్రసాదములు స్వామి వారి దర్శనం అనంతరం అందజేశారు.

# గుండ్లకమ్మ నీటితో వైఎస్సార్‌కు జలాభిషేకం

- పాల్గొన్న మాజీ మంత్రి నాగార్జున

**సంతనూతలపాడు(మద్దిపాడు), సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



దివంగత ముఖ్యమంత్రి వైయస్. రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకల్లో భాగంగా మద్దిపాడు కేంద్రంలో మండల వైసీపీ ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మాజీ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, డాక్టర్ మేరుకు నాగార్జున ఆధ్వర్యంలో గుండ్ల కమ్మ నీటితో జాలాభిషేకం చేసి ఘన నివాళులర్పించారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి తన పాలనలో గుండ్ల కమ్మ ప్రాజెక్టును ప్రారంభించడంతో ఆయా నీటిని ముఖ్యంగా వైసీపీ. మహిళలు తీసుకువచ్చి విగ్రహానికి జలభిషేకం చేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు ఎంపీపీ. వాకా అరుణ కోటిరెడ్డి, రాష్ట్ర వైసీపీ మహిళాకార్యదర్శి ఎస్. రమణమ్మ, వైస్ ఎంపీపీలు. ఎం.విజయలక్ష్మి మ్మ సంజీవరావు, పైడిపాటి వెంకట్రావు, వైసీపీ నాయకులు బెజవాడ శ్రీరామమూర్తి, జి. రవి, దుడ్డు వినోద్ కుమార్, బి. రామాంజనేయులు, పలువురు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నేతలు, మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మద్దిపాడులో రాజశేఖర్‌రెడ్డికి ఘన నివాళులు

**సంతనూతలపాడు(మద్దిపాడు), సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



మద్దిపాడు కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి వేడుకల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. సంతనూతలపాడు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పసుమర్తి సుధాకర్ ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రాజశేఖర్‌రెడ్డి పాలనలో అభివృద్ధి సంక్షేమం ముందంజలో ఉన్నట్టు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సుధాకర్ పేర్కొన్నారు. రాజశేఖర్ రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అన్ని సమస్యలపై పోరాటం చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నట్టే సుబ్బారావు, మద్దిపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంజేటి గురు బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పి. రాఘవులు, పసుమర్తి శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్వో ప్లాంటును ప్రారంభించిన దాత మున్నంగి,ఎస్పైఅజయ్ బాబు

**సంతనూతలపాడు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం మద్దులూరు హైస్కూల్లో బుధవారం నాడు ఒక లక్ష 50వేల రూపాయలు వ్యయంతో నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను దాత మున్నంగి శ్రీనివాసరావు, సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబులు ప్రారంభించారు. గత ఎంతో కాలంగా తాగు నీటి కొరకు హైస్కూల్లో విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే ఉపాధ్యాయులు, గ్రామస్తుల కోరిక మేరకు మద్దులూరు సమీపంలోని ద్వారక సీఫుడ్స్ ఎండి.మున్నంగి శ్రీనివాసరావు వీటి నిర్మాణానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.ఏ.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, దాత మున్నంగి శ్రీనివాసరావు, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సబ్ ఇన్స్పెక్టర్ అజయ్ బాబును సత్కరించారు. ఈ కార్యక్రమంలో ద్వారకా సి ఫుడ్స్ ఎండి. శ్రీనివాసరావు కుమారుడు రాకేష్, మద్దులూరు గ్రామ టిడిపి సీనియర్ నాయకులు , మాజీ సర్పంచ్ నువ్వుల మీరయ్య, గ్రామ టిడిపి అధ్యక్షులు ధర్మవరపు శ్రీనివాసరావు, టిడిపి గ్రామ కార్యదర్శి తానికొండ సింగారావు, టిడిపి నాయకులు గడ్డం సుబ్బారావు, భూమా వెంకటస్వామి, వీరయ్య, లక్ష్మీనారాయణ, అనిల్, ఉపాధ్యాయులు, ద్వారకా సి ఫుడ్స్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజన్న, జగనన్న పాలనలలో అభివృద్ధి, సంక్షేమం ముందంజ

**సంతనూతలపాడు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్. రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి పరిపాలనలలో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం ముందంజలో ఉన్నట్టు మాజీ మంత్రి , సంతనూతలపాడు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ మేరుగ నాగార్జున పేర్కొన్నారు. సంతనూతలపాడు లో బుధవారం నాడు జరిగిన మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి వేడుకల్లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సంతనూతలపాడు మండల వైసీపీ అధ్యక్షులు దుంపా చెంచి రెడ్డి అధ్యక్షత వహించారు. రాజశేఖర్ రెడ్డి పాలనలో ముఖ్యంగా 108, రాజీవ్ ఆరోగ్య శ్రీ , రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్ తదితర ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి పేద వర్గాల మన్నలను పొందారని మాజీ మంత్రి నాగర్జున తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సంతనూతలపాడు మండల వైసీపీ అధ్యక్షులు దుంపా చెంచి రెడ్డి కి మాజీ మంత్రి నాగార్జున ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. రాజన్న, జగనన్న పాలనలలో రాష్ట్రంలో మెరుగైన అభివృద్ధి, సంక్షేమం చోటు చేసుకున్నట్టు మండల వైసీపీ అధ్యక్షులు చెంచి రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం అన్నదాన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ. బుడంగుంట విజయ నాగేశ్వరరావు, మద్దిపాడు ఎంపీపీ. వాకా అరుణ కోటిరెడ్డి, జడ్పిటిసి, జిల్లా వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు దుంపా రమణమ్మ, వైస్ ఎంపీపీ. లు తన్నీరు రాగమ్మ మోహన్ రావు, మండవ సులోచన, వెంకటనారాయణ, వైసిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పల్లెపాటి రామారావు, వైసీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి గొడుగు కాలేశా, మాజీ సొసైటీ అధ్యక్షులు దుంపా ఎల్లమందరెడ్డి, బి. శివరామయ్య, వైసిపి నాయకులు ఎస్కే అల్లే సాహెబ్, నువ్వుల శ్రీనివాసరావు, రావూరి శ్రీనివాస్ రెడ్డి, బుట్టి వెంకట్రావు, తెళ్ళ సుమన్, కె.నాగాంజనేయులు, లక్ష్మణ్, వల్లెపు శ్రీనివాసరావు, కరుకు సుబ్బారావు, డాక్టర్ శ్రీనివాసరావు, కుంచాల ఆంజనేయులు, రాంబాబు, టి. శేషి రెడ్డి, దుంపా అజయ్ కుమార్ రెడ్డి, మాచవరపు వెంకట్రావు, ప్రేముల బ్రహ్మయ్య, కైలా శేషయ్య, నూక తోటి రాజేష్, ఎస్ కె.ఫాతిమా,, బాబు, రామాంజనేయులు, వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మెగా వైద్య శిబిరంలో 100 మందికి చికిత్సలు

**సంతనూతలపాడు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కె.సి.గుప్తా జయంతి వేడుకల్లో భాగంగా రెండో రోజున సంతనూతలపాడు లోని వడ్డెర పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం రోజున సంతనూతలపాడు ఆయుర్వేద హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో జరిగిన మెగా వైద్య శిబిరంలో 100 మందికి చికిత్స లందించి, మందులు పంపిణీ చేశారు. ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏ. కరుణాకర్ రావు ఈ సందర్భంగా రోగులకు చికిత్సలు అందజేశారు. మోకాలు నొప్పులు తదితర వ్యాధులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా కోఆర్డినేటర్లు వేమూరి నాగేంద్ర ప్రసాద్ రావు, గ్రంధి లక్ష్మీ మ్మప్రసాదరావు, వాసవి మహిళా అధ్యక్షురాలు వేమూరి నాగమణి, సెక్రెటరీ శిఖాకొల్లి జయశ్రీ, వాసవి క్లబ్ గౌరవ అధ్యక్షులు వేమూరి శేషారావు, కోశాధికారి పామిడి సుధాకర్, ఉపాధ్యాయులు హైమావతి, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ కరుణాకర్ రావు ను వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సత్కరించారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**సంతనూతలపాడు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



సంతనూతలపాడులో బుధవారం నాడు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల జనసేన పార్టీ అధ్యక్షులు ముద్రగడ పనింద్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఆకుపాటి సురేష్, కె.సుధాకర్, పి.వెంకటేశ్వర్లు, ఎనికెపాడు నరసింహం, తిరుమలరావు, చైతన్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వీట్స్ పంపిణీ చేశారు.

# మద్దిపాడు మండలంలో 'స్వచ్ఛ పథ' కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారిణి అనుపమ

**సంతనూతలపాడు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**



మద్దిపాడు మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి, పారిశుధ్య పనులను జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో)ఎం.అనుపమ బుధవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని మద్దిపాడు, గుండ్లాపల్లి గ్రామ పంచాయతీలలో అమలవుతున్న 'స్వచ్ఛ పథం' కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో డిపిఓ. అనుపమ పరిశీలించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ నిరంతరం మెరుగ్గా ఉండాలని సిబ్బందికి ఆమె దిశానిర్దేశం చేశారు. గుండ్లాపల్లి గ్రామంలోని 'చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని' ఎస్‌డబ్ల్యూపీసీ సందర్శించి, తడి పొడి చెత్త వేరుచేసే విధానాన్ని, ఎరువు తయారీ ప్రక్రియను డిపిఓ.అనుపమ పరిశీలించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో పీజీఆర్ఎస్ వినతుల పరిష్కారం పై డిపిఓ.అనుపమ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీవో. అనుపమ మాట్లాడుతూ. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు.. పిటిషన్ అందిన వెంటనే సంబంధిత అర్జీదారునితో నేరుగా మాట్లాడి, క్షేత్రస్థాయి విచారణ జరిపి నిబంధనల ప్రకారం వేగంగా పరిష్కరించాలన్నారు.. ప్రజల సంతృప్తే పరమావధిగా అధికారులు, పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి మద్దిపాడు ఎంపీడీవో డి.ఎస్.వి ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవో. ఆశాలక్ష్మి, మద్దిపాడు, గుళ్ళా పల్లి, గ్రామాల పంచాయతీ అభివృద్ధి అధికారులు షేక్ నూరుల్లా, మణిదీప్, పలు గ్రామాల పంచాయతీ అభివృద్ధి అదికారులు పాల్గొన్నారు.

# రూ.3కోట్లతో నిర్మించిన తారు రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే విజయ్ కుమార్

**సంతనూతలపాడు(మద్దిపాడు), సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

మద్దిపాడు మండలం పెదకొత్తపల్లి గ్రామ సమీపంలో పెర్ణమిట్ట నుండి పెద కొత్తపల్లి గ్రామం వరకు మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన తారు రోడ్డు ను బుధవారం నాడు సంతనూతలపాడు శాసనసభ్యులు గ్రామ సమీపంలో ఈ రోడ్డును పరిశీలించారు. రోడ్డు నిర్మాణం పట్ల ఎమ్మెల్యే విజయ్ కుమార్‌ను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు మండల టిడిపి అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, నియోజవర్గ టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు, అలియాస్ పి.ఎస్.ఆర్ కుంచాలరాజు, పి.శ్రీనివాసరావు, పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆట

లండన్ స్క్వాష్ క్లాసిక్: ప్రీక్వార్టర్స్‌లోకి

# అనాహత్, రామిత్

**లండన్:** భారత ఆటగాళ్లు అనాహత్ సింగ్, రమిత్ టాండన్‌లు తమ లండన్ స్క్వాష్ క్లాసిక్ ప్రచారాన్ని విజయవంతంగా ప్రారంభించారు. పీఎస్ఏ గోల్డ్ టోర్నమెంట్‌లో వరుస గేమ్‌లలో విజయం సాధించి ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోగా, వీర్ చోత్రాని బుధవారం జరిగిన తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు. మహిళల ప్రపంచ ర్యాంకింగ్‌లో 20వ స్థానంలో ఉన్న, ప్రస్తుత జూనియర్ ప్రపంచ ఛాంపియన్ అనాహత్ ఆధిపత్య ప్రదర్శన కనబరిచింది. ప్రపంచ ర్యాంకింగ్‌లో 30వ స్థానంలో ఉన్న ఈజిప్ట్ క్రీడాకారిణి మెట్వాలీని 11-3, 11-2 తేడాతో ఓడించడానికి ఆమెకు కేవలం 11 నిమిషాలు మాత్రమే పట్టింది. అనాహత్ ప్రారంభం నుండే ఆటపై పట్టు సాధించి, మెట్వాలీకి ఏ మాత్రం అవకాశం ఇవ్వలేదు.

మొతటి గేమ్‌ను వేగంగా గెలుచుకున్న అనాహత్ రెండో గేమ్‌లో కూడా అంతే ఆధిపత్యం ప్రదర్శించి తదుపరి రౌండ్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. ఇక పురుషుల విభాగంలో





ప్రపంచ 42వ ర్యామిత్ టాండన్ కూడా ఒక్క గేమ్ కూడా కోల్పోకుండా ముందంజ వేశాడు. 20 నిముషాల పాటు జరిగిన తొలి రౌండ్ పోరులో ఖతార్ కు చెందిన అబ్దుల్లా అల్-తమీమిని 11-6, 11-7 తేడాతో ఓడించాడు. రెండు గేమ్‌లలోనూ ఆధిపత్యం కొనసాగించిన టాండన్, ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకున్నాడు. అయితే, ప్రపంచ 38వ ర్యాంకర్ వీర్ చోత్రానీకి నిరాశ ఎదురైంది. హోరా హోరీగా జరిగిన స్ట్రెయిట్‌గేమ్ పోరులో స్విట్జర్లాండ్‌కు చెందిన యానిక్ విల్హెల్మీ చేతిలో అతను స్వల్పతేడాతో ఓడిపోయాడు. ప్రపంచ ర్యాంకింగ్‌లో 34వస్థానంలో ఉన్న విల్హెల్మి, రెండు గేమ్‌లను కూడా 11-9 అనే ఒకే విధమైన తేడాతో గెలుచుకుని, చోత్రాని కెరీర్‌కు అకాల ముగింపు పలికాడు.

## చైనా మాస్టర్స్‌లో శ్రీకాంత్ ముందంజ

**షెన్‌జెన్ (చైనా):** చైనా మాస్టర్స్ 2026లో భారత్ క్రీడాకారులు కిదాంబి శ్రీకాంత్ రౌండ్ 16కి చేరుకోగా, ఓటమితో లక్ష్యసేన్ టోర్నీ నుండి నిష్క్రమించాడు. ప్రపంచ మాజీ నంబర్ 1 కిదాంబి శ్రీకాంత్, బుధవారం చైనాలోని షెన్‌జెన్‌లో జరుగుతున్న టోర్నమెంట్ మొదటి రౌండ్‌లో ప్రపంచ నంబర్ 21 చి యు జెన్‌ను 21-16, 21-15 తేడాతో వరుస గేమ్‌లలో ఓడించి, బిడబ్ల్యూఎఫ్



వరల్డ్ టూర్‌లో తన మొదటి విజయాన్ని నమోదు చేసుకున్నాడు. ఇక భారత షట్లర్ లక్ష్యసేన్‌పై 21-14, 21-17 తేడాతో సునాయాసంగా స్ట్రెయిట్ గేమ్స్‌లో విజయం సాధించి విక్టర్ రెండో రౌండ్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకున్నాడు. మరోవైపు, భారత అగ్రశ్రేణి పురుషుల డబుల్స్ జోడీ సత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టిలు మలేషియాకు చెందిన ఆరిఫ్‌కాంగ్‌పై 21-11, 21-16 తేడాతో విజయం సాధించి తదుపరి రౌండ్‌కు దూసుకెళ్లారు. మహిళల సింగిల్స్‌లో, తన్వి శర్మ కూడా డెన్మార్క్‌కు చెందిన అమలీ షుల్జ్‌ను 21-16, 21-17 తేడాతో ఓడించి ఘన విజయంతో ప్రారంభించింది. అయితే, దేవికా సిహాగ్ బల్గేరియాకు చెందిన కలోయానా నల్బంటోవా చేతిలో 18-21, 15-21 తేడాతో ఓటమి పాలైంది. మిక్స్‌డ్ డబుల్స్‌లో, భారత జంట ధ్రువ్ కపిల, తనిషా క్రాస్టోలు యువ థాయ్ జంట టోన్‌రుగ్ సేహెంగ్, టోన్‌కిడ్ సేహెంగ్‌లపై 21-8, 21-9 తేడాతో ఆధిపత్యం చెలాయించి విజయం సాధించారు. మరో మిక్స్‌డ్ డబుల్స్ జంట రుత్విక గద్దె, రోహన్ కపూర్‌లు చైనీస్ తైపీ జంట గువాన్ జున్ వు, లీ చియా సిన్‌ల చేతిలో 16-21, 18-21 తేడాతో ఓడిపోయి మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించారు.



టెస్టు ర్యాంకింగ్స్‌లో..

## గిల్, బుమ్రాకు షాక్

అత్యుత్తమ ర్యాంక్‌లో రిషబ్ పంత్

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) తాజాగా విడుదల చేసిన టెస్టు ర్యాంకింగ్స్‌లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. టీమిండియా ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా వరుసగా రెండో వారం కూడా ఒక స్థానాన్ని కోల్పోయాడు. గత మూడు టెస్టు మ్యాచ్‌లకు దూరంగా ఉండటంతో బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో బుమ్రా మూడో స్థానానికి పడిపోయాడు. న్యూజిలాండ్ పేసర్ మ్యాట్ హెన్రీ బుమ్రాను అధిగమించి రెండో స్థానానికి చేరుకున్నాడు. ఇక శ్రీలంకతో జరిగిన టెస్టు సిరీస్‌లో రాణించలేకపోయిన టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ర్యాంకింగ్స్‌లో ప్రతికూల ఫలితాన్ని ఎదుర్కొన్నాడు. సిరీస్‌లోని మూడు ఇన్నింగ్స్‌ల్లో కలిపి కేవలం 74 పరుగులు మాత్రమే సాధించడంతో గిల్ రెండు స్థానాలు దిగజారి తొమ్మిదో ర్యాంక్‌కు పడిపోయాడు. ప్రస్తుతం టెస్టు బ్యాటింగ్ విభాగంలో ఏడో స్థానంలో ఉన్న వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ మాత్రమే భారత్ నుంచి అత్యుత్తమ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. అలాగే పాకిస్థాన్‌తో జరిగిన రెండో టెస్టులో ఇంగ్లాండ్ పేసర్ ఆలీ రాబిన్సన్ సంచలన బౌలింగ్‌తో ఆ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించడంతో బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నేరుగా ఐదో స్థానానికి చేరుకున్నాడు. భారత్‌పై టెస్టు విజయంలో కీలక పాత్ర పోషించిన శ్రీలంక ఆటగాడు సోనాల్ దినుషా బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఏకంగా 29 స్థానాలు ఎగబాకి 25వ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నాడు. బ్యాటింగ్ విభాగంలో హ్యారీ బ్రూక్ నంబర్1 స్థానంలో కొనసాగుతుండగా, జో రూట్ ఒక స్థానం కోల్పోయి మూడో స్థానానికి పడిపోయాడు.

## రోహిత్ శర్మ ఎంట్రీ, హార్దిక్ ఔట్

ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా తిలక్









**న్యూఢిల్లీ:** వచ్చే ఐపీఎల్ టోర్నీలో ముంబై ఇండియన్స్ జట్టు సత్తా చాటేలా ప్రణాళికలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కెప్టెన్సీ బాధ్యతల నుంచి హార్దిక్ పాండ్యాను తప్పించి కొత్తవారికి అవకాశం కల్పించేలా చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో తిలక్ వర్మ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఐపీఎల్ టోర్నీలో ముంబై ఇండియన్స్ జట్టు వరుస వైఫల్యాలతో ఇప్పటికే తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. హార్దిక్ పాండ్య సారథ్యంలో ఆ జట్టు ఘోరంగా వైఫల్యం చెందింది. అయితే, వచ్చే ఐపీఎల్ టోర్నీ నాటికి ముంబై ఇండియన్స్ జట్టును బలోపేతం చేసే దిశగా ప్రాంఛైజీ చర్యలు చేపట్టింది.

కెప్టెన్‌గా కొత్తవారిని ఎంపిక చేసేందుకు ముంబయి కసరత్తు చేస్తోందని సమాచారం. ఈ క్రమంలో కెప్టెన్సీ బాధ్యతల నుంచి హార్దిక్ పాండ్యాను తప్పించి కొత్తవారికి అవకాశం కల్పించేలా చర్చలు జరుగుతున్నాయి. ఇదే సమయంలో జట్టు నాయకుడి రేస్‌లో తిలక్ వర్మ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆ బాధ్యతలను రోహిత్ శర్మ తీసుకున్నట్లు తెలుస్తోంది. కొత్త కెప్టెన్ ఎంపికలో రోహిత్ కీలక పాత్ర పోషిస్తున్నారని, ఈ క్రమంలో అతను రెండు పేర్లను జట్టు యాజమాన్యంకు సూచించినట్లు సమాచారం. అందులో సీనియర్ ప్లేయర్ జస్ప్రీత్ బుమ్రా, యువ ఆటగాడు తిలక్ వర్మ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, బుమ్రా కంటే తిలక్ వర్మవైపు జట్టు యాజమాన్యం మొగ్గు చూపుతున్నట్లు వెల్లడైంది. జట్టు దీర్ఘకాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తిలక్ వర్మకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తేనే బాగుంటుందని రోహిత్ శర్మతో పాటు, జట్టు యాజమాన్యం సైతం భావిస్తున్నట్లు క్రికెట్ వర్గాల్లో చర్చ జరుగుతుంది. దీంతో రాబోయే ఐపీఎల్ టోర్నీలో ముంబై ఇండియన్స్ కెప్టెన్ గా తిలక్ వర్మ బాధ్యతలు చేపట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి. మరోవైపు హార్దిక్ పాండ్యా ట్రేడ్ విషయంలో ముంబై ఇండియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ తో చర్చలు జరిపడం విశేషం. ఆ చర్చల్లో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ను డీల్‌లో భాగంగా తీసుకునే ప్రతిపాదన వచ్చినట్లు తెలుస్తోంది. అయితే గ్రీన్ వర్క్‌లోడ్‌పై ఆందోళనల కారణంగా ముంబై ఆ ప్రతిపాదనపై ఆసక్తి చూపలేదని నివేదికలు పేర్కొంటున్నాయి. దీంతో హార్దిక్‌ను ట్రేడ్ చేయకుండా ఆటగాడిగా జట్టులో కొనసాగించి, కెప్టెన్సీ మరొకరికి అప్పగించాలని ముంబయి ప్రాంఛైజీ భావిస్తున్నట్లు చర్చ సాగుతోంది.

యుఎస్ ఓపెన్: రెండో రౌండ్‌కు

## కోకో గౌఫ్, మిర్రా ఆండ్రీవా



**న్యూయార్క్:** యుఎస్ ఓపెన్‌లో కోకో గౌఫ్, మిర్రా ఆండ్రీవా రెండో రౌండ్‌కు చేరుకున్నారు. నాలుగో సీడ్ కోకో గాఫ్, పట్టుదల గల టర్కీ క్రీడాకారిణి జెనెప్ సోన్మెజ్‌పై 6-3, 6-4 తేడాతో సునాయాసంగా విజయం సాధించి, రెండో రౌండ్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకుని తన యూఎస్ ఓపెన్ ప్రయాణాన్ని ప్రారంభించింది. తన ఎనిమిదవ యూఎస్ ఓపెన్ మెయిన్ డ్రాలో పోటీ పడుతున్న 22 ఏళ్ల అమెరికన్ క్రీడాకారిణి, అద్భుతమైన ఫామ్‌తో ఈ టోర్నమెంట్‌లోకి అగ్రశ్రేణి పోటీదారులలో ఒకరిగా ప్రవేశించింది. ఈ టోర్నమెంట్‌లో సోన్మెజ్‌పై గౌఫ్ అద్భుతంగా ప్రారంభించింది, తన తొలి సర్వీస్ గేమ్‌లోనే రెండు ఏస్‌లు, ఒక సర్వీస్ విన్నర్‌ను సాధించింది. ఆమె తన సర్వ్‌పై పట్టు నిలుపుకొని, 4-2 ఆధిక్యం కోసం ఒక బ్రేక్‌ను దక్కించుకుని, 32 నిమిషాల్లోనే మొదటి సెట్‌ను ముగించింది. ప్రపంచ ర్యాంకింగ్‌లో 53వ స్థానంలో ఉన్న సోన్మెజ్, రెండవ సెట్‌లో తన ఆటతీరును పెంచి, గౌఫ్ లయను దెబ్బతీయడానికి దూసుకెళ్లింది. ఆరంభంలోనే బ్రేక్ ఎదుర్కొన్న ఆమె, ఆ తర్వాత కోలుకుని మూడు బ్రేక్‌పాయింట్ అవకాశాలను సృష్టించుకుంది. అయితే, గౌఫ్ ఆ మూడింటినీ కాపాడుకుని, 16వ పాయింట్ వద్ద తన సర్వ్‌ను నిలబెట్టుకుంది. తిరిగి గౌఫ్ పుంజుకుని 4-3 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది మరియు తన ఆధిక్యాన్ని నిలబెట్టుకుని విజయాన్ని పూర్తి చేసింది. అంతకుముందు, ఐదవ సీడ్ మిర్రా ఆండ్రీవా, ప్రపంచ నంబర్ 36 జానిస్ టెన్‌ను 6-2, 6-2 తేడాతో ఓడించి అద్భుతమైన ఆరంభాన్ని సాధించింది. 19 ఏళ్ల ఈ రష్యన్ క్రీడాకారిణి న్యూయార్క్‌లో వరుసగా నాలుగో ఏడాది కూడా రెండో రౌండ్‌కు చేరుకుంది.



వాణిజ్యం

కృత్రిమ మేధ ఉద్యోగాలకు

## భారీ డిమాండ్


**న్యూఢిల్లీ,సెప్టెంబరు 2:** భారత్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌సంబంధిత ఉద్యోగాలకు డిమాండ్ పెరుగుతోంది. దీంతో ఈ రంగంలో పనిచేసే ఉద్యోగుల జీతాలు 2024 నుంచి 2026 మధ్య ఏకంగా 23 శాతం పెరిగాయి. అదే సమయంలో కొన్ని సంప్రదాయ టెక్నాలజీ ఉద్యోగాల్లో వేతనాలు తగ్గినట్లు ఉద్యోగాల వేదిక ఫౌండిట్ వెల్లడించింది. 2025లో ఎఐ ఉద్యోగాల జీతాలు యేడాది ప్రాతిపదికన 12 శాతం పెరిగాయి. ట్రాక్ చేసిన విభాగాల్లో ఇదే అత్యధిక వృద్ధి. కంప్యూటర్ అండ్ నెట్‌వర్క్ సెక్యూరిటీ, సెమీకండక్టర్లలో 9 శాతం చొప్పున వేతనాలు పెరిగాయి. మరోవైపు కంప్యూటర్ హార్డ్‌వేర్, ఈకామర్స్ రంగాల్లో జీతాలు తగ్గాయి. ఐటీ సర్వీసెస్‌లో మాత్రం పెద్దగా మార్పు కనిపించలేదు. ఎఐ రంగంలో 3 యేళ్ల అనుభవం ఉన్న ఉద్యోగులకు యేడాదికి రూ.8.87 లక్షల నుంచి రూ.15.41 లక్షల వరకు వేతనం లభిస్తోంది. 15 యేళ్లకు పైగా అనుభవం ఉన్నవారికి ఇది రూ.70.99 లక్షల నుంచి రూ.89.24 లక్షల వరకు చేరుతోంది. ప్రత్యేక నైపుణ్యాలు అవసరమైన కంపెనీలు, ఎఐ స్టార్టప్‌లు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు ఎక్కువగా ఉండటంతో దేశంలో అత్యధిక జీతాలు అందించే మార్కెట్‌గా బెంగళూరు నిలిచింది. అక్కడ సీనియర్ ఎఐ నిపుణులకు రూ.61.70 లక్షల నుంచి రూ.91.25 లక్షల వరకు వేతనం లభిస్తోంది. ఢిల్లీ, ముంబైతో పోలిస్తే ఇది దాదాపు 10-15 శాతం ఎక్కువ. హైదరాబాద్ కూడా వేగంగా ఎదుగుతున్న మార్కెట్‌గా నివేదిక పేర్కొంది. సైబర్ సెక్యూరిటీలో సీనియర్ ఉద్యోగులకు రూ.97.81 లక్షల వరకు వేతనం లభిస్తోంది. ట్రాక్ చేసిన విభాగాల్లో ఇదే అత్యధిక వేతన పరిమితి. ఇదే సమయంలో ఐటీ, ఐటీ సర్వీసెస్‌లో 3 యేళ్ల అనుభవం ఉన్నవారి జీతాలు రూ.2.68 లక్షల నుంచి రూ.5.08 లక్షల వరకు ఉన్నాయి. 15 యేళ్లకు పైగా అనుభవం ఉన్నవారికి రూ.57.55 లక్షల నుంచి రూ.72.13 లక్షల వరకు లభిస్తున్నాయి. ఈ రెండు విభాగాల్లో గతేడాది జీతాలు 1శాతం తగ్గాయి.

## 0.5శాతానికి పెరిగిన కరెంటుఖాతా లోటు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** భారత్ కరెంట్ అకౌంట్ లోటు ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 4.2 బిలియన్ డాలర్లకు, అంటే జిడిపిలో 0.5 శాతానికి పెరిగింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో ఈలోటు 3.4 బిలియన్ డాలర్లు లేదా జిడిపిలో 0.4శాతంగా నమోదైంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన ప్రాథమిక బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్ గణాంకాల్లో ఈ వివరాలు వెల్లడయ్యాయి. కమోడిటీ వాణిజ్యలోటు భారీగా పెరగడమే క్యాడ్ విస్తరణకు ప్రధాన కారణంగా నిలిచింది. సేవల రంగం నుంచి పెరిగిన నికర ఆదాయం, వ్యక్తిగత నగదు బదిలీలు పెరిగినప్పటికీ పెరిగిన వాణిజ్య లోటును పూర్తిగా భర్తీ చేయలేకపోయాయి. తొలి త్రైమాసికంలో భారత్ వస్తు వాణిజ్య లోటు 86.1 బిలియన్ డాలర్లకు పెరిగింది. గత యేడాది ఇదే కాలంలో ఇది 68.9 బిలియన్ డాలర్లుగాఉంది. ఈ త్రైమాసికంలో వస్తు ఎగుమతులు 112.7 బిలియన్ డాలర్ల నుంచి 132 బిలియన్ డాలర్లకు పెరిగాయి. అదే సమయంలో దిగుమతులు 181.6 బిలియన్ డాలర్ల నుంచి 218 బిలియన్ డాలర్లకు చేరాయి. వాణిజ్య లోటులో ప్రధాన భాగమైన పెట్రోలియం, ఆయిల్, లూబ్రికెంట్స్ లోటుకూడా 32.2 బిలియన్ డాలర్ల నుంచి 37.6 బిలియన్ డాలర్లకు పెరిగింది. వాణిజ్య లోటు పెరుగుదలకు సేవల రంగం నుంచి వచ్చిన నికర ఆదాయం కొంతవరకు అడ్డుకట్ట వేసింది. నికర సేవల ఆదాయం గత యేడాది తొలి త్రైమాసికంలోని 47.9 బిలియన్ డాలర్ల నుంచి 51.6 బిలియన్ డాలర్లకు పెరిగింది. సేవల ఎగుమతులు 97.4 బిలియన్ డాలర్ల నుంచి 106.2 బిలియన్ డాలర్లకు, దిగుమతులు 49.5 బిలియన్ డాలర్ల నుంచి 54.6 బిలియన్ డాలర్లకు పెరిగాయి.

# స్టాక్ మార్కెట్లపై యుద్ధమేఘాలు



## సెన్సెక్స్, నిఫ్టీల్లో అమ్మకాల జోరు

**ముంబయి, సెప్టెంబరు 2:** పశ్చిమాసియాలో ముదిరిన యుద్ధ మేఘాలు భారత స్టాక్ మార్కెట్లను కుదిపేశాయి. అమెరికా, ఇరాన్ మధ్య రాజుకున్న దాడుల విలయం దెబ్బకు బుధవారం దేశీయ సూచీలు భారీ పతనాన్ని చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న ప్రతికూల సంకేతాలు, క్రూడ్ ఆయిల్ ధరలు భయపెట్టే స్థాయిలో పెరగడంతో ఇన్వెస్టర్లు భారీగా అమ్మకాలకు ఒడిగట్టారు. బిఎస్ఇ సెన్సెక్స్ 373.90 పాయింట్లు క్షీణించి 76,570.35 పాయింట్లవద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచీ కూడా141.35 పాయింట్లు క్షీణించి 23,914,45 పాయింట్లవద్ద ట్రేడింగ్ ముగించింది. మూడు సెషన్లలో సెన్సెక్స్ 0.90శాతం, నిఫ్టీ 1.08శాతం క్షీణించాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీ 0.55శాం, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా 0.51శాతం చొప్పున క్షీణించాయి. బిఎస్ఇలో 1914 షేర్లు లాభపడితే 2428 షేర్లు క్షీణించగా 242 షేర్లు స్థిరంగా కొనసాగాయి. బ్రెంట్‌ముడిచమురు అక్టోబరు సెటిల్‌మెంట్‌ధర 22 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 94.87 డాలర్లుగా కొనసాగితే విదేశీ కరెన్సీ మార్కెట్‌లో భారత్ రూపాయి 95.97వద్ద స్థిరపడింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్స్‌ధరలు 0.89శాతం పెరిగి రూ.1,50,378కి చేరాయి.

అమెరికా జరిపిన వైమానిక దాడులకు ప్రతిగా ఇరాన్ విరుచుకుపడటంతో అంతర్జాతీయ చమురు మార్కెట్ భగ్గుమంది. బ్రెంట్ క్రూడ్ ధర ఏకంగా 5 శాతం వరకు ఎగబాకి బ్యారెల్‌కు 95.4 నుండి 96 డాలర్ల స్థాయికి చేరింది. చమురు అవసరాల కోసం విదేశాలపైనే ఎక్కువగా ఆధారపడే మన భారతదేశానికి ఇది కోలుకోలేని దెబ్బ. చమురు ధరలు పెరిగితే దేశంలో ద్రవ్యోల్బణం పెరగడంతో పాటు, దిగుమతి బిల్లులు భారం కావడం ఖాయం. ఆసియా వ్యాప్తంగా ఉన్న ప్రధాన స్టాక్ మార్కెట్లు అన్నీ నష్టాల బాటపట్టాయి. సౌత్ కొరియా కోస్పి ఏకంగా 3 శాతానికి పైగా పడిపోగా, జపాన్ నిక్కీ కూడా అదే బాటలో పతనమైంది. అటు అమెరికాలోని వాల్ స్ట్రీట్ మార్కెట్లు, యూఎస్ 10 ఇయర్స్ బాండ్ రాబడులు 4.79 శాతానికి చేరుకోవడం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. అమెరికాలో వడ్డీ రేట్లు మళ్లీ పెరిగే అవకాశం ఉందన్న సంకేతాలతో విదేశీ ఇన్వెస్టర్లు భారత మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను వెనక్కి తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. చమురు ధరల ధాటికి పెట్రోలియం, పెయింట్స్, టైర్, విమానయాన రంగానికి చెందిన కంపెనీల షేర్లు విపరీతంగా నష్టపోయాయి.

హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్, ఐఒసి వంటి ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు సీయట్, జేకే టైర్, ఎంఆర్‌ఎఫ్ వంటి టైర్ తయారీదారులు, పెయింట్ రంగంలో ఏషియన్ పెయింట్స్, విమానయాన దిగ్గజం ఇండిగో షేర్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఈ పతనంలోనూ ప్రభుత్వ రంగ దిగ్గజం కోల్ ఇండియా మెరుపులు మెరిపించింది. ఆగస్టు నెలలో బొగ్గు సరఫరా 5.5 శాతం పెరిగిందన్న వార్తలతో పాటు, తన అనుబంధ సంస్థ ఐపీఓ ప్రతిపాదనల కారణంగా కోల్ ఇండియా షేరు ఏకంగా 3.6 శాతం లాభంతో ముగిసింది.

ఐసిఐసిఐ బ్యాంక్‌కు

## విదేశీ డిపాజిట్లలో ర్యాలీ

బైరేటింగ్ ఇచ్చిన యుబిఎస్, సిటీ సంస్థలు




**ముంబయి,సెప్టెంబరు 2:** ప్రైవేట్ రంగ ప్రముఖ బ్యాంక్ ఐసిఐసిఐ బ్యాంక్ విదేశీ డిపాజిట్ల ద్వారా గతనెలాఖరునాటి మొత్తం 17.88 బిలియన్ డాలర్లు సమీకరించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ప్రకటించిన రాయితీ స్వాప్ సదుపాయం ముగిసిన తేదీ కూడా ఆగస్టు 31నే కావడం గమనార్హం. ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో దేశ బాహ్య రంగాన్ని బలోపేతం చేయడం, విదేశీ మారక ద్రవ్య లభ్యతను పెంచడం కోసం ఆర్‌బిఐ జూన్‌లో ఈ సదుపాయాన్ని ప్రకటించింది.ఆర్థిక మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం ఆగస్టు 21 నాటికి దేశంలోని బ్యాంకులు ఎఫ్‌సిఎన్‌ఆర్(బీ) డిపాజిట్ల రూపంలో 65.40 బిలియన్ డాలర్లు సమీకరించాయి.ఐసిఐసిఐ బ్యాంక్‌పై బ్రోకరేజీల విశ్వాసంఎఫ్‌సీఎన్‌ఆర్(బి) డిపాజిట్ల సమీకరణలో ఐసిఐసిఐ బ్యాంక్ అంచనాలను మించి రాణించడంతో అంతర్జాతీయ బ్రోకరేజీ సంస్థలు యుబిఎస్, సిటీ బ్యాంక్‌పై సానుకూలంగా ఉన్నాయి. ఇరు సంస్థలు ఐసిఐసిఐ బ్యాంక్‌కు బై రేటింగ్ కొనసాగించాయి. యుబిఎస్ షేర్‌కు రూ.1,800, సిటీ రూ.1,770 టార్గెట్ ధరను నిర్ణయించాయి.బ్యాంక్ 17.88 బిలియన్ డాలర్ల ఎఫ్‌సీఎన్ఆర్(బి) డిపాజిట్లను సమీకరించడం అంచనాలకు మించి ఉందని యుబిఎస్, సిటీ పేర్కొన్నాయి. ఈ భారీ సమీకరణతో ఐసిఐసిఐ బ్యాంక్ బ్యాలెన్స్‌షీట్‌ను గణనీయంగా విస్తరించుకునే అవకాశం ఉందని అభిప్రాయపడ్డాయి. సిటీ అంచనా ప్రకారం ఈ డిపాజిట్ల ర్యాలీవల్ల 2027 ఆర్థిక సంవత్సరంలో నికర వడ్డీ ఆదాయం, ప్రీ ప్రొవిజన్ ఆపరేటింగ్ ప్రాఫిట్‌లు 2.53 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. రానున్న రెండు త్రైమాసికాల్లో బ్యాంక్ మొత్తం నికరవడ్డీమార్జిన్ 10-20 బేసిస్ పాయింట్లు తగ్గే అవకాశం ఉందని సిటీ పేర్కొంది. ఈమార్జిన్ తగ్గుదల బ్యాంక్ వేగవంతమైన వృద్ధికి సంబంధించిన వ్యూహాత్మక పరిణామమేనని యూబీఎస్, సిటీ అభిప్రాయపడ్డాయి. భవిష్యత్తులో సేకరించిన నిధులను ఎంత వేగంగా రుణాలుగా మళ్లిస్తారు, తక్కువ వ్యయంతో లభించిన డిపాజిట్లను ఎంత సమర్థవంతంగా వినియోగిస్తారు అన్నదానిపైనే మార్జిన్ల పునరుద్ధరణ ఆధారపడి ఉంటుందని పేర్కొన్నాయి.

## భారత్‌లో మూడురెట్లు పెరిగిన యుఎస్ పెట్టుబడులు



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 2:** భారతీయ సెక్యూరిటీల్లో అమెరికా పెట్టుబడులు గత పదేళ్లలో మూడురెట్లకు పైగా పెరిగింది.2015లో 130బిలియన్ డాలర్లుగా ఉన్న అమెరికా పెట్టుబడుల విలువ 2025 నాటికి 390 బిలియన్ డాలర్లకు చేరినట్లు అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ విడుదల చేసిన డేటా స్పష్టంచేస్తోంది. అమెరికా పెట్టుబడిదారులకు గణనీయమైన పోర్ట్‌ఫోలియో ఎక్స్‌పోజర్ ఉన్న 30 దేశాల జాబితాలో భారత్ 12వ స్థానంలో నిలిచింది. అమెరికా పెట్టుబడులు అత్యధికంగా కేమన్ దీవుల్లో ఉన్నాయి. అక్కడ అమెరికా పెట్టుబడుల విలువ 3.073 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. ఆ తర్వాత బ్రిటన్‌లో 2.007 ట్రిలియన్ డాలర్లు, కెనడాలో 1.886 ట్రిలియన్ డాలర్లు, జపాన్‌లో 1.483 ట్రిలియన్ డాలర్లు, ఐర్లాండ్‌లో 1.182 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు ఉన్నాయి.2025 చివరి నాటికి విదేశీ సెక్యూరిటీల్లో అమెరికా పోర్ట్‌ఫోలియో పెట్టుబడులపై నిర్వహించిన వార్షిక సర్వే ప్రాథమిక గణాంకాలను విడుదల చేశారు. ఈ సర్వేను అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్, ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ న్యూయార్క్, ఫెడరల్ రిజర్వ్ సిస్టమ్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సంయుక్తంగా నిర్వహించాయి. 2025 చివరి నాటికి విదేశీ సెక్యూరిటీల్లో అమెరికా పెట్టుబడుల మొత్తం విలువ సుమారు 19.3 ట్రిలియన్ డాలర్లుగా నమోదైంది. ఇందులో 15.3 ట్రిలియన్ డాలర్లు విదేశీ ఈక్విటీల్లో, 3.6 ట్రిలియన్ డాలర్లు దీర్ఘకాలిక రుణ సెక్యూరిటీల్లో, 0.4 ట్రిలియన్ డాలర్లు స్వల్పకాలిక రుణ సెక్యూరిటీల్లో ఉన్నాయి. భారతీయ ఈక్విటీల్లో అమెరికా పోర్ట్‌ఫోలియో పెట్టుబడుల విలువ 2025 చివరి నాటికి 380 బిలియన్ డాలర్లుగా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps